
ఆంధ్రసచిత్రవారపత్రిక

18-3-77
75 పైసలు





కొత్తగా మెరుగు పర్చబడిన డెట్ బిళ్ళ, బజార్లో దొరికే డిటర్జెంట్ ఉతికే బిళ్ళల కంటే ఎంతో మేలైనది.

మరికిని వదిల్చే శక్తికి, నురుగు నివ్వడంలోనూ, సువాసనలు చిందించడంలోనూ దీనికి మరేదీ సాటికాలేదు.

వాడి చూడండి! తేడా ఏమిటో మీరే తెలుసుకోండి! నిజమే, సుప్రీమ్ డెట్ బిళ్ళే 'తళతళలాడే' తెలుపు యిచ్చేది!

దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు

Shilpi-DM 7A/76 Tel

భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఓ అద్భుతమైన మాస పత్రిక వెలువడింది!

రేపు

తొలిసంచిక ఏప్రిల్ 1977 రెండు రూపాయలు



మీరు ఏమాత్రం
ఊహించలేని,
మీకింతకుముందు ఎక్కడా
పరిచయంలేని,
వినూత్న శీర్షికలతో.
మీ అంతరంగాన్ని,
మీ చుట్టూవున్న
ప్రపంచాన్ని విప్పిచూపిస్తూ.
మిమ్మల్ని ప్రతి పేజీలోనూ
మంత్రముగ్ధుల్ని
ఉత్తేజితుల్ని చేస్తూ
నూతన ప్రపంచాన్ని
నూతన జీవితాన్ని
మీ కనులముందు
ఆవిష్కరించే
తెలుగు
మనస్తత్వ మాసపత్రిక

రేపు

ఏలూరురోడ్
విజయవాడ-520002.

-KANDAMURI-

DIMPLE

ధరావతు కట్టగల, లేదా ఆ మొత్తానికి బ్యాంకు గ్యారంటీ యివ్వగల ఏజంట్లు మాత్రమే సంప్రదించాలి.

అట్టమీద బొమ్మ

4—3—77 నాటి మీ పత్రికనందు ముఖచిత్రంగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి ఫోటో చాలా బాగుంది. కనువిందుకరంగా ఉంది. మీ ముఖచిత్ర ప్రచురణలో శ్రద్ధ కొనియాడదగినది. మీ వారపత్రికల యొక్క ముఖచిత్రములు అన్నీ రమణీయకరంగా ఉండుటవలన పాఠకులకు ఆనందము కలుగును. ఇదేవిధంగా హేమమాలినిల ముఖచిత్రములు కూడా ప్రచురించగోర్తాను. ప్రకృతిలో సుందరముగా నుండేటి మనస్సు కాహ్లాదము కలిగించేటి దృశ్యములను కూడా ప్రచురించ గోర్తాను.


మగధీక్షి సీరియల్ అన్ని భాగములకంటే ఈ వారము ప్రచురించిన భాగం చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది. సూర్యం వ్యక్తిగతంగా పాఠకులకు పరిచయ మవడం ప్రథమంలో అయినా సంభాషణలు చాలా బాగున్నాయి. సూర్యం ఉత్తరం వ్రాసేతీరు చాలా బాగుంది. రచించినవారికీ మీకూ ధన్యవాదాలు.

ఇంగ్లీష్ గార్డెన్ పేర [గ్రామీణ] భాషలో అంత ఇంటరెస్టింగ్‌గాలేదు. ఎన్నికల గురించి సామాన్యుని పలుకులు చాలా ఆసక్తిదాయకంగా ఉంది.

ఎం. సత్యనారాయణ, (కాకినాడ.)

సినిమా

శ్రీనివాస్‌గారి సినిమా సమీక్ష, నిజంగా మనవారికి శ్రీరామరక్ష ! వార్తలూ, విశేషాలూ, వ్యాఖ్యానాలూ, సురుచిర పాఠకులకు సుభాషితాలు !



చందమామ అంత చందాలకు ప్రతినిధి చాతుర్యమే వీరి వ్రాతలలో పరమావధి ! !

ఎ. జానేశ్వర్‌రావు, (సిద్దిపేట.)

* * *

ఎవర్‌గ్రీన్ హీరో నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం ఆంధ్రసచిత్ర వారపత్రిక నయనానందకరంగా ఉండి పత్రికకొక వింతశోభను తెచ్చాయి.

శ్రీనివాస్‌గారు యీ మధ్య "సినిమా విశేషాలు" శీర్షికలో నూతన విశేషాలను అందిస్తున్నారు. ఇక ముందు కూడా ఇంకా క్రొంగొత్త విశేషాలను అందిస్తారని ఆశిస్తాం. ముఖ్యంగా యీ వారంసామాన్యుని పలుకులు శీర్షిక ప్రతిఒక్కరూ చదువదగినది.

సిరికొండ వెంకటేశం [కరీంనగర్]

సీరియల్

అందాల నటుడు, కళాప్రపూర్ణ బిరుదాంకితుడు కాబట్టి పద్మశ్రీ నటసామ్రాట్ అక్కినేనినాగేశ్వరరావు గారి ముఖచిత్రం మన పత్రికకే హైలెట్.

కథలలో "విలువలు" అనే కథ చాలా చిన్నదైనా ఎంతో అర్థాన్ని విలువను కలుగచేస్తుంది.

గ్రామాలలో జరిగే సంఘటనలను విపులంగా తమ "ఇన్ గ్రేటిబుల్ గార్డెన్"తో వివరిస్తున్న డాక్టర్ కేశవరెడ్డిగారికి నా అభినందనలు.


ఈ సారి "సామాన్యుని పలుకుడు" ఫోటోంతో వుండటం చాలా ఆనందించదగ్గ విషయం.

పి. వి. రామనాథరావు [నేలకొండపల్లి]

* * *

4—2—77ఆంధ్రసచిత్ర వారపత్రిక "భవాని" ఫోటోతో బాగుగా అలంకరించబడినది. పైడిపాటి సుబ్బరామ శాస్త్రి గారి మగధీక్షి సీరియల్ చాలా ఇంటరెస్టింగ్గా వుంది. ప్రతిమనిషిలో డబ్బుకు గల ప్రేమ బంధుత్వము కన్నా గొప్పది అని చాలా విపులంగా చెప్పారు. డాక్టర్ కేశవరెడ్డి గారి ఇన్ గ్రేటిబుల్ గార్డెన్ సీరియల్ కూడా బాగానేవుంది. పెదరెడ్డి వంటి వారు దేశము అంతటా వ్యాపిస్తే దేశము ముందుకు రావడము కష్టము అని ఈ సీరియల్ చదువు తున్నంతసేపు అనిపిస్తుంది.

పి.వి.యస్. డి. ప్రసాదరావు,(న్యూకట్లింజంక్షన్)



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938-1972]
శుక్రవారం : 18 3-'77
నల నామ సం. ఫాల్గుణ బ. చతుర్థి
సంపుటము 70 : సంచిక :29
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
" ఆరుమాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

హైదరాబాద్ నోట్ బుక్ — తిరుమల రామచంద్ర

బాగా జరిగిన బాలల మహాసభలు

బాలలను సాంస్కృతిక సాహిత్యాది కార్యక్రమాలలో పాల్గొనేట్టు చేయడం వారి మనోవికాసానికి అవసరమని గుర్తించిన రాష్ట్రప్రభుత్వం 1974 అక్టోబరులో అఖిలభారత తెలుగు బాలల మహోత్సవాలను నిర్వహించి వారిలో నవచైతన్యానికి నాంది పలికింది. ఆ ఉత్సవాల పర్యవసానంగా 1976 మార్చిలో ఆంధ్రప్రదేశ్ బాలల అకాడెమీ ఏర్పడింది. ఈ అకాడెమీ ఏడాది ఇంకా నిండకముందే తన ఆశయ సిద్ధికోసం పరిశ్రమ చేస్తూ వుంది. బాలల ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించి, వారి సాహిత్య కళాది ప్రవృత్తులకు ప్రోత్సాహం, మొదలయిన వివిధ కార్యక్రమాల అమలుకు అవకాశం కలిగించే ఉద్దేశంతో ఫిబ్రవరి 10 నుంచి 13 వ తేదీ వరకు కేశవ మెమోరియల్ స్కూలు ఆవరణలో రాష్ట్రస్థాయి మహాసభలు పెద్ద ఎత్తున జరిగింది. 11 వ తేదీన రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ హఠాన్మరణ వార్త అందడంవల్ల ఉత్సవాలు అనుకున్న ప్రకారం ఆనందంతో జరగక విషాదచ్ఛాయలు అలముకున్నాయి. ఈ దుర్ఘటన జరుగక పోయివుంటే, మరెంతో బాగుండేది. మహాసభ ఏర్పాట్లకై నియమితమైన 12 సంఘాలు - ఆర్థిక, ఆతిథ్య, కార్యక్రమ, చిత్రకళా ప్రదర్శన, ప్రయాణ సౌకర్య, ప్రచార, ప్రత్యేక సంచికా, రంగస్థల నిర్వహణ, ప్రతిభా పాటవ స్పర్ధా నిర్వహణ 2| ఆరోగ్య- పారిశుద్ధ్య, అంతర రాష్ట్ర సదస్సుల సంఘాలు తమ విధులను చక్కగా నిర్వహించాయి. ముఖ్యంగా శ్రీ కొమ్మూరి సీతయ్య గుప్త అధ్యక్షులుగా శ్రీ పాలిశెట్టి నరసింహారావు సమావేశకర్తగా శ్రీమతులు న్యాపతి కామేశ్వరమ్మ [రేడియో అక్కయ్య] మండలి ప్రభావతీ కృష్ణారావు, పి. కమల, కె. పద్మావతి, బి. విజయలక్ష్మి మున్నగు 37 మంది మహిళలతోను, ఇతరులతోను ఏర్పడిన ఆతిథ్య సంఘం సేవను ప్రశంసించక తప్పదు. ప్రత్యేకంగా పి కమల మున్నగు మహిళలు ఎంతో ఓర్పుతో నడుము బిగించి, భారత నారీమణులకు సహజమైన సహృదయాలుగా మన్నన గొన్న ప్రేమాదరాలతో నిర్వహించిన పద్ధతి మహాసభలలో పాల్గొన్నవారు ఎవరూ, ఎన్నడూ విస్మరించరు. అలాగే చిత్రకళా ప్రదర్శన సంఘ అధ్యక్షుడు శ్రీ పి. టి. రెడ్డి దర్శకత్వాన సమావేశ కర్త శ్రీ యార్లగడ్డ అంజనేయులు, సభ్యులు శ్రీయుతులు టి. వి. రెడ్డి, నరేంద్రరాయ్ మొదలయినవారు చిత్రకళా, పుస్తక ప్రదర్శనం ఆకర్షణీయం కావడానికి చాలా కృషి చేశారు. రంగస్థల నిర్వహణలో సంఘాధ్యక్షులు డాక్టరు మొగిలి నాగభూషణం, శర్మ, సమావేశకర్త గరిమెళ్ల రామమూర్తి, శ్రీ పి. సూరిబాబు మొదలైన సభ్యులు పగలనక రాత్రనక రంగస్థలం ఏర్పాట్లు చేయడంలో సతమతమయ్యారు. కప్పల తక్కెడవంటి రచయితలను [సమయానికి రాకపోవడం, విషయాన్ని సకాలానికి అందజేయక పోవడం వల్ల కలిగిన ఆవేదనతో అన్నాను; క్షమించాలి] ఒక వేదిక మీదికి సమావేశపరచి సదస్సులను సవ్యంగా నిర్వహించిన సదస్సుల సంఘం అధ్యక్షులు శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులు సమావేశకర్త శ్రీ డి. వి. ఎస్. శర్మను సభ్యులు కుమారి దేవకి శ్రీయుతులు వెలగా వెంకటప్పయ్య, మద్దిపట్ల వెంకటరావు, నంగనల్లి విశ్వనాథం, కుమారి ఎం. రేమా బాయి మొదలయిన వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. (ఒక సదస్సు నడపడం ఈజీ ఈక్వెల్టు అని పుస్తకాలు వ్రాయడమని వారికి అనుభవ గోచరమయి వుంటుంది.) ఏర్పాట్లు చక్కగా వున్నందున ఆరోగ్య—పారిశుద్ధ్య సంఘానికి అంతగా పని తగిలినట్లు లేదు. అయినా, డాక్టరు పి. తిరుమలరావు అధ్యక్షులుగా ఏర్పడిన సంఘం నిత్య జాగరూకమై ఉంది. సభల కంతా పంచ ప్రాణాలనదగిన ఆర్థిక కార్యక్రమ సంఘాల అధ్యక్ష సమావేశ కర్తలు శ్రీ డి. సీతారామయ్య, శ్రీ కె. పుల్లయ్య నాయుడు, కె. కృష్ణంరాజు. శ్రీ వై. గోపాలరావు బాధ్యత గురుతరం. దానిని వారెంతో శ్రద్ధతో నిర్వహించారు. అలాటిదే ప్రతిభా పాటవ పోటీల సంఘాల బాధ్యత కూడా. జిల్లాల నుంచి వచ్చిన కొన్ని వందల మందితో



హైదరాబాద్ నోట్ బుక్

వ్యవహారం. నొప్పింపక తానొవ్వక చిరునవ్వు చిందులాడుతూ విధి నిర్వహణచేసిన శ్రీ పాతూరి శ్రీరామశాస్త్రిని, ఎస్. వి. రమణరావును, జి. వి. భద్రిరాజును, పోతుకూచి సాంబశివరావు, డి. ఆర్. కె. రాజు ముఖ్యగువారిని చూచినప్పుడు వారికి ఆ శక్తి ఎలా వచ్చిందా అని అనిపించింది. ప్రత్యేక సంచిక సంఘం తన బాధ్యతను యథాశక్తి నిర్వహించిందనే చెప్పాలి. బాలలకు సంబంధించిన వివిధ విషయాలపై – బాలల మనస్తత్వం, ఆరోగ్యం, రాష్ట్రాంతర, దేశాంతర బాల సాహిత్యాల, ఆట పాటల పరిచయం, నాటక నాటికలు, గేయ కావ్యాలు, కథలు ఆదిగాగల వాటిపై – బాల సాహిత్యంలో నిష్ణాతులైన వారి వ్యాసాలు, బాలల వ్యంగ్య చిత్రాలు ప్రచురించడం, పలువురి గేయాలు మచ్చుకొకటిగా ఇచ్చి, సంచికను కలకాలం దాచుకోగల గ్రంథంగా రూపొందించడమనే లక్ష్యంలో కృషి జరిగింది. ముఖచిత్రం సోవియట్ భూమి నెహ్రూ అవార్డు పొందిన బాల చిరంజీవిని బి. సుధారెడ్డి రచించినది. ఇది సంచిక హైలైట్. దీని బాగోగులు చెప్పవలసినవారు పాఠకులు కనుక నేను [తిరుమల రామచంద్ర] అధ్యక్షుడుగా, శ్రీ గోవిందరాజు రామకృష్ణరావు సమావేశ కర్తగా, డాక్టర్ అరిపిరాల విశ్వం, శ్రీమతి చావలి మణిశాస్త్రి శ్రీయుతులు మండలి బుద్ధ ప్రసాదు, కవిరావు డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు, జి. ఎస్. సూరి, టి. ఎస్. మూర్తి ముఖ్యగువారితో ఏర్పడిన ప్రత్యేక సంచిక సంఘాన్ని ప్రశంసించడం వాయిదా వేద్దాం. కాని ఈ సంచిక సర్వాంగ సుందరం కావడానికి కృషి చేసిన శ్రీ రెడ్డి రాఘవయ్యను, శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులను అభినందించక తప్పదు. మహాసభల విజయానికి మూలభూతులయిన ఆహ్వాన సంఘాధ్యక్షులు విద్యామంత్రి శ్రీ మండలి వారిని, ఉపాధ్యక్షులు శ్రీమతి దామోదరం కృష్ణవేణి సంజీవయ్యను, కోశాధికారి సంతత సత్కార్య చింతన పరులు మిత్రులు డాక్టర్ అంతటి నరసింహంను బాలల సర్వతోముఖవికాసానికి జీవితాన్నే పణంగా ఒడ్డిన శ్రీ న్యాయపతి రాఘవరావును, నిర్వాహణ కార్యదర్శి సహనానికి చరమసీమ, మిత్రులు శ్రీ బి. సుబ్బరాయన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

మహాసభను 10 వ తేదీ సాయంకాలం గవర్నర్ శ్రీ ఆర్. డి. బండారే ప్రారంభించవలసింది. కాని ఆయన రాలేకపోయినందున ఆర్థికశాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. బాల సంక్షేమ పథకాలను అమలు పరచడంలో ధనికులు ప్రభుత్వానికి తోడ్పడాలని ఆయన కోరారు. అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు బాల మహాసభ ఉద్దేశాలు వివరించారు. మహిళా సంక్షేమ మంత్రి శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య ప్రదర్శనను ఆవిష్కరించారు. ప్రత్యేక సంచికను అప్పటి అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆవిష్కరించారు. సంచిక విశేషాలను తిరుమల రామచంద్ర వివరించారు. యువభారతి ప్రచురణ 'బాల భారతిని' శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆవిష్కరించారు. శ్రీ రంగపల్లి విశ్వారాధం పుస్తకం వివరాలు తెలిపారు. బాపు బొమ్మల సచిత్ర రామాయణాన్ని శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఆవిష్కరించారు. దాని ప్రచురణ కర్త శ్రీ ఎం. ఎస్. రావు బాపు బొమ్మల రామాయణం వివిధ విదేశీ భాషలలో ప్రచురితమయిందని, విదేశ బాల బాలికలు వాటిపై చాల ముచ్చట పడుతున్నారని అన్నారు. రాత్రి విజయనగర కాలనీ లలితకళా నిలయం శివ పార్వతి నృత్యం సమర్పించింది శివుడుగా సీతా ఉషాకిరణ్, పార్వతిగా బేబి జి. అరుణ ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించారు.

ఐదేళ్ల కుమారి బుక్కపట్నం మరాళి భరతనాట్యం ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ బహుమతి పొందిన వివిధ రకాల బాలలు ప్రదర్శనలిచ్చారు. వారికి బహుమతి ప్రదానం 13న జరిగింది. వారిలో ప్రథమ బహుమతి పొందిన వారి పేర్లివి: వక్తృత్వం: సీనియర్స్– వి. వి. హెచ్. వీరభద్రుడు- గుంటూరు, జూనియర్ పి. వేంకటేశ్వర ప్రసాద్- తూర్పుగోదావరి, సబ్‌జూనియర్– సాయి సుధాకర- కృష్ణా. వర్ణచిత్రం; 1] ఇ. వేంకటేశ్వర్లు, నల్లగొండ, 2] జె. ప్రభాకరబాబు, పశ్చిమగోదావరి, 3] అపర్ణభారే, హైదరాబాద్. గేయ రచన: 1] వకుళాభరణం రాజగోపాల్, 2] వి. మాధవీలత, 3] చందసేన. వ్యాస రచన: 1] బి. జి. ఆనంద్, 2] కె. వి.

(48 వ పేజీ చూడండి)

కడచిన మూడున్నర దశాబ్దాలలో ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాల ఫలితంగా ఆర్థిక, సాంఘిక రంగాలలో దేశం విప్లవాత్మకమైన ఫలితాలను సాధించగలిగింది.

ఇరిగేషన్ సౌకర్యాలుగల భూమి వైశాల్యం 1950-51 లో 22.6 మిలియన్ హెక్టేర్లు మాత్రమేకాగా, 1975-76 నాటికి అది 45 మిలియన్ హెక్టేర్లకు పెరిగింది.

1965-66, 1975-76 మధ్యకాలంలో వాస్తవ జాతీయాదాయం 40 శాతం పెరిగింది.

ప్రస్తుత రేట్ల స్థాయినిబట్టి గణిస్తే 1965-66లో 425 రూపాయలు వున్న తలసరి ఆదాయం 1974-75 నాటికి 1022 రూపాయలకు పెరిగింది. వ్యవసాయ వ్యవస్థను ఆధునిక పద్ధతిలో పునర్నిర్మించడానికి ఈ క్రింది చర్యలను గైకొనడం జరిగింది. (1) భూసంస్కరణ చట్టాలు. (2) దళారీల నిర్మూలనకు చర్యలు. (3) కౌల్దార్ల హక్కుల రక్షణకు చర్యలు. (4) కమతాల పరిమితులపై సీలింగులను అమలు పరచడం. (5) మిగులు భూములను భూమిలేనివారికి పంపిణీ చేయడం.

(6) వ్యవసాయ రంగానికి తగు సేవలను లభ్యం చేయడానికి ఈ క్రింది

స్కోరెంత?-11


వ్యవస్థాత్మక చర్యలను గైకొనడం కూడా జరిగింది.

(ఎ) విస్తరణ సర్వీసులను విరివిగా ఏర్పాటుచెయ్యడం. (బి) కౌల్దారీ విధానాలను క్రమబద్ధం చెయటం. (సి) పరపతి, మార్కెటింగు, ఉత్పత్తి వంటి రంగాలలో, సహకార విధానాన్ని వ్యాప్తి చెయ్యడం.

(7) 1951 లో దేశంలో విద్యుదుత్పాదక శక్తి 2.3 మిలియన్ కిలో వాట్లు మాత్రమే ఉండగా, 1975-76 నాటికి 22 మిలియన్ కిలో వాట్లకు పెరిగింది.

(8) దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య విద్యుచ్ఛక్తి గ్రిడ్లను ఏర్పాటు చేయడంద్వారా సుస్థిరంగా విద్యుత్ సప్లయికి అవకాశాలను కల్పించడం జరిగింది.

(9) 1976 నవంబరు మాసాంతం నాటికి రెండు లక్షలు పైగా గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగింది.



సీరియల్

ఇన్‌క్రెడిబుల్ గాడెస్

డాక్టర్ కేశవరెడ్డి

(గత సంచిక తరువాయి)

రామచంద్రుడు కుంటోని ప్రక్కన కొబ్బరి చెట్టుమీద భారంగా కూర్చున్నాడు.

కుంటోడు అతనివైపు కొంతసేపు చూసి, "దీనికే నువ్విట్ట పులిసిపోతాఉండవు. పోయిన సంవత్సరం ఇట్టా నెలలో ఇదే తోటలో జరిగిన కరుమోలం చూసుంటే నీ గుండికాయలు ఆవులించి ఉండును." అన్నాడు.

"ఏంవి జరిగింది ?"

"ఈ ఊర్లో ఇద్దరు అన్నదమ్ములుండిరి; నాగడు, చంగడు అని. కూటికి లేనోళ్లు. కడుపులో పిరికినపుడల్లా వాళ్లిద్దరూ మునసబుగారి పొలాల్లో ఏది కనబడితే అది పెరికి తినేసేటోళ్లు. ఒకసారి మునసబుగారి చెరకు తోటలో చేరి రెండు గడలు చెరుకులు కాజేసినారు. మునసబు వాళ్లను పట్టించి రాతికూసాలకు కట్టేయించినాడు. మాలోళ్లను పిలిపించి చింత బరలతో చిల్లుల చేల్లుగా నెత్తురొచ్చేట్టు కొట్టించినాడు. రెండోదపా వాళ్లిద్దరు మునసబుగారి తోటలో బుట్టెడు మామిడికాయలు కోసుకున్నారట మునసబు వాళ్లను పట్టించి కంసలోడిని రమ్మని కొడంకారు ఎర్రగకాలేసి వొళ్ళంతా వాతల్దీయించినాడు. మూడోదపా వాళ్లు ఇదేతోటలో టెంకాయలోసే దానికి వచ్చినారు నేనేవాళ్లను పట్టించి అగ్గరానికి ఒసకపోతిని ఈవ్వరోగానికి ఇది మాత్రగాదు అనుకున్నాడు మునసబు. మంగలోడిని రమ్మని వాళ్ళ కాళ్ళలో ఉంటే పట్టునరాలన్నిటినీ తప్పించేయించినాడు. దాన్తో వాళ్ళ ఆటలు కట్టు అయిపోయినాయి గాయాలు మానేదాక వాళ్ళిద్దరూ ఈ ఊర్లోనే ఉండినారు గాయాలు మానినాక, 'ఛూ. ఈ ఊరూ వద్దె. ఈ మునసబూ వద్దె అనుకుని, ఊరు విడిసిపెట్టి రోడ్డమ్మటే దేకుకుంటూ ఎల్లిపోయినారు.' అంటూ కుంటోడు ముగించాడు.

రామచంద్రుడు కొంతసేపు మౌనంగ ఉండి, "ఆ లెక్కన ఈ నాజనం ఊరిడిసి పోయినట్టున్నారు." అన్నాడు.

"పోయినోళ్ళు పోగా ఉన్నోళ్ళు గూడా విరకోకలు పోయేఅడిమాదిరి ఒకటినానికి దగ్గరగిపోతూ ఉంటారు ఊరుగూడా కిలవడి పోతుంది. నవ్వు రెండ్రపూటరాజట్టి ఈ ఊర్నొదిగినావు. పగటిపూటగాని ఈ ఊరిని చూసి ఉంటే ఈపక్క తిరిగి ఎంగిలిగూడ ఊసి ఉండవు"

రామచంద్రుడు అలాగే కొంతసేపు మౌనంగాఉండి,చెట్టుమీదనుండి లేచి, "నేను మాత్రం ఈడ ఎన్నాళ్ళుంటానులే. నాకాడ ఈతపందులు మూడున్నాయి. అవి ఈనిపురుడు ఆరంగానే సత్తరం ఖాళీచేసేస్తాను. అన్నాడు.

"ఏంవి జాతి పందులో."

"మూడూ సుక్కపందులే. కట్టింది మొదలుకొని గానుగపిండీ తవుడూ మేపుతూ వచ్చినా. ఒక్కొక్కటి ఐదుపిల్లలకు తక్కువ గాకుండా ఈనతాయి. "అంటూ రామచంద్రుడు తనపడదోసిన కొబ్బరిచెట్టుకు ఉన్న దారాన్ని విప్పసాగాడు.

"సుక్కపందిని సుక్కగున్న తొక్కితే దోసకాయలంత సలుగులు పుడతాయి. నాకు తెలుసు. ఇప్పట్లో సుక్కగున్న పలికే వెలిపొట్టేలు పలకడం లేదు" అన్నాడు కుంటోడు.

జరిగినకథ : 8 రామచంద్రుడు చేసిన చాకిరీకి ఫలితంగా ఇల్లుకట్టుకోవటానికి పోరంబోకు నేల ఇప్పిస్తాడు పెదరెడ్డి. రామచంద్రుడి భార్య నాగ. పెదరెడ్డి కోరినట్లు కోర్టుకెళ్ళి దొంగసాక్ష్యం చెప్పడు రామచంద్రుడు. పెదరెడ్డి రిపోర్టు చేయటంతో పోరంబోకు ఖాళీచేయమని రామచంద్రుడికి ఉత్తర్వు జారీ చేస్తాడు కలెక్టరు. పెదరెడ్డిని అడుకోటానికి వచ్చిన రామచంద్రుడిని లోటి హరిజనులే హింసిస్తారు. రామచంద్రుడి ఇల్లు పడగొట్టిస్తారు పభుత్వాధికారులు. ఊరు వదిలిపెట్టి బయల్దేరతాడు రామచంద్రుడు కుటుంబంతో తను మజిలీచేసిన పూరి మునసబు పెదరెడ్డిలాటి వాడే అని వింటాడు రామచంద్రుడు.

"రాతిరి అగ్గరారపోల్లు సత్రం కాడికొచ్చి సుక్క పన్నుల్ను జత ఇమ్మాట ఇరవైకి అడిగినాడు. నే నొప్పుకోలా."

"ఒక జత ఇచ్చెయ్యపోతివా?"

"ఏంవి తొందర. గంగ జాతర వస్తా ఉంది గదా. జాతర దగ్గర పడేకొద్ది కొత్త జీవాలకు గిరాకి జాస్తవుతుంది."

"నువ్వు బలే కన్నుగలోడివి టూరుపోయినా" అంటూ కుంటోడు రామచంద్రుడిని మెచ్చుకుని, "పుట్టబోయే సలుగులు గాక ఇప్పటికే నీకాడ ఇరవై పందులుండాయి. ఇప్పుడు తల్చుకుంటే ఎంత లేదన్నా ఐదువేలు రూపాయలు నీ చేతిలో పడతాయి. నీ వేదన్నా. యాడన్నా ఒక సొగాడిని చూసి నీ కొడుక్కు పిల్లనిమ్మని అడగొచ్చునే" అన్నాడు కుంటోడు.

రామచంద్రుడు దారపు చుట్టను చేతిలో పట్టుకుని తిరిగి వచ్చి కుంటోని పక్కన కూర్చుంటూ. "మా పిలగోనికి నిన్నట్నుంచి వొల్లుకాక పట్టుకుందన్నా. ఏంవి చేసినా తగ్గలా. నిన్న దోవలో ఎండ వడగొట్టేసింది. రాతిరంతా నిద్రల్యేడు. ఈతాకులు నమిల్నాడు. తొట్టి స్నానం చేసినాడు. ఏంవి జేసినా తగ్గలేదు. తెల్లారి నానేసిన దనియాలు పిసికిచేసొస్తిని. ఎట్టుందో ఏమో." అన్నాడు.

వొళ్ళు కాకకు ఈ కద్నాకు బుద్నాకు వైద్యాలు లాయకీలేదు. టెంకాయనీళ్ళే దానికి వైద్యం. అందునా ఎర్రనీలం టెంకాయనీళ్ళయితే పేరుచెప్పి పనిచేస్తుంది."

రామచంద్రుడు తలెత్తి కొబ్బరిచెట్ల నుంచి వేలాడుతున్న గెలలను చూస్తూ, ఈ తోటలో ఉండేవన్నీ ఎర్రనీలాల చెట్లే గదా." అన్నాడు.

కుంటోడు, "డా. నువ్వు ముందుగా చెప్పిఉంటే ఒక కాయదీసి కడగాపెట్టి ఉందును." అని కొంచెం ఆగి, "ఇప్పుడు మాత్తరం మునిగిపోయిందేముందిలే. మనం ఇంకా కానచెట్టు కొట్టలేదా" అన్నాడు. అతడు తలెత్తి ఆకాశంవైపు చూసి, "మనం మాటల్లో పడిపోయి పొద్దెక్కిందికానుకోలా. ఈ పాటికి ఈచెట్లను తోలుకునిపోయేదానికి ట్రాక్టరు వస్తా ఉంటుంది. మనం సుడులను కొట్టి రెడీగా ఉంచకపోతే మునసబు తోలు వొలిచేస్తాడు." అంటూ లేవి గొడ్డలిని చేతిలోనికి తీసుకున్నాడు.

రామచంద్రుడు గూడా లేవి గొడ్డలిని

తీసుకున్నాడు వాళ్ళిద్దరు కొబ్బరిచెట్ల సుదులను నరకడం ప్రారంభించారు.

14

మునసబుగారి ట్రాక్టరు శబ్దం చేసుకుంటూ వచ్చింది అది తారురోడ్డును వదిలి గేటుద్వారా కొబ్బరితోటలోనికి ప్రవేశించింది. డ్రైవింగు సీటులో మునసబుగారు కూర్చుని ఉన్నారు. అతడు ఒకచేతో స్టీరింగ్ చక్రాన్ని త్రిప్పుతూ మరొకచేతో మీసాలనుతీడుకుంటూ ఉన్నాడు ఇంజన్ వెనక నున్న 'బాడీ'లో మునసబుగారి తొత్తు నిలుచుని ఉన్నాడు. అమితంగా తాంబూలాన్ని సేవించడం వల్ల ఎర్రనైయున్న అతనిపండ్లమధ్య బీడికాలుతూ ఉంది.

సుదులు నరకబడిఉన్న కొబ్బరి చెట్ల వద్ద ట్రాక్టరు ఆగింది. ఇంజను ఒకసారి గొప్ప నిశ్శబ్దమైపోయింది.

మునసబు కిందకు దిగాడు తొత్తు బీడీని 'బాడీ' ప్రక్కలకురాచి, మిగిలి ఉన్న బీడీని చెవిలో చెక్కుకున్నాడు బొమ్మకుక్కను రెండు చేతులతో ఎత్తి కిందపడవేసి తానూ కిందకు దుమికాడు.

ట్రాక్టరు వచ్చిన చప్పుడు విని తోట ప్రక్కన ఉన్న పొలంలో పని చేసుండిన హరిజనులు పదిపన్నెండు మంది పిలపిలమంటూ వచ్చారు. కూలీలు కొబ్బరి తోటలోనికి రాగానే బొమ్మకుక్క మునసబుగారి కాళ్ళవద్దకు వచ్చి నిలుచుని, కూలీలవైపు తిరిగి భౌభౌమని మొరిగింది.

మునసబుగారు ఠీవిగా నిలుచుని, సిగరెట్టును నోట్లో పెట్టుకున్నాడు. తొత్తు తనజేబులోని అగ్గిపెట్టెను తీసుకుంటూ బిరబిర వచ్చి, అగ్గిపుల్లను గీచి సిగరెట్టును వెలిగించాడు.

మునసబుగారు సిగరెట్టుపొగను దట్టంగా వదులుతూ, నేలమీద పడిఉన్న రెండుకొబ్బరి చెట్లను చూస్తూ "నా సు వె ధ వ లు. పొద్దునవంగ వచ్చినారు. రెండుచెట్లుమాత్రం పడదోసి నారు" అన్నాడు.

వెంటనే తొత్తు కుంటోనివైపు తిరిగి, "సద్ది మాత్రం ఒక దుత్త తాగేసి వచ్చివి గదరా కుంటోడా తాగిన పుణ్యాం కనబడలేదే" అన్నాడు. ఇంతలో రామచంద్రుని చేతిలోని గొడ్డలి తాకిడికి బయలుదేరిన జానెడు పేడు విసురుగా వచ్చి మునసబుగారి కాలికి గుచ్చుకుంది. మునసబుగారు "అమ్మో !!" అంటూ మూలిగి, సిగరెట్టును జారవిడచి, రెండు చేతులతో పాదాన్ని పట్టుకుని కూర్చున్నాడు.

హరిజనులందరు అలల వలె కదలి వచ్చి మునసబుగారికి చేరువగా నిలుచున్నారు.

తొత్తు, "ఏమయిందేమయిందన్నా?" అంటూ ముందుకు వచ్చి, మునసబుగారి పాదానికి గుచ్చుకుని ఉన్న పేడును చూశాడు. అతడు పచ్చికమీద మోకరిల్లి. "కదలకుండా ఉండు. కదలకుండా ఉండు. పేడును నేను లాగేస్తాను" అన్నాడు. మునసబుగారు నొప్పితో ముఖం యావత్తు చిట్లిస్తూ, "వద్దురా. నేను తీసుకుంటా నుండు. అబ్బా!! చిరుతేలికలోకి దిగినట్టుందిరా" అంటూ మెలికలు తిరిగి పోయాడు. తొత్తు గడ్డమీద కూర్చుని. కండువాను నడుం చుట్టూ కట్టుకుని, "నొప్పి లేకుండా నేను తీసేస్తా నుండుడన్నా. ఇట్లాంటివి నేను చిన్ని చూడలేదు" అంటూ మునసబుగారి పాదాన్ని రెండు చేతులతో అతి సున్నితంగా ఎత్తి వాడిలో పెట్టుకుని, నువ్వొక క్షణం అట్ల కండ్లు మూసుకో. నేనిట్ల పేడును పెరికేస్తా" అన్నాడు. హరిజను లందరూ మునసబుగారి చుట్టూ గుంపుగా చేరారు. వెనకనున్నవారు మునివేళ్ళపైన నిలబడి, ముందున్నవారి భుజాలమీదుగా చూడసాగారు.

తొత్తు కొబ్బరిపేడును లాగివేసి నేలకేసికొట్టి, "ఈ దిక్కుమాలిన పేడు యామూలనుంచి వచ్చిందో." అంటూ నలువైపులు చూసి, "ఓహో! ఇది నీపనంటూ చూరుపోడా. నీ దుడుకులో అగ్గిబడ !" అన్నాడు.

రామచంద్రుడు గొడ్డలిని గాలిలోనే వదలి నడుము పైకెత్తి తలత్రిప్పి చూశాడు. కొన్నిజతల కన్నులు అతనిని కాల్చివేసేట్టుగా చూస్తున్నాయి. అతడు నిర్లక్ష్యంగా కొంత



సేపు వాళ్ళవైపుచూసి, నుదుటిమీద చెమటను లాగి విసురుగ నేలకేసికొట్టి తల త్రిప్పుకుని తనపనిలో మునిగిపోయాడు.

మునసబుగారి కాలిమీది గాయంనుండి రక్తస్రావం ప్రారంభమయింది. తొత్తు తన బొటన వ్రేలితో గాయాన్ని అదిమిపట్టి తల ఎత్తి, “కోతులగుండం తొక్కుతున్నట్లు చూస్తూఉండావు గదరా కుట్టినాకొడకా. అట్నపోయి నీళ్ళకబొక్కెన ముంచుకురా.” అని అరచాడు.

కుట్టిగాడు గుంపులోనుండి వడిసెల రాయివలె దూసుకుని పరుగెత్తి తోట మధ్యలోనున్న కాపలా గుడిసెలోని బొక్కెనను తీసుకుని కాలువవైపు సాగాడు. బొక్కెనను కాలువలో ముంచి వెనుదిరిగాడు బడుగుదేహం ఒకవైపుకు వొరిగిపోతాఉండగా వాడు బాతువలె నడవసాగాడు.

మునసబుగారి చుట్టూఉన్న హరిజనులు ప్రక్కలకు తొలిగి దారిఇచ్చారు తొత్తు బొక్కెనను అందుకుని.‘ మెత్తగా టెంకాయ కీతొకటి అల్లు.” అని పురమాయించాడు. కుట్టిగాడు పచ్చని కొబ్బరి మట్టను కత్తితో నరికి రెండుగా చీల్చి కీతు అల్లడం ప్రారంభించాడు

తొత్తు మునసబుగారి కాలిపైన నీళ్ళుపోసి గాయాన్ని కడిగాడు. తన నడుముకు ఉన్న కండువాను విప్పి చించి కట్టు కట్టాడు. అతడు తన చేతులకున్న తేమను పంచెకు తుడుచుకు టూ లేచి, “ఇంతమాత్రానికే అల్సిపోతివి గదన్నా లెయ్యి. అట్లపోయి మంచం మీద కాసేపు నడుం వాల్చు. అంతా కుదురుకుంటుంది.” అనివెనుదిరిగి, “కీతు అల్లినా వంట్రా.?” అనరచాడు. అల్లిన కీతును తీసుకుని వస్తున్న కుట్టిగాడు కనిపించగానే అతడు, “తీసుకొపోయి గుడెసెలో మంచంమీదెయ్.” అన్నాడు. తరువాత అతడు మునసబుగారిని అతి జాగ్రత్తగా నడిపించుకుని గుడిసెలోని మంచంమీద పరుండజేసి తాను మంచంపట్టెమీద కూర్చుని తుండుగుడ్డతో గాలి విసరసాగాడు.

సుడులు నరక బడిన చెట్లను ట్రాక్టరులోనికి ఎక్కించే పనికి హరిజనులు పూనుకున్నారు. వాళ్ళు దారాలను, గడ్డపారలను తీసుకుని పనికి ఉపక్రమించారు. దారాలను కొబ్బరిచెట్టు చుట్టుచుట్టూరానిచ్చి ముడులు వేశారు. దారాలలో గునపాలను దూర్చి భుజాలపైన మోపుకున్నారు. వాళ్ళు ఊపిరి బిగబట్టుకుని దూలాన్ని లేపసాగారు.

తొత్తుగుడిసెలోనుండి వస్తూ, “ఎత్తండిరా సంగటికి పుట్టిన నాయాండ్లారా బిడ్డను కంటున్నట్టు ముక్కుతాఉంటారుగాని దూలం కదలడం లేదుగదరా” అన్నాడు. అతడు హరిజనులనుగాని, దూలాన్నిగాని తాకకుండా రేచుకుక్కలను ఉసిగొల్పుతున్నట్లు వాళ్ళను పురమాయిస్తూ చిందులేస్తున్నాడు.

వాళ్ళ వెన్నుపూసలు విరుగుతుండగా వాళ్ళకీళ్ళలో వేడిపుట్టుతుండగా దూలం నేలమీదనుండి కదిలింది. చెమటలు ధారలై కారుతుండగా, నాలుకలు పిడుచగట్టుకుని పోతుండగా దూలం పైకి లేవసాగింది.

ఎండ ప్రచండంగా కాస్తుంది. ప్రకృతి ఆకు అల్లాడకుండా నిశ్శబ్దంగా ఎండను భరిస్తూ ఉన్నది. కొబ్బరితోట బయట మైదానంలో పచ్చికమేస్తున్న ఆవులు అప్పుడప్పుడు మోరలెత్తి దూరంగానున్న చెరువువైపు చూస్తూఉన్నాయి. ఆవులను కాసే కుర్రాళ్ళిద్దరూ వొగుర్చుకుంటూవచ్చి, కంచె బయట కొబ్బరిచెట్లనీడన కూర్చున్నారు.

అకస్మాత్తుగ దూలం ఒకవైపు నేలమీదకు వాలిపోయింది. బాధతో నిండిన కేక ఆ చివర నుండి వినిపించింది.


“ఎవుర్నిరా ఆడ పాము పెరిగింది?” అనడిగాడు తొత్తు. అందరూ తమతమ భుజాల మీదున్న గునపాలనుదించారు. ఒకడు. “బాలిగాని పాదం నలిగిపోయింది” అన్నాడు.

బాలిగాని కుడి బొటన వేలు. దాని ప్రక్కన ఉన్న మరి రెండు వేళ్ళూ దూలం కింద పడి నలిగిపోయాయి. అవి నంజు నంజరగా అయిపోయాయి నెత్తురు ధారగా ప్రవహిస్తూ ఆల్లి దుమ్ములో ఇంకిపోతున్నది.

హరిజను లందరూ బాలిగాని చుట్టూ చేరారు. ఒకడు “ఊసాపు నాయ లా. నువ్వెక్కడ జతయితివిరా మాకు. దున్నేవానికి నక్కల్యాణపించినట్లు ఏంచేటుచేస్తివి గదరా” అన్నాడు.

కుట్టిగాడు “పెడాం సచ్చినట్లు అట్ల చూసుంటే యట్టరా. లెయ్యి. లేసి ఆడేడన్నా కట్టబడు. పన్నరగనీ. మద్దేనమైపోతాఉంది” అంటూ బాలిగాని జబ్బపట్టుకుని లేవనెత్తాడు.

బాలిగాడు లేచి నెత్తురు మడుగునువదలి, కుంటుకుంటూ నడవసాగాడు. నలిగిపోయిన మూడు వ్రేళ్ళనుండి కండరాలు వ్రేలాడుతుండగా వాడు కాలువ వైపు నడవసాగాడు. వాడు నడచిన దారి వెంట నెత్తురు చుక్కలు చుక్కలుగా కారసాగింది. విపరీతమైన నొప్పి వలన వాని శరీరం యావత్తూ వణక సాగింది. చెమటలు పోయసాగాయి. గేటు దాటుకుని మలుపు తిరిగి కాలువ గట్టున ఉన్న జిల్లేడు పొదలను సమీపించే సరికి వాని శరీరం వశం తప్పింది, బాధ తీవ్రత వల్లనూ రక్తస్రావం



జూలై | ఆగస్టు | సెప్టెంబరు | అక్టోబరు | నవంబరు | డిసెంబరు | జనవరి

యూనిట్లను ఇప్పుడే కొని

ఒక సంవత్సరపు డివిడెండ్‌ను ఐదు నెలలలో పొందండి!

ఫిబ్రవరి | మార్చి | ఏప్రిల్ | మే | జూన్

యూనిట్ ట్రస్ట్ డివిడెండ్‌లు జూలైలో ప్రకటింపబడును. మీరు ఇప్పుడు యూనిట్లను కొనినను మొత్తముగా పన్నెండు నెలల డివిడెండ్‌ను ఐదు నెలలలో సేకరించవచ్చును.

యూనిట్లు ప్రతి సంవత్సరము యెక్కువ డివిడెండ్ల నొసగుచున్నది. '75-'76 లో 8.75% ఈ సంవత్సరమున యింక యెక్కువ డివిడెండ్‌ను ఒసగగలదని తలచుచున్నది. విశేషమైన పన్ను రియాయితి ప్రభావయుతమైన రాబడిని హెచ్చించగలదు.

అద్వితీయమైన లాభదాయక ప్రయోజనకాం:
దేశములో యూనిట్లు జనాదరణ పొందిన మూలధనముగా నున్నది. ఎందుకనగా అవి అద్వితీయమైన వివిధ లాభముల నొసగుచున్నది.

రక్షణ:
వివిధ రీతిలో విస్తరింపబడిన యూనిట్ ట్రస్ట్ యూనిట్లను సురక్షితమైన మూలధనముగా మార్చును.

ప్రత్యేక పన్ను రియాయితి:
యూనిట్లకు ప్రత్యేక ఆదాయపన్ను రియాయితి గలదు. సామాన్యపు పన్ను రియాయితి యితికొక యూనిట్ల మూలమున వచ్చు, అధిక రు. 2000/- ఆదాయమునకు గూడ రియాయితి కలదు. యూనిట్లలో పెట్టుబడిపెట్టిన రు. 25,000/- కు ప్రత్యేక ఆస్తిపన్ను రియాయితి గలదు.

సులభ పునర్విక్రయము:
మీరు యూనిట్లను సులభముగా రొక్కముగా మార్చవచ్చును. దీనివలన మీ ధనము మీ అగత్యమునకు సులభముగా దొరకును.

యోజనల ఎన్నిక:
యూనిట్లు నాలుగు సులభమైన యోజనలుగా నున్నది. యూనిట్ స్కీమ్ '64 సంవత్సరపు యోజనలో పునర్ మూలధనముగా వేయుట, పిల్లల పారితోషిక యోజన మరియు యూనిట్‌తో చేర్చబడిన భీమాయోజన యూనిట్లను గురించి యెక్కువ విషయములకు తపాలులో ఈ కూపనును పంపించండి. మేము సంతోషముతో మీతో సహకరించుదుము.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియ
రిజర్వ్ బ్యాంక్ బిల్డింగ్,
పోర్ట్ గ్లేసిస్,
మద్రాసు-600 001

Name ______________________
Address ______________________
____
______________________ PIN ______

Mail coupon to Unit Trust of India, Reserve Bank Building, Fort Glacis, Madras-600 001.

వన్నును అతడు మూర్ఛకు లోనై జిల్లేడు పొదల చాటున చాపకట్టుగ పడిపోయాడు

మిట్ట మధ్యాహ్నమయింది. కూలీలు ఒక కొబ్బరిదూలాన్ని ట్రాక్టరులోనికి ఎక్కించారు. ఇంకా ఒకదూలం మిగిలిఉన్నది. అది రెండవ ట్రిప్పులో తీసుకుని పోబడడానికి నిశ్చయింపబడింది.

మునసబుగారు మంచం మీదనుండి లేచి, కట్టుబడి ఉన్నకాలును ఈడ్చుకుంటూ వచ్చి స్టీరింగు ముందు కూర్చున్నాడు. ట్రాక్టరు రొద చేసుకుంటూ బయలుదేరింది. కొబ్బరి తోటను వదలి రోడ్డుమీద పరుగెత్త సాగింది.

తొత్తు హరిజనుల కందరకు బీడీలు పంచాడు. తానొక బీడీని నోట్లో పెట్టుకుని బండమీద కూర్చుని కూర్చున్నాడు. హరిజనులందరూ నేలమీద బండచుట్టూ కూర్చున్నారు.

15

శరీరాలమీద చెమటలు ధారలు కట్టుతుండగా రామచంద్రుడు, కుంటోడు కొబ్బరి చెట్లను నరుకుతున్నారు వాళ్లకొలిమి తిత్తుల వలె ఊపిరి పీల్చుకుంటూ వదలుతూ ఉన్నారు. వాళ్ళవడుములు కిటికీ రెక్కలవలె వంగుతూ లేస్తూ ఉన్నవి. నుదుటి నుండి జారుతున్న చెమటను తుడుచుకోవడానికై రామచంద్రుడు ఇంచుక ఆగాడు. చెమట తుడుచుకుంటూ అతడుకంచెబయట నిలబడి ఉన్న కిష్టుడిని చూశాడు ఆప్యాయత తొణికిసలాడే కంఠంతో అతడు, "రా రా లోపలకు రా." అన్నాడు,

ఇన్‌క్రెడిబుల్ గాడెస్

కిష్టుడు లోపలకు రాగానే వానిని తన ప్రక్కన కూర్చుండబెట్టి రామచంద్రుడు వాని జుట్టులోనికి వేళ్ళు జొనిపి దువ్వుతూ, "వొళ్ళు కాక ఎట్టుందిరా? తగ్గిపోయిందా?" అనడిగాడు.

లేదన్నట్టు కిష్టుడు తలఊపాడు.

"దఃయాలు తిన్నాక గూడా తగ్గలా ?" అని రామచంద్రుడు ఆతురతలో అడిగాడు.

వాడు మళ్ళీ తల అడ్డంగా ఊపాడు.

రామచంద్రుని ముఖంలో బాధ లీలగా మెరిసింది. అతడు తలయెత్తి తాను నరుకుతూ ఉండిన కొబ్బరిచెట్టునుండి వ్రేలాడుతున్న కొబ్బరికాయలవైపు ఒకసారి చూశాడు. తరువాత అతడు తలదించి. "సరె దానికి ఏదైనా చేద్దాంగాని, పందులు యాడుండాయి?' అనడిగాడు.

"అమ్మ తోలుకుని పోయింది." అన్నాడు కిష్టుడు

"యాడికి ?"

"కాన లోకి" అన్నాడు కిష్టుడు ఆవైపుగా చేయి చూపిస్తూ.

"నీళ్ళు నిప్పులు ఉండే తావేనా?"

"కాన లోనే ఒక పెద్దకుంట ఉంది. కుంటలో సగానికి నీళ్ళుండాయి మన పందులన్నీ నీళ్ళలో బాగుసేపు దొర్లినాయి."

"మేటి పందులెట్లుండాయి ?"

"ఇంగా ఊత ఎత్తుకోలా. మూడూ బాగనే తిరగత ఉండాయి. ఒకటిమాతరం రెండుసార్లు ఊతపొదలో పడుకుని మూలగతా కొంతసేపుండి లేచొచ్చేసింది"

"ఒకవేళ అవి కానలోనే ఊతెత్తుకుంటే కావలిసినంత అండుఉంటుందా అడ?'

"అండు బాగుంది. ఊతపొదలుండాయి నాగదారి పొదలుండాయి. ఐతే కుక్కలబోరు రానా ఉండేట్టుగా ఉంది." అన్నాడు కిష్టుడు.

"ఆ ఊరు పక్కన గదా."


"అదే గాక కాన ప్రక్కన మునసబుగారికి చెరకుతోటలుంటాయి. కూలోళ్లు చెరకు తోటలకుగానిగ పిండి ఏస్తా ఉంటారు. పిండి కోసం కుక్కలు సందులేకుండా తిరగతా ఉంటాయి. మనపందులుగాని ఈనినాయంటే కుక్కలు వాసన పట్టుకుని వచ్చేస్తాయి."

"సరే సూద్దాం. అవి కానలోనే గనక ఈనితే లాంతరు తీసుకుపోయి అడనే రాతిరంతా కావలి ఉండాల్సిందే" అన్నాడు రామచంద్రుడు.

"కావలికి నేనుగూడా వస్తా. రెండు బరిసెలు తీసుకుని పోదాం. కుక్కలుగాక పందుల్నెగ్గిరొస్తే పొడిచిపారేద్దాం." అన్నాడు కిష్టుడు.

మునసబుగారి తొత్తు బండమీద కూర్చుని ఉండగా. హరిజనులు బండ చుట్టూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. వాళ్ళు రామచంద్రుడిని గమనిస్తున్నారు. కుట్టిగాడు లేచి, "చూరుపోదా. కొడుకును పక్కన కూర్చోబెట్టుకుని ముచ్చట్లాడేదానికి సంబరం. ముస్సిద కొచ్చింది? వస్తాడా. ముందరుండే వస్తాడు" అనరిచాడు.

నిప్పు నిప్పు కణిక తగిలినట్లు రామచంద్రుడు వెనకకి తిరిగాడు. అతడు భుజాలు ఊపుగా కుట్టిగానిని కొంతసేపు సుర్రి చూసి తల త్రిప్పుకున్నాడు. అతడు చేయి చాచి అట పడిఉన్న కొబ్బరాకును తీసుకుని కిష్టుడిని, "మర్చిపోయి పొచ్చేస్తిని, అన్ను పందుల్ని



నామాపరాధములు

తప్పు చెయ్యడమనేది మానవునికి తప్పని సరిగా ఉండే బలహీనత. తెలియక కొన్ని తెలిసి కొన్ని తప్పులు జరుగుతూ ఉంటాయి. తెలియని తప్పులకు ఏమీ చెయ్యలేము. కాని, తెలిసిన తప్పులను దిద్దుకొనుటకు ప్రయత్నం చేస్తూ ఉంటాము. ఇలా ప్రయత్నించడం సహృదయ లక్షణం.

తెలియనివారు తప్పు చేసినయెడల సహించ వచ్చునుగాని భక్తులు చేసే అపరాధం ఎంత మాత్రం సహించలేం. అట్టి అపరాధాలు పది. అవి యీ శ్లోకంలో వివరించబడినవి.

"సన్నిందాసతి నామ వైభవకథా
 శ్రీశేశయోర్భేదధీః
అశ్రద్ధా శ్రుతి శాస్త్రదేశికగిరాం
 నామ్న్యర్థవాద భ్రమః,
నామాస్తీతి నిషిద్ధ వస్తువిహిత
 త్యాగౌ చ ధర్మాంతరైః
సామ్యం నామని శంకరస్య చ హరేః
 నామాపరాధా దశ."

1. సాధుజనులను నిందించుట ఒక అపరాధం. అయితే ఇతరులను నిందించవలె నని అభిప్రాయం కాదు. సాధునింద మరీ పాపమని భావం.



2. అసత్పురుషులకు నామప్రాశస్త్యాన్ని గురించి చెప్పడమూ తప్పే. ఏమంటే దుష్టులకు నామప్రాశస్త్యాన్ని గురించి చెప్పరా నప్పుడు. అది వారికి హేళనగా కూడా తోస్తుంది భగవన్నామమును ఇతరులు హేళనచేస్తే వినడం అపరాధమే!

3. శివకేశవులయెడల భేదబుద్ధి కలిగి యుండుటయు అపరాధమే! నిజమైన భక్తుడు శివకేశవులకు భేదం లేదనియే భావిస్తాడు.

4. వేదములపై విశ్వాసం లేకుండుట.

5. శాస్త్ర విషయాలపై నమ్మిక లేకుండుట.

6. గురువుల మాటయెడల ప్రత్యయం లేకుండుట.

ఏ విషయంలోనయినా దేనిమీదనయినా ప్రమాణబుద్ధి అవసరం. ముఖ్యంగా వేద శాస్త్రాలపయి ప్రమాణబుద్ధి ఉండాలి. గురు వాక్యం వేదవాక్కు కాబట్టి దానిమీదకూడా నమ్మకం ఉండాలి. ఈ మూడింటిపైని నమ్మిక లేకపోవడం అపరాధమే!

7. భగవన్నామమున అర్థవాద భావన. భగవన్నామస్మరణవల్ల కలిగే ఫలాన్ని — లేని దానిని చెప్తున్నారనే భ్రమ ఉండడం అపరాధమే!

8. తాను నామస్మరణ చేస్తున్నందున ఏ తప్పు చేసినా తప్పులేదని భావించి నిషిద్ధా లయిన పనులు చెయ్యడమూ అపరాధమే!

9. నామస్మరణ దృష్టితో తనకు విహితమైన ధర్మాన్ని విడిచిపెట్టి ఇతర ధర్మాన్ని స్వీకరించడమూ తప్పే.

10. శివకేశవుల నామంతో ఇతరములు సమానములని — పైవానితో ఈ యిద్దరి నామములకు పోలిక చెప్పడమూ అపరాధమే.

ఇవి భగవన్నామమునకు సంబంధించి ఉన్నందున నామాపరాధాలని ప్రసిద్ధంగా ఉన్నవి. వీటినుండి జాగ్రత్తపడవలసి ఉంటుంది.

తొలుకుపోమె. సత్తరంలో ఎవరుండారు?" అనడిగాడు.

"నామాల్తాత ఉండాడు. తాతతో చెప్పే వస్తిని"

'తెల్లారి కావిడెతుకు పోయినాడు. అప్పుడే వొచ్చేసినాడా?"

"రొండు ఈదులు తిరగగానేకావిడి నిండి పొయిందంట. వొచ్చేసినాడు" అన్నాడు కిష్టుడు.

కొబ్బరాకుతో తాను తయారు చేసిన పీకను రామచంద్రుడు కిష్టునికి ఇచ్చాడు. వాడు దానికి నాగదాడి ముల్లును గుచ్చి నోట్లో పెట్టుకుని ఊదాడు. అది బొరుమని శబ్దం చేసింది.

హరిజనులందరూ తలలు త్రిప్పిచూశారు. కుట్టిగాడు మళ్ళీ అరచాడు. "ఒకసార్జెప్తే తలకెక్కదంటా నీకు తూరుపోడా. గొడ్డు మనిసా నువ్వు?" అని.

రామచంద్రుడు కుట్టిగాని వైపు దృష్టి సారించి, "నువ్వేందిరా. ఆడగూసోని కుక్క మాదిరి మొరగతా ఉండావు. నేను పని చేస్తానో ఊరికే ఉంటానో నామాట నీ కెందుకు? నీకు పెట్టిన ఉలవ గింజ నువ్వు కొరుక్కో." లన్నాడు.

"పని చేసేదీ ఊరికే ఉండేది అంతా నీ యిష్ట పకారంవే అయ్యేకత్తైతే. ఈడకు ఎందుకుకొస్తివి. ఆ సత్తరంలోనే పడుండ కూడదా" అన్నాడు కుట్టిగాడు.

"నేనేవీ ఈడ దిన కూలికి రాలేదు. ఎన్ని చెట్లు కొడ్తే అన్ని మూడురూపాయ లిచ్చేట్లుగా ఒప్పందమయింది. ఇప్పుడొక చెట్టు కొట్టినా. ఇగ సాల్లనుకుంటే ఈ గొడ్డలీడ పారేసి నాదోవన్నే బోతా.'

"పొయ్యేవాడు అట్టన్నా పోకూడదా. దరిద్రపు మొకాలను తోటలోకి పిలుచుకొచ్చి సంతజేసే దెందుకు" అన్నాడు కుట్టిగాడు.

రామచంద్రుని మానసంలో అగ్గిలాంటి కోపం పుట్టింది. అతడు చివాలున లేచి బండవైపు వస్తూ, "నువ్వీ పొద్దు ఎడం పక్క నిద్దరే దినావురా. నా దగ్గర వొళ్ళు కాపాడుకోలేవు" అన్నాడు.

కుట్టిగాడు ఒకసారి వింగిలి మింగి, "ఇంటివా సావి. వాడన్నమాట!" అంటూ తొత్తువైపు చూశాడు. మిగిలిన హరిజను లందరూ గూడ అలాగే చూశారు.

రామచంద్రుడు విసుతుగా వచ్చి కుట్టిగానిని ఆవరించి నిలుచున్నాడు. ఇంతలో తొత్తు బండి దిగివచ్చి వాళ్ళిద్దరి మధ్య నిలుచుని, "తూరుపోడా. పరాయి ఊర్లోనే నీ అర్భాటం ఇట్ట జరగతా ఉంది గదరా. ఉండూర్లో విన్ను పట్టేడానికీ పగ్గా లుండునా వాడు విన్నిప్పుడే మనేసినాడని వాలిక పెరుక్కుంటా వస్తా ఉండావు. పో. పోయి పన్జూడు" అన్నాడు. రామచంద్రుడు కుట్టిగానివైపు చూస్తూ, బుసలు కొడుతూ కొంతసేపు నిలుచున్నాడు. చేతిలోని కొబ్బరాకును నేలకేసి విసిరికొట్టి తిరిగి వచ్చి గొడ్డలిని తీసుకుని కొబ్బరిచెట్టును నరకడం ప్రారంభించాడు.

(ఇంకా వుంది)

వారఫలం

మహేష్

18-3-1977 శుక్రవారం మొదలు
24-3-1977 గురువారం వరకు

మేషం :– ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి ఏర్పడగలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం :– వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో చేటిక్కిన అవకాశాలుకూడా జారిపోవచ్చును. స్త్రీలకు–దైవకార్యాలు నెరవేరతాయి. మీ రచనావస్తువులు పోవచ్చు.

మిధునం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాటివారితో గౌరవం లభిస్తుంది.

కర్కాటకం: మీ ప్రయత్నాలు ఫలించాలు వస్తాయి. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో అనుకూల వార్తలను వింటారు. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ఫలించగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం :– మీ ఆలోచనలు ఫలిస్తాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారంఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యంబాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :– మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. రావలసిన డబ్బు అందగలదు. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టంరావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల :– సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాటివారితో వాద ప్రతివాదాలుతగవు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

వృశ్చికం :– స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. శుభకార్యాల విషయంలో లభిస్తాయి సంతోషిస్తారు.

ధనుస్సు :– వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో వెనకబడతారు. వృత్తిలో బాంధవ్యాలు లభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. విద్య వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకుంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం :— ఫలితంలేని శ్రమ కలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం చేస్తారు.

రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్......

వాల్టేర్ రూసోల కెందమ్మి దొండాల
చలువ నీడల పెరిగిన పరాసుజాతి,
లోకం నలుమూలలకీ ప్రసరించింది
స్వేచ్ఛాగీతులు !
కాని ఆ స్వేచ్ఛాగీతాలు కల్పించిన
అమృతలోకం
ఆ దేశానికి మాత్రం ఇంకా అందనేలేదు!



[illegible] "[illegible]"

ఫోన్ గణగణ మోగడంతో డైనింగ్ హాల్లోంచి పర్సనల్ రూములోకెళ్ళి కంగారుగా రిసీవరెత్తి, "హలో...ఎవరు, సుబ్బరాజా..." అంటూ మూతి తుడుచుకున్నాడు, అప్పుడే టిఫిన్ ముగించుకొచ్చిన కాళిదాసు. ధీమాగా సోఫాలో కాళ్ళు నిగడదన్ని కూర్చున్న కాళిదాసు కొంచెం ముందుకి వంగి ఆసక్తిగా "ఆఁ! కొత్త పిట్టని బేరం చేశావా ఈ రాత్రికే రంగంలోకి దింపుతానంటావా. ఎలాగయ్యా? . యింటినిండా బంధువులొచ్చి కూర్చున్నారు. ఈ రోజు మా అమ్మాయి... అదే మా పెద్దమ్మాయి..." అంటూ ఆగిపోయాడు ఆషాఢకారుల జాబితాలోకి పదేళ్ళ క్రితమే ఎక్కిపోయిన కాళిదాసు.

అవతలి పక్కనుంచి సుబ్బారాజు (అంటే కాళిదాసు మిల్లులో యిరవై పైసల భాగస్వామి) 'ఆఁ! మీ అమ్మాయి...ఏం జరిగింది. ఎలా చెప్తాలో తెలియటం లేదంటావా! అవునులే యిలాటి విషయాలు మనకెలా తెలుస్తాయ్. అయినా తెలుసుకుందే కోరిక, తీరిక మనకెక్కడివి. వారంలో ఆరురోజులు వ్యాపార వ్యవహారాలు. ఇక మిగిలిందో ఆదివారం. యింటి వ్యవహారాలతో గడిపేస్తే అది సోది వారం అవుతుంది. అందుకే మనకి ఊళ్ళో జూదగృహాలు (అంటే క్లబ్బులు), బార్స్, యింకాపోతే ఊళ్ళోకి కొత్తగా దిగిన పిట్టల పూర్వాపరాలు తెలిసినంతగా ఇలాటివిషయాలు తెలియవు. సరే ఎలాగో ఎడ్జస్టు ఈ రాత్రికి తప్పకుండా వచ్చెయ్" అంటూ లైన్ డిస్కనెక్ట్ చేసి మరో నెంబర్ డయల్ చేశాడు, నాలుగైదు వ్యాపారాల్లో తలదూర్చి—తలలు మార్చి పాతికలక్షల కధిపతియైన సుబ్బరాజు. సగానికి పైగా ఆస్తి పిట్టల బ్రోకరేజ్ మీద సంపాదించాడని మార్కెట్లో వినికిడి. వరుసగా మిగిలిన భాగస్వాములందరికి రాత్రికి తను ఏర్పాటుచేయబోతున్న భోగంలో భాగస్వాములు కండని ఫోన్ ద్వారా ఆహ్వానాలు పంపాడు.

రాత్రి ఎనిమిదయేసరికి ఊరికి దూరంగా కట్టించుకున్న గెస్టుహౌసులో అందరూ సమావేశమయ్యారు. సెంట్ల వాసనలతో హాలంతా గుమగుమలాడిపోతోంది. గ్లాస్కో లాల్చి, పంచె ధరించిన కాళిదాసు విలాసంగా సోఫాల్లో కూర్చున్నాడు. అతను కూర్చున్నాకే మిగిలిన వారందరు ఆసీనులయ్యారు. ఎందుకంటే అందరిలోకి దండిగా డబ్బు పరపతి వున్నవాడు, అదీగాక మిల్లులో నలభై పైసల భాగస్వామి కాళిదాసు. మిగిలిన ముగ్గురు సుబ్బరాజు, లింగయ్య, పరంధామయ్య యిరవై పైసల భాగస్వాములు.

అయినా నీకన్నా నేనేమి తీసిపోలేదన్నట్టు దర్పం చూపుతున్నాడు సుబ్బరాజు. వైట్ టెరికాటన్ చొక్కాలోనుంచి.... మెళ్ళో వేసుకున్న ఆరు తులాల బంగారు పులిగోరు పళ్ళసందుల యిరికించుకుంటూ. వేళ్ళకున్న ఆరు బంగారు ఉంగరాలు తళతళ మంటూ ఆకర్షణగా చేయించుకున్నాడు. అతని తాపత్రయం తను కాళిదాసుకన్నా గొప్పవాణ్ణని నిరూపించుకోవాలి పలుకుబడి సంపాదించుకోవాలి. అందుకే వారం,వారం యిలా పార్టీ పేరుతో కొత్త కొత్త పిట్టల్ని, మత్తెక్కించే మందుల్ని— విందుల్ని (కంపెనీఖర్చే)ఏర్పాటు చేస్తాడు. అయినా లింగయ్య, పరంధామయ్య కాళిదాసు మాటకే విలువిస్తారు.

కాళిదాసు ఎంత నిరాడంబరంగా వుంటాడో అంతకంటే ఎంతో మితంగా మాట్లాడ్తాడు. అందుకే ఆయనంటే అందరికీ గౌరవం. స్వతహాగా కాళిదాసు చాలా మంచివాడు. కాని వ్యాపారంలో కలిసి వచ్చి పరపతి పెరిగాక కొంచెం ముందుకి బుల్లెట్‌లా దూసుకుపోయాడు. మాటల్లో నిదానం, బాధ్యత విషయంలో పట్టుదల ఆయన్ని ఈ

స్థితికి తీసుకొచ్చింది. వ్యవహారంలో చాలా ఖచ్చితంగా వుంటాడు. అందుకే ఏ మాత్రం ఖచ్చితంలేని సుబ్బరాజుకి కాళిదాసంటే అప్పుడప్పుడు కోపం వస్తుంటుంది. అయినా పాపం ఏమిచేయలేడు. మిగిలిన యిద్దరు కాళిదాసునే సమర్థిస్తారు.

ఇక మూడోవాడు లింగయ్య – పొద్దున లేస్తూనే శివార్చన చేయందే ఏ పని చేయడు. ఆఖరికి గుక్కెడు మందు కూడా ముట్టుకోడు. అదికూడా శివార్పణం అన్న తరువాతే గుటక పడేది. సదాశివుడు హాలాహలాన్ని గొంతున భరించినట్లు, లింగయ్య ఎంత సారాన్నైన శివస్మరణతో భరిస్తాడు. పైకి ఛాందసుడిలా కనుపిస్తాడు. కాని బహు రసికుడు. రోజుకో కొత్త పిట్టని ముట్టందే నిద్రకైన పట్టదు. పాపం పార్వతి (భార్య)కి రోజూ పస్తే. భర్త తలపుకి తట్టిన రోజున పండుగ. అందుకే ఆమె రహస్యంగా డ్రైవరు శివయ్యలో లింగయ్యని చూసుకుంది. చిన్నగా డ్రైవరు శివయ్య ఓ బండికి ఓనరైనాడు. ఓ అర్ధరాత్రి శివయ్య పార్వతిని రెండులక్షల నగదు–ఓ లక్ష నగలతోసహా లేవదీసుకుపోయి లింగయ్య చెఱ విడిపించాడు. భార్య విషయం ఎవరైన కదిపితే లింగయ్యకి గుండె ఆగినంత పనై ఆ శివయ్య కనుపిస్తాడు.

నాలుగోవాడు పరంధామయ్య – దేశాభిమానం ఎక్కువ. అందుకే ఎంత పెద్దపార్టీ ఐనాసరే సీమ సరకు ముట్టుకోడు – తనకు ప్రత్యేకించి నాటు సరుకు తెప్పించుకుంటాడు. అందరూ అనుకోవటం మాత్రం "సీమ సరుకులో మాత్రం పసలేదు. అందుకే నాటు కొడ్తాడంటారు." ఎప్పుడూ ఖద్దరు గుడ్డలు మాత్రమే ధరించే పరంధామయ్య ఒక్క

కాళీగ్లాసు కాళిదాసు

సెంటు విషయంలో మాత్రం సీమ కెగబడ్డాడు. ఎవరు విదేశాల కెళ్ళిన సెంటు మాత్రం మరిచిపోకుండా తెప్పించుకుంటాడు. తెల్ల ఖద్దరులో నల్లరంగు దాచుకున్నట్లు సెంటు వాసనలో కుళ్ళుకంపు దాచుకుంటాడు.

ఇదీ క్లుప్తంగా రౌండ్ టేబిల్ చుట్టూ కుషన్ సోఫాల్లో ఆసీనులైన రాస్ట్రాల్ల మనుషుల సమాచారం. రౌండ్ టేబిల్ మీద ఎన్నో మత్తు పానీయాలు మా సంగతి చూడండో యంటున్నాయ్. కాని సోడాలకోసం యిందాకనగా వెళ్ళిన కుర్రాడు యింతవరకు రాలేదు. ఓపిగ్గా కూర్చున్న కాళిదాసు వాచ్ చూసుకుని 'మేమంతా వచ్చాకా సోడాలకి పంపేది' అంటూ సుబ్బరాజు మీద మండి పడ్డాడు. సుబ్బరాజు అహం దెబ్బతిన్నది. ముఖం కందగడ్డగా మారింది. అయినా తమాయించుకున్నాడు. తప్పు ఏదైనా బాధ్యత తనదే.

అక్కడున్న వారెవరిలో కనుపించని స్వచ్ఛత కాళీగ్లాసుల్లో వుంది. గ్లాసులు స్వచ్ఛమైనవే. కాని కొంతసేపటికి అవి సెగలు కక్కుతయ్ – మత్తెక్కిస్తయ్. అక్కడి వారందరు ఒకప్పుడు కాళీగ్లాసులే. కాకపోతే యిప్పుడు ధనం మత్తులో కాళీ తప్పిపోయారు.


సోడాలకోసం వెళ్ళిన కుర్రాడు చెమటలు కక్కుకుంటూ ఎయిర్ కండిషన్డ్ హాల్లోకి వచ్చాడు. వచ్చీ రావటంతోనే 'యూ ఫూల్. మేమంతా వచ్చి కూర్చుంటే యిప్పుడా సోడాలు నువు తెచ్చేది' అంటూ చెంప చెళ్ళు మనిపించాడు సుబ్బరాజు. కాళిదాసు చెంప తడిమి చూసుకున్నాడు సుబ్బరాజు చెయి చేసుకున్నది కుర్రాడిమీదే అయినా, కసి తీర్చుకున్నది తనమీద. సుబ్బరాజు కుర్రాణ్ణి మాటల్తో నీచంగా అవమానిస్తున్నాడు. ఆ మాటల్లో విస్కీలోకూడా కనుపించని చేదు, మనసుని విరిచేసే శక్తి వుంది. కాని వాడికి మనసే లేదు ఒకప్పుడు వుంటె, అది వీళ్ళ మధ్య చచ్చిపోయింది.

సుబ్బరాజు అన్న పతిమాట కాళిదాసులో మౌనాన్ని పెంచింది. సుబ్బరాజు ఎవరిని ఉద్దేశించి అంటున్నది కాళిదాసుకు బాగా తెలుసు. ఆ విషయాన్ని పొడిగిస్తే తుఫాన్ ముంచుకువచ్చే ప్రమాదముంది. అందుకే కాళిదాసు సుబ్బరాజుని చూసి జాలిగా నవ్వుకున్నాడు. నిప్పులపై నీళ్ళు చల్లినట్లు డీకీపోయాడు, అమాయకుడు సుబ్బరాజు. వీళ్ళిద్దరి మధ్య అంతరంగికంగా జరుగుతున్న యుద్ధం, పాపం మిగిలిన యిద్దరికి తెలియక ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

కందిపోయిన చెంపని ఓ చేత్తో అదుముకుంటూ బాటిల్ ఓపెన్ చేశాడు, బాయ్. బుస్సుని పొంగింది... వెంటనే దిగిపోయింది. ఆ పొంగు నిలువెంతో తనలో పొంగే ఆవేశం అంతే. ఆ విషయం వాడికి బాగా తెలుసు. అందుకే మొదట అభిమానాన్ని. తరువాత మనసుని చంపుకున్నాడు – క్షణిక ఆవేశానికి అతీతుడైనాడు. ఇది గ్లాసులో కైపందిస్తున్న కుర్రాడి సమాచారం.

టేబిల్ మీదుంచిన చిప్స్, జీడిపప్పులు నంజుకుంటూ మాటల్లోపడి వరుసగా ఒకటి రెండు, మూడు, నాలుగు రౌండ్లు. కొట్టేశారు. ఆ తరువాత ఆపురాపురంటూ డైనింగ్ హాలువైపు నడిచారు. పీకలవరకు తినేసి వచ్చి కూర్చున్నారు తొప్పకుంటూ. గుటకలు మింగుతూ ఓ మూల ముడుచుక్కూర్చున్న బాయ్ చేతులు కట్టుకు నిల్చున్నాడు, వినయంగా. సుబ్బరాజు చొక్కా జేబులోంచి వంద రూపాయలనోటు తీసి బల్లమీదకు విసిరి "సిగరెట్లు, కిళ్ళీలు పట్రా. అర్జంట్..." అంటూ ఆర్డర్ వేశాడు. వీధిలో పారేసిన విస్తర్లను చూసిన కుక్కలా పరుగు తీశాడు, బాయ్.

ఆతరువాత అరగంటవరకు కబుర్లలో పడిపోయారందరు- బాయ్‌తెచ్చి యిచ్చిన కిళ్ళీలు నములుతూ, సిగరెట్లు ఊదేస్తూ.



కాళీగ్లాసు కాళిదాసు

పళ్ళసందున యిరుకుకున్న తమలపాకు తుంపుల్ని అగ్గిపుల్లతో బయటికి తీస్తూ, "సుబ్బరాజు! కొత్త పిట్ట యాడకనిపించదేం పంజరంలోగాని బంధించావా" అంటూ దీర్ఘం తీశాడు లింగయ్య. "ఈపాటికి ఒకసారి రుచికూడా చూసుంటాడు" అందుకున్నాడు నాటుకైపులో పరంధామయ్య. సుబ్బరాజు మిక్కిలి శాంతంగా 'అదేంకాదు- పదండి చూద్దాం' అంటూ లేచాడు. అందరూ సుబ్బరాజుని ఫాలో అయారు.

సుబ్బరాజు పంజరం తలుపు తీశాడు. వాకిలివైపే చూస్తూ బిక్కు బిక్కుమంటూ ఒక్కతే పక్కమీద కూర్చున్న పిట్ట లేచి నిల్చుంది. సుబ్బరాజు, లింగయ్య, పరంధామయ్య పిట్టని చుట్టుముట్టారు- లొట్టలేస్తున్నారు. కాళిదాసు మాత్రం కొంచెం దూరంలో సోఫాలో కూర్చుని పదహారేళ్ళైన నిండని పిట్ట కళ్ళలో తొణికిసలాడే బెదురుని అదిరిపడుతున్న వక్షస్థలాన్ని చూస్తున్నాడు. ఉల్లిపొరలాంటి పైటచాటులో అప్పుడప్పుడే విచ్చుకున్న యవ్వనం కనుపిస్తోంది- కాని తన నెందుకో ఈరోజు కవ్వించడంలేదు.

మీది మీదికి ఒక్కసారిగా వస్తున్న ముగ్గుర్ని చూసి భయంలో పిట్ట వెనక్కి పోతూంది పిట్ట ఎంత వెనక్కిపోతుందో అంత ముందుకు దూసుకు పోతున్నారు. ఆఖరిగా సుబ్బరాజు, లింగయ్య, పరంధామయ్య పరిగెత్తి పిట్టను పక్కమీదకి నెట్టారు. ఒకరి తరువాత ఒకరు పిట్టను ఒళ్ళోకి తీసుకుంటున్నారు- పెట పెటలాడుతున్న యవ్వనాన్ని తడిమి, తడిమి చూస్తున్నారు. సుబ్బరాజు పిట్టని చుట్టుకున్న సిగ్గుల పైటలాగి అవతలకు విసిరేడు. అనుకోకుండా అది కాళిదాసు చేతుల్లో వచ్చిపడింది దాంతో కాళిదాసులో చైతన్యం కలిగింది.

"ఆగండి...." అరిచాడు కాళిదాసు సుబ్బరా. పిట్టని గుప్పెట్లోకి తీసుకోబోతున్న లింగయ్య వళ్ళో బలహీనత మొట్టమొదటిసారిగా తొంగిచూసింది. క్షణం పాటు గుండెల్ని పిండివేసే నిశ్శబ్దం గదిలో ఆవరించింది. అందరూ కాళిదాసు వైపు తిరిగారు "సారీ, బ్రదర్. నీవిషయమే మరిచిపోయాం" అంటూ ముగ్గురు ఒక్కసారిగా పక్కకి తప్పుకున్నారు ముందుకు బులెట్‌లా దూసుకు వస్తున్న కాళిదాసుకి దారియిస్తూ. నిప్పుల కొండలా ముందుకొస్తున్న కాళిదాసు క్షణం క్రితం అరిచిన అరుపుకే బిక్కచచ్చిపోయింది పిట్ట. అప్పుడే గుండెల్లో దడ ప్రారంభమైంది. కాళిదాసు సమీపిస్తున్న కొద్దీ పిట్ట గుండెల్లో దడ తారాస్థాయినందుకుంది. ఏమి తోచని స్థితిలో బిగ్గరగా అరవాలనిపించింది పిట్టకి కాని గొంతు పెకల్లేదు- ధ్వని పుట్టటం లేదు. భయంతో ఎగిరిపడుతున్న పిట్ట వక్షస్థలం వైపే రెప్పలార్చకుండా చూస్తున్న ముగ్గురు గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్టు ఫీలయారు.

పిట్టను సమీపించిన కాళిదాసు ఒక్కసారిగా నఖశిఖ పర్యంతం చూశాడు. నుదుటికి పట్టిన చెమట పాదాలను తాకుతోంది- గుండెల్లో పుట్టిన దడ శరీరాన్నే వణికిస్తోంది. ఒక్కక్షణం ఆ నిశ్శబ్దం అలాగే వుంటే పిట్ట గుండె ఆగిపోయి వుండేది. కాని కాళిదాసు గొంతు పెకల్చుకొని ధ్వని పుట్టింది. కాళిదాసు మెరుపులా చేతుల్లో నలిగిపోతున్న పైట ఆమె మీదికి విసిరి 'వెళ్ళిపో' అంటూ తల దించుకున్నాడు. గుండెల్లో దడ మూలంగా అదిరిపడుతున్న వక్షస్థలాన్ని నిండుగా కప్పుకుని రెక్కలొచ్చిన పిట్ట గాలిలోకి దూసుకుపోయింది.

వెళిపోతున్న పిట్టని ఆపాలనే ఆలోచన గాని, ఆపే ధైర్యంగాని వారిలో ఎవరికి కలుగలేదు వాళ్ళ మనసు కాళిదాసులో కలిగిన మార్పుకి కారణాన్ని వెతుకుతోంది. అందుకే అచేతనంగా పిట్ట వెళ్ళిన వైపే చూస్తూ వుండిపోయారు.

కాళిదాసు మాత్రం అంతరాత్మ ముందు వంచిన తల ఎత్తలేకపోయాడు. అంతరాత్మ తనని నిలదీసింది - తనలోని చెడు వాంఛల్ని నిలవేసింది. పెద్దోళ్ళ దాని కూతురు సిగ్గు దాచుటానికి పనికివచ్చాడు. యిప్పుడు అదే సిగ్గు దోచటానికి సిద్ధపడ్డాడు. ఎందరిని, ఎన్నివిధాల మోసగించినా ఏదో ఒకనాడు అంతరాత్మముందు తలవాల్చక తప్పదు.

ఇది కాళిదాసు జీవితంలో మొట్టమొదటి సారిగా తెలుసుకున్న సత్యం. కాళిదాసు గుండెల్లో కరుడు కట్టుకుపోయిన కల్మషం ఈ రోజు ఆవిరై పోగా స్వచ్ఛమైన కాళీ గ్లాసుగా మిగిలిపోయాడు.

మగదిక్కు

పైడిపాటి. సుబ్బరామశాస్త్రి

(గత సంచిక తరువాయి)

తలుపు తెరవగానే సూర్యం ప్రత్యక్షమైనాడు. అతనిని చాలాకాలానికి చూడడంచేత కాబోలు చూడగానే ప్రాణం లేచివచ్చినట్లయింది.

"రా, బావా! కూర్చో!" అని కుర్చీ చూపించింది.

"సరోజినీ! స్కూలు టయిములో ఇంట్లో ఉన్నావేం? నేను యీ వీధిని వెడుతూవుంటే, ఇంటికి తాళం కన్పించలేదు. ఇంట్లో దొంగ లెవరయినా ప్రవేశించలేదుకదా! పట్టపగటి దొంగతనాలు విజయవాడలో ఎక్కువ! అని తలుపు తట్టాను. ఒకవేళ సుస్తీచేసికూడా సెలవు పెట్టి వుండవచ్చుననుకున్నాను!"

"చివరిదే నిజం! ఒంట్లో బద్ధకంగా ఉండి సెలవు పెట్టాను, బావా!"

"ఎన్నాళ్ళక్రిందటో భర్తతో విడిపోయిన సురేఖమ్మ భర్తతో కులుకులోంది. ఇంకా నాకు పెళ్లి కాలేదేమా! అని ఆలోచనలో పడడం బద్ధకానికి కారణం. నేను శుద్ధ వైదికం అనేస్తానని నువ్వు బాధపడవచ్చు. కాని నేనేమి చేయగలను? ఇవాళ నీకోసం నేను మారలేను. "స్వభావో దురతి క్రమః" నీకు మంచి సంబంధం చూసి పెళ్లి చేసే బాధ్యత నాది. నువ్వు నిశ్చింతగా స్కూలుకు వెళ్ళు. అసలు సాయంత్రం వద్దామను కున్నాను ఎల్లుండినుండి మామయ్య ఏడుగురు తద్దినాలు. దానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ చెయ్యాలి"

"నాన్న పోయి అప్పుడే ఏడాది అయిపోయిందా, బావా!" అని ఏడ్వసాగింది.

"అంతే! కాలం ఆగదు. మరి రెండు నెలలకు మీ అత్త సంవత్సరీకములు మన చేముంది? భగవంతుడు యెల్లా నడిపిస్తే అల్లా నడిచేవాళ్ళం. కొందరు కర్మ నడిపిస్తోందంటారు. భగవంతుడు మనం చేసుకున్న కర్మప్రకారం ఫలితం ఇస్తాడంటారు. ఎల్లాగయినా ఒకటే! ఏ రాయి అయితేనేం పళ్ళూడకొట్టుకోవడానికి! మనం కీలుబొమ్మలం. వాడు ఆడించినట్లు ఆడవలసిందే! లెక్కప్రకారం రోజూ సూర్యు డుదయిస్తున్నాడంటే, భగవంతు డెంత శక్తిమంతుడో ఆలోచించు."

ఈ వేదాంతం విన్న తర్వాత సరోజిని తన్ను తాను కొంతవరకు సంబాళించుకుంది.

"బావా! అత్తయ్య కర్మకు ఏమాత్రం ఖర్చుపెట్టావు?"

"నీకు తెలియదా? నీ తండ్రికి నీకు రెండు వేలయింది. నాకొక అయిదువందలు తక్కువ!" అన్నాడు నేలవంకకు చూస్తూ.

"అంత సొమ్ము ఖర్చుపెట్టావా? అది నీ తాహత్తుకు మించిన పని కదా!"

"మాతృణం తీర్చుకోవద్దా? బ్రాహ్మణ కుటుంబంలో ఒక మనిషి చచ్చిపోతే, ఒక పేద యింటి పెళ్లి అంత ఖర్చవుతుంది. ఏమి మానగలం? ప్రత్యక్ష గోదానం మానగలమా? దానికే అయిదువందలవుతవికదా! నా తల్లి విషయంలో నేను తాహతుకుమించి చేసినా ఫర్వాలేదు.

అయితే తర్వాత యెల్లా బ్రదుకుతావంటావు! నారు పోసిన దేవుడు నీరు పోయడా? ఏదో వైదికంలో సంపాదిస్తాను. ఒక్క పొట్టకదా! గడచిపోతుంది. ఆ వైదికంలోకూడా డబ్బు రాదంటావా? నేనేం చచ్చిపోను! 'ఉపనయనము నాటి విద్య ఉన్నదికదరా!' అన్నట్లు రాగిచెంబు శుభ్రంగా తోమి "శ్రీ సీతారామచంద్ర పరబ్రహ్మణేనమః" అని ఒక వీధి యీ చివర నుండి ఆ చివరకు తిరిగితే చెంబు గిరుస బియ్యంతో నిండిపోతుంది. నన్ను గురించి విచారం నాకేమీ లేదు. నీ పెళ్లిని గురించిన విచారమేవిచారం. పాపం! యమ్. ఎ. దాకా చదివావు – వయస్సు, మిగిలిపోతోంది. నీకు తగిన వరుడు యెల్లా దొరుకుతాడా అనేదే ఆలోచన."

"డబ్బేమయినా నిల్వవుందా? అప్పుచేశావా?"

"ఏముంది, మృత్తిక! ఏమీలేదు. అంతా అప్పే!"

"ఎంత వడ్డీకి తెచ్చావు?"

"ఏడాదిలోపుగా యిస్తే వాళ్లకు నెల ఒక్కంటికి నూటికి రూపాయ వడ్డీ. ఇవ్వలేకపోతే నెలకు మూడురూపాయల వడ్డీ చొప్పున. అసలు ఆ వూళ్లో ఉన్నది మూడురూపాయల వడ్డీయే. నామీద అభిమానంకొద్దీ ఒక్క ఏడాదికి ఆ ఏర్పాటు చేశారు."

"ఈ వడ్డీతో అసలు రెట్టింపు యెన్నాళ్ల కవుతుంది?"

"ఆ లెక్కకట్టడం ఏమీ కష్టమైన పని కాదు, ప్రయోజనం వుంటే"

"ఆ ఋణాన్ని యెల్లా తీర్చగలవు?"

"పొలం అమ్మి."

"ఎప్పుడు?"

"కొద్దిరోజులు ఊపిరి తీసుకుని."

"పొలం కొనేవాళ్లున్నారా?"

"అలవసులవలుగా కొనేవాళ్ళు యెప్పుడూ వుంటారు."

"ఆగితే ధర పెరుగుతుందా?"

"ట్రంకురోడ్డుమీదిది కనుక, కొంతకాలం ఆగితే ధర పెరుగుతుందనే విశ్వాసం వుంది."

సరోజిని లేచి తన చెక్కుపుస్తకం తీసింది.

"బావా! యీ చెక్కు తీసుకో! ముందు ఆ బాకీ తీర్చివేయి. నాకు బాంకు వడ్డీ యిస్తే చాలు! కాని తీర్చిన నోటు మాత్రం నాకు చూపించు" అని చెక్కు వ్రాసియిచ్చింది.

"నీది జాలిగుండె సరోజినీ! సురేఖకు ఉపకారం చేశావు నాకు చేస్తున్నావు" అన్నాడు.

"బావా! ఒకళ్లకు ఒకళ్లు సహాయపడకపోతే యెల్లా? మీ అమ్మకు నీవొక్కడవు. మా అమ్మకు నేనొక్కర్తెను. నీకుగాని, నాకుగాని, మారు, తోడు యెవ్వరూ లేరు. రెక్కసాయమే అయినా, నువ్వు నాకు చేస్తూనేవున్నావు. అదికూడా సామాన్య మయినది కాదు. ఆమాత్రం సాయం నాకు చేసేవాళ్లు నువ్వు తప్ప యెవ్వరూ లేరు.

నేను ఆడదాన్ని. నావల్ల నీకు పూచికపుల్ల సహాయం లేదు. ఎప్పుడయినా నీకు ఒక పూట అన్నం వండిపెట్టగలనేమో! అందుచేత ఈ సాయం చేయదలచుకున్నాను.

నేనెల్లాగూ అన్నం వండుకోవాలి. నువ్వు యిప్పుడు ఇంటికి వెళ్లి చెయ్యి కాల్చుకోనక్కరలేదు. సమయానికి వచ్చావు. భోజనం చేసివెళ్లు" అన్నది సరోజిని.

"సరే" అని తల ఊపాడు సూర్యం.

నిశ్శబ్దంగా భోజనం చేసి వెంటనే వెళ్లిపోయాడు. మరురోజున తాను తీర్చిన నోటుతో, తాను సరోజిని పేర వ్రాసిన ప్రామిసరీ నోటును జతచేసి సరోజినికి తెచ్చియిచ్చాడు.

జరిగిన కథ-10: కొడుకు సూర్యానికి సరోజినిని యిచ్చి పెళ్లి చేయమని అన్న శేషయ్యని అడుగుతుంది చింపమ్మ. ఆస్తి, చదువు లేని సూర్యానికి సరోజినిని యివ్వటానికి ఒప్పుకోడు శేషయ్య. ఉన్న ఆస్తి సరోజిని చదువుకి కరిగిపోగా గత్యంతరం లేక హైస్కూల్లో టీచరుగా చేర్పిస్తాడు శేషయ్య. సూర్యం మంచి పురోహితుడుగా పేరు సంపాదించుకుంటాడు. ప్రయివేటుగా ఎం. ఎ. పూర్తిచేస్తుంది సరోజిని. తను తన భర్తకు ఎలా దూరమయ్యిందీ సరోజినికి చెప్తుంది తోటి టీచరు సురేఖ. సురేఖ తండ్రి మరణిస్తాడు. సురేఖపట్ల పెడసరంగా వుంటుంది వదిన గంగమ్మ. అన్న ఇంటినుండి వెళ్లిపోయి వేరే వుంటుంది సురేఖ. తండ్రి పోయినతర్వాత ఒంటరితనంతో బాధపడుతుంటుంది సరోజ. సరోజ ప్రోద్బలంమీద వెళ్లిన సూర్యం సురేఖ భర్త రెండో భార్య పోవటంతో ఆమెని స్వీకరించటానికి విముఖతగా లేడని తెలుసుకువస్తాడు. చింపమ్మ మరణిస్తుంది. సూర్యం ఉత్తరానికి సమాధానంగా సురేఖ భర్త రామబ్రహ్మం వస్తానన్న వేళకి సురేఖను ఇంట్లో వంటరిగా వుంచి బయటకు వెళ్తుంది సరోజిని సూర్యం సలహాపై. సూర్యం వూహించినట్లే, సురేఖ రామబ్రహ్మంల మధ్య పొత్తు కుదురుతుంది.

"బావా! నిన్ను నోటు వ్రాసియిమ్మని అడిగానా ?"

"బాంకు వడ్డీ యిమ్మన్నావుకదా! వడ్డీ అన్నప్పుడు అసలు వుంటుందికదా! అది బాకీయే కదా! చేబదులు కాని సొమ్ముకు నోటు వ్రాయడం మంచిదికదా! అందులో అంత సొమ్ము నోటు లేకుండా వుండడం మంచిది కాదుకదా! రేపు నాకు దుర్బుద్ధి పుట్టవచ్చు, లేదా హఠాత్తుగా చావ వచ్చు!"

"బావా!" అని అరిచింది సరోజిని. చెవులు మూసుకుంది.

"ఇంత పెద్ద ఉపకారం నువ్వు చేసినప్పుడు నోటయినా వ్రాసి యివ్వడం ధర్మం కదా!"

"బావా! ఆ నోటు సంగతి యిక వదలివేయి. అశ్లీలాలు మాట్లాడడం కొంతమందికి అలవాటు. సాహచర్య దోషం చాలా చెడ్డది."

సూర్యం మాట్లాడలేదు.

"బావా!" అంది నెమ్మదిగా.

"చెప్పు! సరోజినీ!"

"బావా! నా దగ్గర వున్న డబ్బెంతో, ఏదో పెళ్లి సంబంధాల సందర్భంలో అత్తయ్యతో చెప్పాను. నీకు చెప్పేవుంటుంది నాకు శక్తి వుండి నీకు అప్పు యివ్వడంలేదు. నాకు ఉత్తరోత్తరా సొమ్ము ఎంత అవసరమో నీకు తెలుసు.

నేనీ సొమ్ము ఎందుకు అడ్డం వేశానంటే, నువ్వు సంపాదించి, కూడబెట్టుకొని, బాకీ తీర్చి, నీ పిత్రీయమైన కొంపను నిలబెట్టుకొని, ఒక యింటివాడ వవుతావని.

నీ వడ్డీకి కూడా నేనాశపడి యివ్వలేదు. అసలు నా సొమ్ము ఎప్పుడూ ఎవ్వరికీ వడ్డీల కివ్వ లేదు. యివ్వను."

"నీ హృదయం మంచిది సరోజినీ! నిన్ను భగవంతుడు చల్లగా చూస్తాడు."

"బావా! సంవత్సరీముఖాలకు డబ్బిస్తున్నాను. తీసుకొని ఖర్చుపెట్టి, లెక్క వ్రాసియివ్వు."

"అల్లాగే" అని సూర్యం వెళ్లిపోయాడు.

సరోజిని తండ్రిని స్మరించుకుంటూ పడు కుంది. ఇల్లా అనుకుంది :

"నాన్న పోయినయెడలలో అత్తయ్య వచ్చి ఆదుకొని ధైర్యం చెప్పింది. ఆ అత్తయ్య వెళ్లి పోయింది. బావ ఏదో సాయం చేస్తున్నాడు. నేను పెళ్లి చేసుకునేటంత ఆర్థికస్తోమతు కలదానిని కాకపోయినా, నాకు ఋణబాధ లేదు. అత్తయ్య మరణంతో బావ ఒంటరివాడు కావడమేకాకుండా, అతని ఆర్థికపరిస్థితికూడా తారుమారయింది. ఋణంలో దిగవలసివచ్చింది. పెళ్లి చేసుకోమని పోరి పోరి అత్తయ్య 'హరీ' అన్నది. ఇప్పుడతనిని పెళ్లి చేసుకోమని సలహా యిచ్చేవాళ్లుకూడా లేరు. ఇంటికి వెడితే, అలసివచ్చాడని వేడినీళ్లు తోడే ఆడ తోడులేదు. గుమ్మంలో ముగ్గుకూడా తానే వేసు కోవాలి."

శేషయ్య ఏడూరు తద్దినాలు సక్రమంగా వెళ్లిపోయినై. మరి రెండు నెలలకు చింపమ్మ సంవత్సరీముఖాలు కూడా సవ్యంగానే వెళ్లిపోయినై.

"బావా! ఏటి సూతకం వెళ్లిపోయింది నువ్వు పెళ్లి చేసుకోవచ్చు" అన్నది సరోజిని.

"నేను మగవాణ్ణి. నా పెళ్లి ఎల్లాగో అల్లా కాకపోదు. ముందు నీ పెళ్లి సంగతి చూడాలి" అన్నాడు సూర్యం.

28

"అమ్మయ్యో! అయిదురోజులు సెలవు పెడుతున్నావా ?" అన్నది సరోజిని.

"చదువుకో సెలవు చీటీ."

"ప్రదేశం నుండి బయటకు వెళ్లనుండ అభ్యనుజ్ఞకూడా మంజూరు చేయమని పెట్టావు. అత్తగారింటికా ?"

సురేఖ ముద్దు ముద్దుగా తల ఊపి కళ్లతో సిగ్గుపడింది. అది అచ్చంగా క్రొత్తగా కార్యమయిన ఆడపిల్లలు ప్రకటించే తీరులో ఉంది. ముగ్ధ లక్షణమా ? అనిపిస్తోంది. వయసు ప్రొద్దుమళ్లినా లేదా మళ్లడానికి సిద్ధమవుతున్నా, సురేఖలో చిన్నతనపు లక్షణాలు పోలేదనీ, అసలు సురేఖ మానసికంగా చిన్నదేననీ సరోజిని అనుకుంది.

"అక్కా! కొందరు వయస్సులో చిన్నవారైనా, ఆరిందా లక్షణాలు చూపుతూవుంటారు. నువ్వు కాస్త పెద్దదానివయినా, చిన్నపిల్లల మోస్తరుగా ముద్దులు కుడుస్తున్నావు. నీ వయస్సు ప్రభావం నీ మనస్సుమీద లేదు. అసలు నీకు ఉద్యోగం అనే ప్రతిబంధకం వచ్చిపడిందికాని, లేకపోతే చక్కగా పరికిణీ కట్టుకొని వానా వానా వల్లప్ప లాడేదానివి!"

"ఇంకా ఆడేదాన్ని చిన్నప్పుడు. అరచేతిలో వేళ్లుపెట్టి గారె పెట్టి, అరిశలు పెట్టి, బూంది పెట్టి, మిఠాయి పెట్టి అత్తవారింటికి దారేదంటే ఇదీ ఇదీ ఇదీ అని చంకలదాకా పోనిచ్చి చక్కిలిగిలి



పెట్టేదాన్ని. అత్తవారింటికి వెళ్లే సరదా ఆట విప్పప్పుడే ఆడుకున్నా !'' అని ఇంకా ముద్దులు కుడిచింది.

''సంవత్సరానికి క్యాజువల్ లీవులు యెన్ని ఉంటే బాగుంటుంది ?''

''సంవత్సరమూ ఉంటే బాగుంటుంది !'' అని నవ్వింది సురేఖ.

''సంవత్సరానికి పంద్రెండురోజులే కదా ! క్యాజువల్ లీవులు. స్పెషల్ క్యాజువల్ లీవులు ఏడు ఉంటే వాటి వినియోగం లేదనుకో. అందులో అయిదు ఒక్కమారే ఖర్చుపెడుతున్నావా ?''

''ఏం చేస్తాం వాటిని వాడుకోకపోతే ! తరిగి కూరగా చేసుకుంటామా, పులుసులో వేసుకుంటామా ? ప్రతి సంవత్సరం నాకు అవి మురిగిపోయేవి జ్వరమయినా వచ్చేది కాదు, పెట్టడానికి !''

''ఇప్పుడు విరహజ్వరం వచ్చింది కనుక పెడుతున్నావ్. అంతేనా ?''

''చూడు. నా ఒళ్లు పట్టుకు చూడు. ఎంత వేడిగా ఉందో ! ప్రబంధాలలో నాయిక విరహం కవులు వర్ణిస్తూవుంటే, వాళ్ల కేమీ పనీ పాట లేక వ్రాశారనుకునేదానిని. ఇప్పుడు నాకసలు ఒళ్లే తెలియడంలేదు. స్కూలుకు వెళ్లినా, ఒక పాఠం చెప్పబోయి ఇంకొక పాఠం చెప్పి చివాట్లు తింటానేమో !''

''థర్మామీటరుతో కొలవమన్నావా ?''

''కొలిస్తే దాన్ని ఉడుకు అంటావు. విరహ జ్వరం అని నీకు నమ్మకం కలుగదు. నీకు నెప్పుడయినా వస్తేగా !''

''అయితే కలువకాడలూ, తామరతూడులూ, పద్మాలతో నిన్ను కప్పి, లేదా నీకు సెజ్జవేసి, శైత్యోపచారాలు చెయ్యమంటావా ?''

''అవి వెనకటిరోజుల్లో ! ఇప్పుడు ఎయిర్ కండిషన్డ్ రూమ్. కాని అదికూడా లాభంలేదుగా ! శైత్యోపచారాలవల్ల తగ్గుతుందా అని !''

''నిన్నకాక మొన్నకదా ! ఆయన వచ్చివెళ్లింది– ఆయన దగ్గరకు వెళ్లిరావడానికి ఇన్ని సెలవులు ఖర్చా ?''

సురేఖ వెక్కిరించింది.

''నిన్నకాక మొన్నట ! అప్పుడే ఎన్నిరోజు లయిందో ! లెక్కలుకూడా రావు యం. ఎ. వి. ఖర్చంటావేమిటి ? అంతా ఖర్చే. వెళ్లడానికి ఖర్చు. రావడానికి ఖర్చు. అక్కడుంటే ఖర్చు. సెలవలు పెట్టినవి ఖర్చు. పెట్టబోయేవి ఖర్చు. ఖర్చన్న ఖర్చా ? అసలు బ్రదుకే ఖర్చు !''

''ఒక మాట నేనంటే, రెచ్చి, రెచ్చి, రెట్టించి రెట్టించి మాట్లాడుతున్నావు. నీకేమయినా పిచ్చి యెక్కిందా ?''

''పిచ్చి ! పిచ్చి యెక్కింది. ఏమి పిచ్చో తెలుసునా ! మొగుడికోసం పిచ్చి ! యెక్కింది. బాగా యెక్కింది ! అందుకనేగా ప్రయాణం ! అత్తవారింటికి వెడితేకాని, జ్వరమూ తగ్గదు. పిచ్చీ తగ్గదు'' సరోజిని నవ్వుతూ సురేఖవంక చూస్తోంది.

''చెల్లీ ! ఈ పిచ్చి నీకుకూడా ఎక్కితే ఎంత బాగుండును ! త్వరగా ఎక్కితే బాగుండును ! కాని పెళ్లి అయినతర్వాత ఎక్కాలిసుమా ! ఏదీ పెళ్లే కాలేదాయె !''

సరోజినికి మాట మార్చాలని అనిపించింది.

''బావగారు కొద్ది రోజులలో వస్తానని చెప్పి వెళ్లారన్నావుగా ! అప్పుడే అంత తొందరపడడం దేనికి ?''

''దేనికి ?'' అని చివరి మాట పుచ్చుకుని వెక్కిరించింది.

''అన్నారని అనలేదా ?''

''అన్నాను. అన్నారు కనుక అన్నాను. అని ఎన్నాళ్లయింది. ఒకటి, రెండు, మూడు రోజుల హద్దు దాటిపోయింది. ఏదీ, రాలేదుగా !''

''ఏమయినా అవసరమయిన పనులున్నయ్యేమో !''

''ఏమో !'' అని రెండు చేతులూ లదోలా త్రిప్పింది.

''అక్కా ! కొద్ది రోజులంటే మూడు రోజులని ఎందుకు అర్థం చేసుకున్నావ్ ?''

''మొగుడూ పెళ్లాల మధ్య కొద్ది రోజులంటే ముచ్చటగా మూడనే అర్థం. పెళ్లికాని పసిపిల్లవు నీకేం తెలుస్తుంది.''

సరోజిని నవ్వింది.

''అసలు శృంగార ఘట్టాల్లో యిప్పుడే వస్తాను అని నాయకుడన్నాడనుకో ! ఎంతసేపని అర్థం ?''

''నాకేం తెలుస్తుంది – పెళ్లి కానిదానికి ?''

సురేఖ నవ్వింది.

''నా మాట నాకే అప్పచెబుతున్నావని తెలుసు కాని, పాపం ! నిజంగా నీకు తెలియదు కనుక చెబుతున్నా, విను. ఇప్పుడే – అంటే, రాజకుమారి కపోలాలమీద రాజకుమారుడు మకరికా పత్రాలను రచించాడనుకో ! అవి తడి ఆరేలోగా అని అర్థం.''

''మనలాంటివాళ్లకు ?''

''పిల్లలు ఆడుకుంటూ అనుకుంటారే, ఉమ్మి వేసి ఆరేలోగా రావాలని. అంతసేపులో అని అర్థం.''

''కనుక కొద్దిరోజులంటే, దాంపత్య భాషలో మూడు రోజులు కనుక, ఆ మూడు రోజులలో మీ శ్రీవారు రాలేదు కనుక, బయలుదేరుతున్నావన్న మాట !''

''అమ్మయ్య ! ఎంత బాగా చెప్పావు ! యిప్పుడు నీకు బోధపడినట్లు. నువ్వు మంచి టీచరువు.'' అని సురేఖ సరోజినిని ముద్దు పెట్టుకుంది.

''అక్కా ! నేను సరోజినిని. బావగారిని కాదు !''


''తెలుసు !''

''ఏమి తెలుసు ? నీకు ఒళ్లే తెలియడంలేదు. ఇంత వలపు వున్నదానివి యిన్నేళ్లు ఎల్లా ఎడంగా వున్నావు ?''

''మనసంతా అక్కడా ! కట్టె యిక్కడా ! సరోజినీ ! నువ్వు బెదరిపోయి, నిజంగా పిచ్చెక్కిందని, అల్లరి చేస్తావేమోనని చూస్తున్నాను కాని, నాకు బిగ్గరగా ఏడవాలని వుంది.''

''ఏడుస్తావా ?'' అంది ఆశ్చర్యంగా.

అంగారకునిపై విహారం



అమెరికా అంగారకునిపైకి పోయినేడాది జులై, సెప్టెంబర్‌లలో వైకింగ్–వ్యోమనౌకలను దింపినట్లు మనకు తెలుసు ఆ ''నౌక''లు దిగిన చోటనే వున్నవి. కాని యీసారి 1981 లో అమెరికా పంపనున్న వైకింగ్ వ్యోమనౌక అంగారకునిపై దిగి అటూఇటూ విహారంకూడా చేయగలదని అంటున్నారు. అట్టి రోదసీ శకటం నమూనా యిది...



ఒక ప్రముఖ అమెరికన్ పత్రికచే ఈ సంవత్సర అత్యుత్తమ క్రీడా కారిణిగా గౌరవింపబడి ట్రాఫీని అందుకున్న ప్రపంచ అగ్రశ్రేణి టెన్నిస్ క్రీడా కారిణి క్రిస్ ఎవర్ట్. 23 సంవత్సరాల ఈ అవార్డు చరిత్రలో ఒకే మహిళ దీన్ని హస్తగతం చేసుకోడం ఇదే మొదటిసారి. గతంలో ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి బిల్లీ జీన్ కింగ్ మరొక ప్రఖ్యాత బాస్కెట్‌బాల్ కోచ్‌తో 1972 అవార్డుని పంచుకున్నది.

"ఏం, ఏడిస్తే! గోపికలు కృష్ణుడి కోసం ఏడవలా ? ఎందుకు ఆశ్చర్యం !"

సరోజిని మాట్లాడలేదు.

"సరోజినీ! ఏడవడం జంతు లక్షణం. జంతూనాం నరజన్మ దుర్లభం — అంటారు. కాబట్టి ఒక పక్షంలో మనుష్యులు కూడా జంతువుల క్రిందే లెక్క. ఒకానొక కాలంలో ఆడపశువు మగ పశువు కోసం ఏడుస్తుంది. అయితే మనుష్యులలో వివేకం వున్నది కనుక, ఆ ఏడుపు బయటకు ఏడవకుండా, మనస్సులోనే కుదించుకు కుదించుకు ఏడుస్తారు."

సరోజిని నిట్టూర్చింది.

"వెళ్ళు అక్కా ! నేను వద్దని ఆ పాతివ్త్యం ఎందుకు కట్టుకోవాలి ?"

"చెల్లీ ! మీ బావగారు మంచివారయినంత మాత్రాన గడుసరి కాదని అనుకోకు."

"గడుసరి పనులేమి చేశారు ?"

"ఆ పనులను గురించి కాదు నేను మాట్లాడేది. ఆదివారంనాడు, వెళ్ళారా ? ఆ రోజు కొట్లు లేవు కనుక బట్టలు కొనడం పడలేదు. ఆ విషయం తమందంలో ఎవరికీ ఆనాడు జ్ఞాపకం లేదు. మా అన్నయ్య బలవంతం చేస్తే ఇంటికి వచ్చినట్లుగా రావడం గడుసుతనం కాదూ ? ఇప్పటికీ మా రాజయ్యన్న అభిప్రాయం ఏమిటంటే, తానే నా సంసారం పాత్తు చేశానని. మాటవరసకయినా మీ బావగారు, మా అన్నకు లోగడ చరిత్ర చెప్పలేదు."

"ఎందుచేత ?"

మగదిక్కు

"ఎందుచేత, అని అడిగితే, ఆయన రమ్మంటే నేను వచ్చానన్న గౌరవం ఆయనకే దక్కని! సంతోషిస్తాడు ! అని అన్నారు. మా అన్నయ్యేమో తానే సంసారం పొత్తుపరచినట్లుగా భుజా లెగురవేస్తున్నాడు ఇంతకీ శ్రమంతా మీది !"

"అక్కా ! బావగారు జాగ్రత్తగానే వ్యవహరించివుంటారని నా ఉద్దేశం. ఇన్నాళ్ళూ భీష్మించుకు కూర్చొని తాను ఎవరో 'ఆకశపోకశ'గా వచ్చి చెబితే పరుగెత్తుకువచ్చి పెళ్ళాన్ని ఏలుకున్నాడనే మాట కాకుండా, ఆ గౌరవం మీ అన్నయ్యకే యిచ్చి, మీ అన్నయ్య దృష్టిలో తాను గౌరవం సంపాదించారు."

"ఇంతకీ గడుసువారంటావా ? కాదంటావా ? నాకు కావలసిన పాయింటు అదొక్కటే !"

"తెలివితక్కువ మనిషి కాదు. యోగ్యుడు. గడుసరికూడా !"

"నేను చెప్పేది గడుసరి అని, అందుకనే వెళ్ళి అక్కడ కూర్చున్నారు సీసలింగడల్లే. ఎందుకో తెలుసునా ? నన్ను పరీక్షించడానికి.

నేనిక్కడే వుండిపోతాను, మీరు వస్తూపోతూ వుండండి అనే ఉద్యోగినిగా ఉంటానా ? లేక ఆయన దగ్గరకు వెళ్ళవలసిన బాధ్యత గల గృహిణిగా వుంటానా ? అని పరీక్ష చేయాలని ఉద్దేశం. నేను లోగడ ఉద్యోగం మానేస్తానని చెప్పేసింది చాలదన్నమాట ! ఇది నా ఊహ మాత్రమే.

వారి సంగతి అల్లా వుంచు. సరోజినీ ! అత్తగారు పెద్దవారయిపోయారుకదా ! వారి విస్తట్లో నేను మడి కట్టుకొని అన్నం వడ్డిస్తే ఆ పెద్దప్రాణి ఎంతగానో సంతోషిస్తుంది. నా పిల్లవాణ్ణి నేనింతవరకు చూచినపాపాన పోలేదుకదా! వాడిచేత అమ్మా ! అని అనిపించుకోవద్దా ? ఆ పిలుపుకోసం ఎంతోకాలంనుండి ముఖం వాచి పోయాను, చెల్లీ !"

సరోజిని తృళ్ళిపడింది.

"నా పిల్లవాడి తల్లి, అంటే నా సవతి, ఎంతో మంచిదట ! మావారు చెప్పారు. నన్ను గురించి మావారితో ఎన్నోసార్లు ఇల్లా చెప్పిందిట !

"ఆ పిల్ల అంతట ఆ పిల్ల కాపురానికి రానని అనలేదుకదా! తండ్రి తప్పుకు దానికి శిక్ష ఎందుకు ? వెళ్ళి, రమ్మని అడగండి. వస్తానంటే తెచ్చుకోండి. ఈ యింట్లో ముందు విస్తరి దానిది, తర్వాత విస్తరి నాది" అని.

నన్ను చూద్దామని చాలా ఉబలాటపడేదిట ! అంత ఉత్తమ ఇల్లాలి కొడుకును, నా కొడుకుగా చూసుకోవద్దా ? సరోజినీ ! మనం ఇతరులపట్ల చూపించే కారుణ్యాన్నిబట్టి, ఆప్యాయతనుబట్టి, భగవంతుడు మనపట్ల ఎల్లా వుండాలో నిర్ణయించుకుంటాడు. అప్పుడు నా కడుపునకూడా ఒక కాయ కాస్తుంది."

సరోజిని కంటివెంట నీరు ధారకట్టింది.

"అక్కా ? నువ్వు వట్టి బేలవనీ, సామాన్యమైన విజ్ఞానమే నీకు ఉందనీ, ఇంతవరకూ అనుకుంటున్నాను. ఇంత వివేకం నీకుందని నాకు తెలియదు. నువ్వు అందరిపట్లా ఎంత మంచితనంతో యెందుకు వ్యవహరిస్తావో ఇప్పుడిప్పుడు అర్థమవుతోంది."

"సరోజినీ! నేను తేల్చుకోవలసిన విషయం ఒకటి వుంది."

"ఏమిటది ?"

"వివాహితకు భర్త సర్వానికీ నాథుడేకదా ! నా బాంకు పుస్తకం వారి చేతిలోపెట్టి మీరు ఉద్యోగం చేయమంటే చేస్తాను మానమంటే మానుతానని చెప్పేశాను. వారు ఔననికాని, కాదని కాని అనలేదు."

"అల్లాగా ?"

"అత్తగారి యెదుటే ఈ విషయం మళ్ళీ చెబితే వారికి నామీద దురభిప్రాయం కలగకుండా వుంటుంది. పురుషుడు చాలా విషయాలలో స్త్రీని అనుసరించే వదుస్తాడు. కాని, సరోజినీ ! ఒక్కటి మాత్రం అతడు సహించలేడు ఆడది తనను లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్నది అనేది. స్త్రీ తనపై అధికారం చూపించినా, ఆ విషయం ఇతరు లెత్తిపాడినా, పౌరుషం పెరిగి, స్త్రీని చిత్ర చిత్రంగా హింసించడానికి ప్రారంభిస్తాడు. మా అన్నయ్య వదినెను ఎందుకు కొట్టాడో ఇప్పుడర్థమవుతోంది.

ఉద్యోగమే చేయవలసివస్తే అది నాకే యిబ్బంది. ఇంట్లో చాకిరీ ప్లస్ బయట చాకిరీ. మావి వర్షాధారపు పొలాలు. అయివేజా ఆట్టేరాదు. పండినప్పుడు మాత్రం విరగపండుతుంది. కొడుకు చదువు కూడా కలిసివస్తుందనీ, నా ఉద్యోగపురాళ్ళు ఉపకరిస్తవనీ, వారు యిక్కడకే రావచ్చు. అప్పుడు

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

కె. ఆర్. సిహెచ్. — విజయవాడ

స్త్రీ మాట అనుసరించి నడుచుకోవడం అధమాధమం అంటారు పెద్దలు...

★ మరి ఆ ఆడదాన్ని కట్టుకోవడం అంతకంటే దారుణం అని చెప్పలేదా ఆ పెద్దలు ?!

పి. ఇ. ఆర్. — బీబీపేట

మేడమ్ 'పెళ్లాన్ని హింసించకండి' 'ఇక సాగదీ చాకిరీ' 'మా కాలం రాకమానదు' మొదలైన టైటిల్స్‌తో రచనలు చేసి, లేక చేయించి మీ స్త్రీ జాతిని అగౌరవపరిచే మూర్ఖుల కళ్లు తెరిపించండి.

★ టైటిల్స్ ఆలోచించకల్గిన మీరే ఆ పనికి సమర్థులని నా నమ్మకం !

డి. ఎల్. ఆర్. — హైదరాబాదు

మీరు యిచ్చే జవాబులు ఏవో చిన్నపిల్లలు ఉక్రోషంతో ఇచ్చేవిగా వుంటాయిగాని విజ్ఞానప్రదంగానూ హుందాగానూ వుండవు...

★ ఎలా వుంటాయి చుట్టూ సంఘానికి మయోపియావచ్చి దృష్టి ఆననప్పుడు! పచ్చకామెర్లవాడిలా అంతా పచ్చగా వుందని అనుకుంటున్నప్పుడు విజ్ఞానం బోధించడంకంటే ముందు దృష్టి మళ్లించాలి. హుందాతనం, డాంబికంకాదు కావలసినది. కీలెరిగి వాతవెయ్యడం రావాలి !

ఎస్. వి. కె. ఆర్ — అమలాపురం

మీ 'లవంగి' ఎవరేనా సిన్మా తీస్తే లైలా మజ్ను అంత ప్రేమ కథ అవుతుందే...

★ అలాగా ?!

యు. పి. ఆర్. — తిరుపతి

మీ జవాబులు చదువుతున్నకొద్దీ 'అలర్జీ' వస్తూంది...

★ అలర్జీకి ఒక్కటే మందు: దేనివల్ల అది వస్తోందో దాన్ని 'ఎవాయిడ్' చేయడం !

వి. ఎస్. పి. — పెదపెంకి

పాఠకుల ప్రశ్నలకు మీరెందుకు ఆలస్యంగా జవాబు లిస్తున్నారు ?

★ వరసగా (చింపేసినవి చింపేయగా !) యిస్తూ రాడానికీమాత్రం టైముపట్టక తప్పదు.

ఆడవారికి సమానహక్కులు కావాలంటారు. మరి మగవారు మాటాడితే యెందుకు భయపడతారు ?

★ పరిచయస్తులుకాని మగవారి మాటలకు అర్థాలు వేరుగా వుంటాయి ! అందువల్ల కాస్త జంకుతారు.

లత — కడప

కొంతమంది మగవారు తమ గుట్టు బయటపడిపోతుందన్న ఉడుకుమోత్తనంతో పిచ్చి పిచ్చిగా రాస్తూంటారు. అవన్నీ మీరు పట్టించుకోకండి...

★ ఎలా పట్టించుకోకుండా వుండడం ?! వాళ్లే అధిక సంఖ్యాకులైనప్పుడు — వారికే జవాబు చెప్పక తప్పదు. మనది ప్రజాస్వామ్యంకదా ? అనడానికీ పడడానికీ — అవకాశం వుండాలి.

జి. వి. ఆర్. — బెంగుళూరు

నలుగురికీ దగ్గిరవాలంటే ఏం చెయ్యాలి ?

★ ప్రసిద్ధమైన టూత్‌పేస్టు కాదు — దగ్గిరదారి — ప్రకటనలు చూసి మోసపోకండి ! సహజంగా మంచితనం యెక్కువవుంటే మన కిష్టంలేనివాళ్లకూడా ఎందరో దగ్గిర అవుతాయి.

సి. హెచ్. పి. — అమరావతి

భర్తను అర్థంచేసుకోని భార్యలవల్ల కొంతమంది నాలాంటివాళ్ళు ఆత్మహత్యలు చేసుకొంటారు. వారి కాపురం చక్కబడాలంటే మీరిచ్చే సలహా ?

★ కాపురం — చేసేది యిద్దరు. ఇద్దరిలో ఏ ఒకరు ఎవరిని అర్థంచేసుకోలేకపోయినా — ఆ సంసారం నరకప్రాయమే. భార్యలు భర్తలని అర్థం చేసుకోగానే సరిపోదు. భర్తలు భార్యలనీ అర్థం చేసుకోవాలి. ఎన్నాళ్లు స్త్రీ లొక్కరే సర్దుకుపోగలరు ? సర్దుకుపోలేక, కుటుంబాన్ని వదిలిపోలేక — ఎంతమంది స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోడంలేదు ?

బి. హెచ్. యు. — పెనుకొండ

మీ కలం నుండి వెలువడిన కరుణామయి గాథ 'కరుణ కథ' చదవడం జరిగింది. కేవల ఉన్నతంగా వుండడమేకాదు. ఆలోచింపచేసేదిగ వుంది.

★ థ్యాంక్స్. అందులో కరుణ పాత్ర నా కిష్టమైన స్త్రీమూర్తి చిత్రణ.

జగదీష్ — కర్నూలు

మగవాడు ఎన్ని పెళ్లిళ్లు చేసుకొన్నా యీ లోకం ఏమీ అనదు ... అదే ఆడది...

★ లోకం గుడ్డిది. ఊరుకోవచ్చు. కాని చట్టానికి ఒళ్ళంతా కళ్లే. రెండో పెళ్లే యిప్పుడు శిక్షార్హం !

ఎ. ఎన్; ఎం. ఎస్. ఆర్. — నిడదవోలు

పెళ్లి చేసుకున్న స్త్రీని చచ్చినట్టు భరించాలి. ప్రేమించిన స్త్రీని యిష్టంవచ్చినట్టు వదిలెయ్యవచ్చు. ఏమంటారు ?

★ అందుకేనా ప్రేమించడంలో చూపే చొరవ పెళ్లికి చూపరు — అనుకుంటాను.

జె. ఆర్. టి. ఎస్. — వి. ఎస్. ఎస్. పురం

పుణ్యంకొద్దీ పురుషుడు దానముకొద్ది బిడ్డలు అన్న మాట మీలో నిరూపణ లేదు...ప్రేమనగర్‌లో నాగేశ్వరరావు, కీలుబొమ్మల్లో జగ్గయ్య లాంటి పాత్రలు మీకు అర్థం అయివుంటే మగవాడి విలువ ఏమిటో అర్థం అయ్యేది.

★ చంపారు: మనుషులుండగా పాత్రలనెందుకు అర్థం చేసుకోవడం ? యింతకీ ప్రేమనగర్‌లో నాగేశ్వరరావు చేసిన పుణ్యం ఏమిటి? ఇచ్చిన దానం ఏమిటి ?! చూడు చిట్టితల్లీ, జీవితం చూస్తూ బ్రతుకుతూకూడా యీలాంటి వూహాలోకాల్లో త్రిశంకుల్లా వూగులాడబట్టే సగటు ఆడపిల్ల ఆంధ్రలో అలావుంటుంది ! నిజ జీవితాలలో వాణిశ్రీలు, నాగేశ్వరరావులు మామూలు సాదా సీదా మనుషులు ! వారి ''వేషాలు'' చూసి — మీరే భ్రమల్లోపడి యిలా అయిపోతున్నారు అదే బాధగా వుంది నాకు.

ఒళ్లు అరిగిపోతుంది. కాని లావణ్యం తగ్గదు. వారు దగ్గర వుంటే నాకు ఏనుగంత బలం.

నేను పల్లెటూరు వెళ్లిపోతే, నేను ఉద్యోగినిని కాదు. గృహిణిని, భర్త పొలేళ్లా వ్యవసాయం చూసుకుపోతూవుంటే, హాయిగా ఇంట్లో కావలసినవన్నీ చేసుకు తినవచ్చు భర్తకు పెట్టవచ్చు. ట్రాన్సిస్టర్ రేడియో పెట్టుకొని సంగీతం వింటూ నిద్రపోవచ్చు.''

''అల్లా అయితే బాటరీ అయిపోతుంది.''

''కానిస్తూనా ఏమిటి ? నిద్ర వచ్చే సమయం నాకు తెలుస్తుందిలే! దాని నెత్తిమీద ఒక చిట్టిమొట్టికాయవేస్తే, అదే నోరు మూసుకుంటుంది.''

''సురేఖా ! నా ప్రక్కనే వుంటూ, నాకంటే తక్కువ చదువు చదివి ఎక్కువ తెలివికలదానవు ఎప్పుడయ్యావు ?''

''నేను క్రొత్తవేం చెప్పలేదు చెల్లీ ! ఇది మన దేశంలో బాగుపడాలనుకున్నవాళ్లు నడిచే మార్గమే. దీనికి భిన్నంగా పోతే ఆశ్చర్యపడాలి కాని దీనికి ఆశ్చర్య పడనక్కరలేదు. పతి డ్యూటీ! సతి ధర్మం ! డ్యూటీ ఈజ్ గాడ్ !''

''మై గాడ్ !'' ఆంగ్ల సూక్తులు కూడా చెబుతున్నావే ?''

''మా బావగారిని చూపించిన దగ్గరనుండీ, నాలో తెలివితేటలు పెరిగాయేమో నాకేం తెలుసు ? పెళ్లి చేసుకుని సంసారం చేస్తుంటే, ఆడదాని తెలివితేటలు పెరుగుతై. లేకపోతే గిడసబారిపోతాయి, యౌవనం మోస్తరుగా! నువ్వుకూడా పెళ్లి చేసుకు చూడు ! మీ బావగారు నిన్నుగురించి ఏమన్నారో తెలుసునా ?''

''నాకెందుకులే ! నీకేమయినా కష్టం కలుగవచ్చు. పైగా నాకు ఉపకారం చేసినదానవాయె!''

''చెప్పవా, అక్కా !'' అని సరోజిని, సురేఖ గడ్డం పుచ్చుకు బ్రతిమాలింది.

''నువ్వేమీ అనుకోనంటే చెబుతాను !''

''అనుకోను.''

''వీలయితే మఱచిపోతావా ?''

''అల్లాగే !''

''ఆరోజున మీరిద్దరూ దేవాలయానికి కాబోలు వెళ్లారా ?''

''అవునూ.''

''మా యిద్దరి హృదయాలూ కలిసిన తర్వాత బహుశః దేవతా సాన్నిధ్యం నుండి మీరు వచ్చి వుంటారు.''

''వస్తే !''

''మిమ్మల్నిద్దరినీ చూసి మావారు భార్యాభర్తలని అనుకున్నారట ! ఎందుకు అల్లా అనుకున్నారో వారికే తెలియదట ! తర్వాత జ్ఞాపకం వచ్చిందిట నువ్వు మూర్యానికి మేనమామకూతురవనే విషయం, ఉత్తరంలోకూడా వ్రాశారని ''

సరోజిని అలా చూస్తూ వుండిపోయింది.


'అయితే మేనమామకూతురా, భార్యా

(34 వ పేజీ చూడండి)

విజయవాడలో తెనుగు సినిమా "విజయం"

ఈమధ్య బెజవాడ మొత్తం సినిమా పిడిదిలాగ సినిమా అవుట్‌డోర్ స్టూడియో లాగ తయారైంది.

— "నేను మళ్ళీ నటించవలసి వుంటుంది" —



చాలా సినిమాలు విజయవాడ పరిసరాల్లో పల్లెటూళ్ళల్లో! కృష్ణాతీరంలో సినిమా వాళ్ళు చకచకా లాగించేస్తున్నారు.

ఆ వూరువాళ్ళ సహకారం వుంటుంది. పెట్టుబడి పెట్టే పంపిణీదారుల సాయం, వాకిలి వుంటాయి. తెనుగు సినిమాకి 'బంగారు వాకిలి' అయిన విజయవాడ నగరపు సుఖప్రదమైన హోటేళ్ళుంటాయి. అడపా తడపా హుషారునిచ్చే ప్రేక్షక సముదాయాలు; "డైలీ ప్రెస్" కూడా వుంటాయి — అంచేత సినిమా స్టూడియోకి క్రమేపీ దూరమై బెజవాడకి దగ్గరైపోతోంది...

ఆమధ్య ఒక బెంగాలీ సినిమామీద తెగ మెచ్చుకుంటూ రాస్తే మనవాళ్ళు కొంచెం భ్రుకుటులు ముడివేశారు. అందులోనూ నేను డైరెక్టర్ మజుందార్‌ని ఎంతో ప్రశంసించానన్నది చర్చనీయాంశమైపోయింది — మనవాళ్ళు ప్రయోగాత్మక చిత్రాలు ఏల తీయరాదు? అన్న ప్రశ్న యీ చర్చకు ఎదురు వేయవచ్చును మనం.

కాని మనవాళ్ళల్లో మాత్రం ప్రయోగాత్మక చిత్రాలు తీయగలవాళ్ళు లేరా? అంటే వున్నారు — నాకు దాసరి, బాపు — అనే పేర్లు యిలాంటి సందర్భంలోనే జ్ఞాపకాని కొస్తూంటాయి.

మనవాళ్ళు "ఎక్స్‌పెరిమింట్"ని "కమర్షియల్" ఏంగిల్‌ని జోడించి చూడాలనుకుంటారు— 'ఇన్‌హెబిషన్స్' వొదిలేయాలి— కాని సినిమారంగంలో వున్న తతిమ్మా వర్గాలంతా వొప్పుకుంటే తప్ప డైరెక్టర్‌కి "కాంప్రమైజు" కాక తప్పదు.

లేకపోతే బాపూ, దాసరిగారలు మనకో పేరు తెచ్చే అవుట్ అండ్ అవుట్ నాన్ కమ్మర్షియల్ తీయగలరు.

ఈ యిద్దరికీ కథను "శిల్ప" దృష్టితో ఎనలైజ్ చేసే శక్తి పుష్కలంగా వుంది. ఎప్పుడో ఒకరోజున వాళ్ళు సినిమా హంగులన్నింటినీ త్రోసేసి 'కామిరా' పట్టుకుని సంఘంలోని పాత్రలవెంట పడి వాటిని సెల్యులాయిడ్‌మీదకి ఎక్కించే కృషి చేయకపోరు. చేసే అవకాశాలున్నాయనే ఆశిద్దాం.



దిల్‌దార్ 'శీతల్'..."ఇష్..."అయిస్ క్రీమ్ తింటోంది ... చూడకండి లా వెక్కిపోగలదు..."

దాసరి మళ్ళీ 'రంగు' పూసుకోవచ్చును

దాసరిగారిని మధ్య కన్యదాష్ కుమారి షూటింగ్ షెడ్యూలు అయ్యాక పూర్ణా వాళ్ళూ, జయా సరిగమా కంపెనీవారూ చేసిన డిన్నర్ పార్టీలో చూశాను.

"కన్యా డాష్ కుమారి" బెజవాడలో యిన్‌డోర్ షూటింగ్ పూర్తి చేసింది. స్వర్గం నరకంలో ఒక హోటలు ఫ్లోర్ మీద




"సావాసగాళ్ళు..." నవయుగ ప్రభాస్‌కి అటూ యిటూ కృష్ణ, జితేంద్ర.. యీ చివర కాట్రగడ్డ నరసయ్య, నిర్మాత రామానాయుడు

సాగర చిత్ర

స్నేహం

ఆర్వోకలర్

సృష్టిలో
తీయనిది
స్నేహమేనోయీ!



దర్శకుడు బాపు
నిర్మాత C.H సీతారామరాజు
మాటలు ఎమ్వీయల్
కెమెరా ఇషాన్ ఆర్య
సంగీతం K.V. మహదేవన్
కూర్పు మందపాటి రామచంద్రయ్య

కష్టాలే కలకాలం
కాపురముంటాయి
సౌఖ్యాలు చుట్టాలై
వస్తూ పోతుంటాయి!

Nandi విజయా రిలీజ్ VIJAYA



'ఇదెక్కడి న్యాయం'లో ఒక దృశ్యం

టారు – మరో "ఫైన్ ఫినిష్" ఇస్తాడన్న మాట! దాసరిగారి కున్న అడ్వాంటేజ్ ఒక్కటేమిటీ అంటే అతనే రచయిత – పాత్రను దానికి ప్రాణంపోసే డైలాగులను కూడా తయారు చేసుకుంటాడు. 'కన్యా-కుమారి' నిర్మాతలు 'కాశీ' మరియు నారాయణరావులు యిద్దరూ బెజవాడవాళ్ళే.

హిందీలో సోగ్గాడు తెనుగు సావాసగాళ్లు

'రిచ్' ప్రొడ్యూసర్‌లలో రామానాయుడు గారొకరు. తెనుగు సావాసగాళ్ళను రిలీజ్‌చేసి, హిందీ 'సోగ్గాడ్ని' షూట్‌చేస్తూ మమతా కాన్ఫరెన్స్ హాల్లో చిన్న పార్టీ – చిన్న చిన్న ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు నవయుగవారు.

సావాసగాళ్ళ కథా రచయిత బాలమురుగన్ గారు మాత్రం గొప్ప స్పీడుగా "టామిల్ టాక్" చేశారు.

ఆ రోజు హాస్యనటుడు జగదీప్ అన్నట్లు "ఎవరి 'నాలిక' వాళ్ళు [మా] వినిపించారు" అంటే ఎవరి భాషలో వాళ్ళు మాట్లాడారు

తీసినట్లే యిందులో దాసరి మరో హోటలులో ఆరో అంతస్తులో కట్టిన ఎయిర్ కండిషన్డ్ కాన్ఫరెన్స్ హోటల్‌లో షూటింగ్ చేశారు.

బాలసుబ్రహ్మణ్యం యీ సినిమాకి మొట్టమొదటిసారి మ్యూజిక్ డైరక్టర్... ఇంత తొందరగా పైకివచ్చి ఇంత పాపులర్ అయిన గాయకులు దేశంలోనే అరుదు – అందుకనే సంగీత దర్శకత్వంలో కూడా సుబ్రహ్మణ్యంగారు 'జనాల్ని' ఆనందింప జేస్తాడేమో ననిపించింది.

ప్రత్యక్ష రామాయణం [యీ సినిమాలో 9 నిమిషాల పాట] వినిపిస్తూ దాసరిగారు విందుకు ముందు – విందు ఏర్పాట్లు అయ్యేదాకా—కాస్త వీనులవిందు చేయడంతో—కాస్సేపు కబుర్లు చెప్పుకోటం తటస్థపడ్డది.

'స్వర్గంనరకం' హిందీలో తీయడం విజయావాళ్లు దాసరిగారితోనే చేస్తున్నారు. దాని పేపర్ వర్క్ షూటింగ్ స్క్రిప్టు వగైరాలు చేస్తూన్న దాసరి కన్యా—కుమారి షూటింగ్‌ను పూర్తిచేసి మే నెలకి పంపిణీ దారుల కిచ్చేస్తామన్నారు.

'కన్యా – కుమారి'లో శ్రీవిద్యకి మళ్ళీ జటిలమైన యంగ్ బ్యూటిఫుల్ విడో పాత్ర వుంది – దీనిలో జైమాలిని (అదే జ్యోతిలక్ష్మి చెల్లి) హీరోయిన్. ఈ సినిమాలోనే ఓ గమ్మత్తైన పాత్ర వుంది – స్వర్గం – నరకంలో ఆచారి పాత్రలాగా ఇదో టిపికల్ పాత్రట!

దీనికి ఎవర్నీ దొరకకపోతే (దొరకలేదుట) మళ్ళీ దాసరిగారే మొహానికి రంగు పూసుం



హాస్యనటుడు "జగదిష్"కి మంచి "ఈజ్" (యిది సినిమా జార్గన్) వున్నది –

అన్నట్లు యీ సమావేశానికి "దిల్‌దార్" హీరో "జితేంద్రా" అధ్యక్షుడు. కాని కాట్రగడ్డ నరసయ్యగారు కండక్టు చేశాడు – జితేంద్ర సైలంట్‌గా వేసిన జోకు ఒకటి బాగుంది –

"జితేంద్రా" అని సభకి పరిచయం చేయబడ్డప్పుడు – మొహమాటంగా చప్పట్లు కొడుతున్న సదస్యులను మరికాస్త గట్టిగా చప్పట్లు కొట్టండి అంటూ సైగచేసి కోరడం –

సావాసగాళ్లు హీరో కృష్ణగారు యీ ఫంక్షన్‌లో మాట్లాడుతూ యీ "'సినిమా' బాగా పోతుందని" తను ముందే అనుకున్నట్లు చెప్పాడు–

కాని చాలా ఆశ్చర్యం కలిగించిన అయిటమ్ "సావాసగాళ్లు" డైరక్టు చేసిన బోయిన సుబ్బారావు. ఇంత "యంగ్ డైరెక్టర్"ని



'గీత సంగీత'లో ప్రభ, కృష్ణంరాజు

నేనిదే చూడటం మన ఫీల్డులో – నేననుకోలేదు యింత చిన్నవాడని.

జితేంద్రాకి తెరమీద ఎట్లా కనపడతాడో తెర వెలుపల కూడా అట్లా కనపడటం గొప్ప సరదాలాగుంది – అసలు "నార్త్ హీరోస్ అంతా అంతేగా... "ట్రైన్డ్" అన్నాడో అనుభవజ్ఞుడు – నేనీ మాటంటే.

కాఫీ కప్ అందుకోకుండా జితేంద్రా "షక్కర్‌కమ్" అన్నాడు. అంటే పంచదార తక్కువ అని.

"ఎందుకని?" అన్నాను నేను – "పొట్ట పెరగకుండా" అన్నట్లు పొట్ట లోపలికి అప్పళించి చూపించాడు–అంతేనాఅయిస్‌క్రీము కూడా "నైచాహియే" అన్నాడు. అంతా బాగుంది – కామిరా కాన్షస్‌గా సుర్మా కళ్ల డీప్‌లుక్‌తో వున్న జితేంద్రా అందరి దృష్టినీ ఆకర్షించాడుగాని – ఓ జోకు వేశాడు – తన ఉపన్యాసంలో. "మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ రామానాయుడు" అని–ఇలాంటి జోకులు "నార్త్"లో పేల్తాయి "సౌత్"లో ప్రేలవు. (అర్థమైందిగా! లేదా...?!)

కాని యీ దిల్‌దార్‌లో మంజుభార్గవి వేసిన వేషం వేస్తున్న శీతల్ నల్లని స్లీవ్‌లెస్ నెక్ టైట్ ఫ్రాక్ వేసుకుని అందర్నీ ఆకర్షించింది – "లావె"క్కిపోతానన్న భయం లేదుట – అయిస్‌క్రీమ్ కుణ్ణంగా తినేసింది. "నాజ్‌నీన్" లాగా కాల్‌షీట్ యిస్తేకాని నోరు విప్పను – నే చెప్పే డైలాగులకు రేటుంది అన్నట్లు నోరిప్పకుండా కూర్చోలేదు కూడా. నాలుగు మాటలు మాట్లాడింది.

రామానాయుడుగారు నవయుగా ప్రభాస్‌గా రిచ్చిన 'బుకే' అందుకొని – మూడు వారాలు చూసి సావాసగాళ్లు "బాగా పోతే" [అంటే లాభాలు చేసే దిక్కులో] దాన్ని హిందీలో జితేంద్రాని పెట్టి తీస్తానన్నాడు. తీస్తాడు కూడాను.

"జితేంద్రాని" తిరిగి తారాపథంలోకి తేవాలన్న కృషి చేస్తున్న యీ నిర్మాతకి ఆ నటుడు ఋణపడుంటాడు – ఔనా?

– సిరాజ్



'ఉత్తమురాలు'లో జయంతి...విజయలలిత



'జీవితంలో వసంతం'లో ప్రభ, చంద్రకళ

సినిమా విశేషాలు

బెజవాడలో హిందీ చిత్రం

ఒకనాటి రాత్రి విజయవాడ దుర్గగుడి, గాంధీ హిల్, చుట్టుపక్కల భవనాలు అన్నీ దీపాల కాంతులతో నిండిపోతున్నాయి! ఫిబ్రవరిలో దీపావళి వచ్చిందేమిటి? అనుకున్నారు కొందరు. మంత్రిగారు ఎవరో వచ్చారేమో అనుకొన్నారు. ఇంతకీ అవేమీ కాదుట! హోటల్ మమత రూఫ్‌మీద 'దిల్‌దార్' హిందీ చిత్రం పాట చిత్రీకరిస్తున్నారు అని తెలిసింది. పై అంతస్తులో ఆరుబయట ఫ్లడ్‌లైట్లు కోటి చంద్రుల్లా వెలుగుతున్నాయి! రేఖా, జితేంద్రా డ్యూయెట్ పాడుతున్నారు. అక్కడ నుంచొని వూరు చూస్తూవుంటే – 'విజయవాడ కాదు! బొంబాయి' అనిపిస్తోంది.



'ముత్యాల పల్లకి'లో

విజయవాడలో హొటల్స్ ఫుల్!

మనోరమ హోటల్‌లో రూములన్నీ సినీతారలతో, టెక్నీషియన్లతో బిజీగా కళకళలాడిపోతున్నాయి!

ఒక అంతస్థులో రామానాయుడుగారి 'దిల్‌దార్' హిందీ చిత్రం షూటింగ్‌కు వచ్చిన రేఖా, నజ్‌నీనా, జితేంద్ర మొదలయినవారు, మరో అంతస్తులో విజయనిర్మల, కృష్ణ–

మరో అంతస్తులో పద్మశ్రీ అక్కినేని, మంజుల, అంజలీదేవి మొదలయిన బంగారు బొమ్మల తారలు. మరో అంతస్తులో శ్రీ దాసరి నారాయణరావు, నరసింహరాజా, జయమాలిని మొదలయినవారు.



పండరీబాయి, రోజా

కన్య-కుమారి షూటింగ్ పూర్తి

హోటల్ మమత ఎయిర్ కండిషన్డ్ హాలులో కన్య—కుమారి పాట ఒకటి చిత్రీకరించారు. ఇందులో జయమాలిని, నరసింహరాజు పాల్గొన్నారు. నటరాజ్ హోటల్‌లో 'గోల్డ్‌స్పాట్ నైట్' సన్నివేశం చిత్రీకరించారు.

బెనగళ్ చిత్రం

శ్యాంబెనెగళ్‌ని యిప్పుడు చాలామంది తెలుగువాళ్ళకికూడా తెలుసు! ఆయన తీసిన చిత్రాలు తక్కువయినా అవి సంపాదించి పెట్టిన కీర్తి చాలా ఎక్కువ! ఆయన దర్శకత్వంలో తెలుగు, హిందీ భాషల్లో చేస్తున్న రవిరాజ్ ఇంటర్నేషనల్స్‌వారి చిత్రం తాలూకు షూటింగ్ విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో జరిగింది! వాణిశ్రీ కథానాయికగా నటిస్తున్న యీ చిత్రంలో కుమారి స్మితపాటిల్, అనంతనాగ్ కూడా వున్నారు. ప్రఖ్యాత దర్శకుడు, నటుడు గిరీష్‌కర్నాడ్ కథకు మాటలు, పాటలు తెలుగులో ఆరుద్ర రాశారు. హిందీ, తెలుగు చిత్రాలను తారకరామావారు విడుదల చేస్తారు.



సినిమా

పై వారమే
హిందీనటుడు
జితేంద్రతో
వీరాజీ ఇంటర్‌వ్యూ

నారాయణరావు ఫ్యూచర్

వికటకవి నారాయణరావు వికటకవిగానే గాక, కథానాయకుడుగాకూడా నిలబడగలడని ఋజువు చేసుకొనే మంచి రోజులు వచ్చాయి! యం. ఎస్. రెడ్డి 'ముత్యాల పల్లకి'లో హీరోగా నటించిన నారాయణరావుకు మంచి భవిష్యత్తు వుందని చిత్రం చూసిన సినిమా పెద్దలు అంటున్నారు.

దేవదాసూ - దర్శకత్వం

దేవదాసు నటించిన చిత్రాలు లెక్కకు తక్కువే అయినా నలుగురిలో 'మంచి నటుడు' అనే పేరు సంపాయించుకొన్నాడు. ఇప్పుడు 'మంచి దర్శకుడు' అనిపించుకోవాలనే ఆశయంతో కళాభారతి ఇంటర్నేషనల్ 'నిజం' (రాచకొండ విశ్వనాధశాస్త్రి రచన) చిత్రానికి దర్శకత్వం వహించడమేగాక — అతి తక్కువ రోజుల్లో సహజ వాతావరణంలో తియ్యాలని నిర్ణయించుకున్నాడు. నారాయణరావు, హేమచౌదరి నాయికా నాయకులుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం : రాఘవులు.

'మార్పు' చిత్రం

పీవులయ్యగా పేరుపొందిన పి. పుల్లయ్యను నటుడుగా మార్చి 'మార్పు' చిత్రం తీస్తున్న శ్రీ విశ్వేశ్వరరావు ఎన్నో అభ్యుదయ భావాలు గల వ్యక్తి! ఆయన నూతన చిత్రం 'మార్పు' షూటింగ్ ఫిబ్రవరి 16న హైద్రాబాద్‌లో ప్రారంభించబడింది. తీర్పు లాగే యిదికూడా ప్రయోజనాత్మక చిత్రమే అయినా — ఇది రంగులలో తీస్తున్నారు. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం చిన్ని చెల్లాయలు పాడిన పాట ప్రత్యేక ఆకర్షణ అని చెప్పాలి!

[కళ్యాణి]

మార్చి 1 నుంచి మా ఇద్దరి కథ

ఆదర్శ చిత్ర పతాకం క్రింద కె. రంజిత్ కుమార్, కె. గోపాలకృష్ణ నిర్మిస్తున్న వర్ణ చిత్రంలో నందమూరి ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు, ఆ చిత్రానికి నందమూరి రమేష్ దర్శకత్వం వహిస్తున్నట్టు పాఠకులకు



'ప్రేమలేఖలు'లో దీప.

యిదివరకే తెలిపాము. ఈ చిత్రం పేరు "మా ఇద్దరి కథ". "మా ఇద్దరి కథ" షూటింగ్ మార్చి 1 నుంచి 10 వరకూ రామకృష్ణ సినీ స్టుడియోస్‌లో జరుగుతుందని, ఫిబ్రవరిలో జరిపిన సాంగ్ రికార్డింగ్ ముహూర్తం రోజు చెప్పారు నిర్మాత ద్వయం.

నటరత్నకు జోడుగా మంజుల, నందమూరికి తోడుగా జయప్రద నటిస్తున్న ఈ చిత్రంలో సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య ప్రధాన భూమికలను పోషిస్తున్నారు. గోపి మాటలు, చక్రవర్తి సంగీతం, వి. యస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణం, బి. యస్. కృష్ణ కళ, నాయని మహేశ్వరరావు కూర్పు సమకూరుస్తున్న ఈ చిత్రం భారీ వర్ణ చిత్రాల గ్రూప్‌లో చేరుతుంది.

చంద్రమోహన్, దీపల ప్రేమపురాణం

వానచినుకులు పడుతున్నాయి. వాతావరణం చాలా ప్రశాంతంగా, చల్లగా వుంది. ఆ చినుకుల్లో చిక్కున్నారు ప్రేమ పక్షులు చంద్రమోహన్, దీప. వర్షంలో తడిసిపోసాగారు యిద్దరూ. వానచినుకులు వూరుకుంటాయా! ఆ జోడులోని వేడిని పలకరించాయి. ఆ పలకరింపు పులకరింపుగా మారింది. ప్రేయసీ ప్రియులిద్దరి నోటంట ప్రేమగీతం పలికింది. ఆ సమయంలో ఆ జంట అనుభవించిన ఆనందాన్ని తన కల్పనాశక్తితో యిలా వ్రాసారు ఆత్రేయ.

"ముద్దముద్దగా వానొచ్చి మనము తడవాలి
ముద్దుముద్దుగా మనిద్దరొకటై నడవాలి
వానకు సిగ్గే వేయాలి – అది
వరదై, వాగై పారాలి" అంటూ ప్రేమ సామ్రాజ్యంలో విహరించారు చంద్రమోహన్, దీప. ఇంతకూ చంద్ర, దీపల ఈ ప్రేమ పురాణం ఎందులోనో చెప్పలేదుకదూ!

శ్రీ చరణ్ చిత్ర కె. బాపయ్య దర్శకత్వంలో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం. 1 చిత్రంలో పై ప్రేమ జంటను, ఆ జంట ప్రేమను మనం చూడొచ్చు. ఏప్రిల్ 1 నుంచి 15 వరకూ, మే 1 నుంచి 15 వరకూ జరిగే షెడ్యూల్స్‌తో చిత్రం పూర్తయి, జూన్‌లో విడుదలకు సిద్ధమవొచ్చు

మార్చి 2 నుంచి 6 వరకూ జరిగిన రెండవ షెడ్యూల్‌తో శ్రీ చరణ్ చిత్ర చిత్రం 6 రీళ్లు వస్తుంది. దీప, ప్రభ, సత్యనారాయణ, రావు గోపాలరావు, చంద్రమోహన్ ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి సి. గంగాధర్, డి. రాజశేఖర రెడ్డి నిర్మాతలు. బాలమురుగన్ కథను, పద్మావతీ గంగాధరరావు మాటలను, పి. భాస్కరరావు ఛాయను, చక్రవర్తి సంగీతాన్ని, జి. వి. సుబ్బారావు కళను, నరసింహారావు కూర్పును, బి. చెంచురామయ్య, బి. సుబ్బారావు ప్రొడక్షన్ను నిర్వహిస్తున్న ఈ చిత్రం విజయా విడుదల.

ఆమర్తి చిత్రం పేరు పంచాయతీ

ఆదుర్తి ఆర్ట్స్ శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో నిర్మిస్తున్న వర్ణ చిత్రానికి "పంచాయతీ" అని పేరు పెట్టారు. ఈ చిత్ర కథ విలేజ్ సబ్జక్ట్. గ్రామాల్లో జరిగే అకృత్యాలు, అన్యాయాలు యెలా వుంటాయి అనే అనేక విషయాలపై చర్చనీయాంశమే మా చిత్ర కథ. అందుకే మా చిత్రానికి "పంచాయతీ" అని పేరు పెట్టాము అని ఆదుర్తి ఆర్ట్స్ స్థాపకుల్లో ముఖ్యుడైన ప్రసాద్ చెప్పారు.

ఫిబ్రవరి 16 నుంచి విజయవాడలోని "మానికొండ" దగ్గర పై చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. మార్చి 5 కు "పంచాయతీ" చిత్రం దాదాపు పూర్తయింది. కృష్ణ, విజయనిర్మల, గుమ్మడి. నాగభూషణం, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, గిరిబాబు, త్యాగరాజు, హరిబాబు, రమాప్రభ, విజయలలిత ముఖ్య పాత్రలను పోషిస్తున్న యీ చిత్రానికి శ్రీమతి విజయనిర్మల స్క్రీన్‌ప్లేను తయారు చేయడంతోబాటు దర్శకత్వంకూడా నిర్వహిస్తున్నది. కళావాచస్పతి జగ్గయ్య అతిథి పాత్రలో కన్పించే యీ చిత్రానికి సత్యానంద్, మహదేవన్, పుష్పాల, హేమ చందర్, ఆదుర్తి హరనాథ్ సాంకేతిక సారధులు. ఆదుర్తి భాస్కర్ ఈ చిత్రానికి నిర్మాత.

బలే బాపయ్య

ఇటీవల ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారు తమ "ఇంద్రధనుస్సు" చిత్రం షూటింగ్‌ను దాదాపు పక్షంరోజులు ఊటీలో జరిపొచ్చారు. చిత్రంలో అతి కీలకమైన సన్నివేశాలను, కొన్ని పాటలను అక్కడ చిత్రీకరించారు. "దొడబెట్ట" ఊటీకి సమీపంలో వున్న ప్రాస్పెక్టస్ టీ ఎస్టేట్ మున్నగు ప్రాంతాల్లో అతి చాకచక్యంతో కెమెరాను నడిపించి, బ్యూటీ లొకేల్‌ను ఫ్రూట్‌ఫుల్‌గా వుపయోగించుకున్నారు దర్శకుడు బాపయ్య. కొన్ని కొన్ని దృశ్యాల చిత్రీకరణ సమయంలో ఆర్టిస్టులు, కెమెరామెన్ భాస్కరరావు ఎంతో రిస్క్ తీసుకుని మరీ పని చేశారు. "డ్యూటీ ఫస్ట్" అనే వాక్యం వారి హృదయాల్లో నాటుకుపోయింది. అందుకే ప్రాణాలకు తెగించి కొన్ని సన్నివేశాలను చిత్రీకరించడంలో ఎంతో సహకరించారు ఆర్టిస్టులు, దర్శకుడు బాపయ్య, కెమెరామెన్ భాస్కరరావు అన్నారు చిత్ర నిర్మాతలు నన్నపనేని సుధాకర్, టి. సుబ్బనాయుడు. అందమైన ప్రదేశం, అనువైన ప్రదేశం వున్నా, దానిని వుపయోగించుకునే విధానం ఏ కొద్దిమందికో తెలుసు. బాపయ్య "ఇంద్రధనుస్సు"లో ముఖ్యమైన ఘట్టాలన్నింటిని ఊటీ, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలోనే షూట్‌చేసి, యూనిట్ అందరిచేత బలే బాపయ్య అనిపించుకున్నారు.

కృష్ణ, శారద, గుమ్మడి, శ్రీధర్, ప్రభాకరరెడ్డి, నాగేష్, గిరిబాబు, శరత్ బాబు, సారధి, జయభాస్కర్, కాంచన, జయమాలిని మున్నగువారు ముఖ్య పాత్రలను పోషిస్తున్న యీ చిత్రం మూడువంతులు పూర్తయింది. మోదుకూరి జాన్సన్ మాటలు, మహదేవన్ సంగీతం, నరసింహరావు కూర్పు, బి. మస్తాన్‌రావు సహకార దర్శకత్వం సమకూరుస్తున్న యీ చిత్రం లక్ష్మి ఫిలింస్ విడుదల.



'నన్ను ప్రేమించు'లో శుభ

అర్ధాంగిలో జయసుధ

"జ్యోతి" చిత్రం జయసుధకు ఎనలేని ఖ్యాతి తెచ్చింది. మళ్లీ అంతటి ఖ్యాతి తెచ్చే పాత్ర జయసుధకు దొరికింది. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత ఏ. వి. సుబ్బారావుగారు మోహన్‌గాంధీ దర్శకత్వంలో త్వరలో ప్రారంభించే "అర్ధాంగి" చిత్రంలో జయసుధ టైటిల్ పాత్రకు ఎన్నికైంది. "అర్ధాంగి" కథను ప్రత్యగాత్మగారు వ్రాశారు. ఆ కథలోని పాత్రలకు మాటలు వ్రాస్తున్నారు సత్యానంద్. ఆ పాత్రల స్వభావాలను, స్వరూపాలను త్వరలో తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు దర్శకుడు మోహన్‌గాంధీ.

— శ్రీనివాస్

కల్తీ

గోవింద్

గడియారం ఐదు గంటలు కొట్టి అరగంట దాటింది. కాని తాలూకా ఆఫీసులో ఉద్యోగులెవరూ కదిలే ప్రయత్నంలో లేరు. అది రోజూవారి కలవాటే! రూల్స్ ప్రకారం అయిదుంపావు వరకే డ్యూటీ అయినా, అది తాలూకా ఆఫీసు కనుక మరో గంటసేపు వుండితీరవలసిందే. అది కాదనే ధైర్యం ఆ ఆఫీసులో ఎవ్వరికి లేదు. రోజూ సాయంత్రం ఆరున్నర వరకూ, ఫైళ్ళమధ్య వుండి, ఆఫీసే తన లోకమనుకొనే సుబ్బారావు తలకాయ ఫైళ్ళమధ్యే వున్నా, అతని మనసు మాత్రం ఆఫీసు దాటిపోతోంది. అతని కళ్ళు గడియారంవంక పదే పదే చూస్తున్నాయి. వ్రాస్తున్న కలం వేగం క్రమక్రమంగా తగ్గుతూ, ముందుకు సాగడంలేదు. చొక్కా జేబులో వున్న రెండు రూపాయల నోటును మరోసారి తడుముకున్నాడు. అలా ఆ నోటును తడిమినప్పుడల్లా, అతని చేతులు వణికి, వ్రాసే కాగితంమీద కొట్టివేతలు పెరుగుతున్నాయ్

సుబ్బారావుకి ఆఫీసు ఓ 'బందిఖానా'లా, తను ఓ 'ఖైదీ'లా, ఆ బందిఖానాలోంచి బయటకు పారిపోవాలని, అనిపిస్తోంది. అలా అనిపించటానికి కారణం లేకపోలేదు. ఆరోజు ఉదయం ఆఫీసుకు వచ్చేటప్పుడు, ''ఏమండీ, బియ్యం నిండుకున్నాయ్. కనీసం సాయంకాలానికికూడా లేవు. సాయంత్రం ఆఫీసు నుండి వచ్చేటప్పుడు పట్రండి!'' అంది సుబ్బారావు శ్రీమతి.



తెప్పించుకో'' అన్నాడు.

''ఆఁ! అదీ అయ్యింది. నిన్ననే పంపించాను. ఇప్పటికే బోల్డు అప్పు పేరుకుపోయింది. అది తీరిస్తేనేకాని యివ్వను పొమ్మన్నాడట.''

సుబ్బారావు మాట్లాడకుండా వీధిలోకి వచ్చేశాడు. ఉదయం ఆఫీసులో కూర్చున్నాడన్న మాటే గాని, శ్రీమతి చెప్పిన మాటలే గుర్తుకు వస్తున్నాయి.

'పదకొండు' అవుతుండగా ఎవరో ముసలాయన సుబ్బారావు దగ్గరకు వచ్చి, ''ఏమండీ, పంచదార కార్డు పోయింది. కొత్తదానికోసం అప్లికేషన్ పెట్టాను. దాని సంగతి కాస్త చూసిపెట్టరూ!'' అన్నాడు.

''ఏ వార్డు''

''ఇరవై రెండవ వార్డండీ. డోర్ నెం. మూడు వందల తొంభై రెండు.''

''కొత్త కార్డుకు కొంత టైమ్ పడుతుంది. రెండ్రోజులు ఆగి కనిపించండి.'' ఫైల్సులో తల దూరుస్తూ అన్నాడు.

''అబ్బే! అంత మాటనకండి. మీరు తలచుకుంటే పావుగంటలో కొత్త కార్డు యిప్పించలేరూ. అయ్యా! మీ ఋణం వుంచుకోనులేండీ'' అంటూ నలిగిన రెండు రూపాయల నోటు ఒకటి చేతిలో యిరికించి వెళ్ళిపోయాడు.

''ఏవండోయ్!'' అని పిలవబోయిన సుబ్బారావు మాట అతని నోట్లోనే వుండిపోయింది, ఉదయం శ్రీమతి అన్న మాటలు గుర్తొచ్చి.

అటూ యిటూ చూసి ఎవరూ చూడకుండా జేబులో పెట్టుకున్నాడు. 'ఈ నోటుతో ఈ రోజు గడచిపోతుంది' తృప్తిగా అనుకున్నాడు. కాని అప్పట్నుంచే మరో భయం మొదలయింది, తను ఆ నోటు తీసుకోవటం ఎవరైనా చూసారేమోనని. సుబ్బారావుకు లంచం తీసుకోవటం యిదే మొదటిసారి. లంచం తీసుకొనే అవకాశం లేకకాదు. ఇష్టం లేక ఆరోజు మధ్యాహ్నం 'లంచ్'లో మంచినీళ్ళతో కడుపు నింపుకున్నాడు.

అప్పట్నించీ సుబ్బారావుకి ఆఫీసులో కూర్చోవాలంటే భయంగా వుంది. ఆరున్నర అవగానే గబగబా ఫైళ్ళన్నీ సర్దేసి, ఆఫీసులోంచి బయట పడ్డాడు. 'పంజరం'లోంచి బయటపడ్డ చిలకలా ఫీలయ్యాడు సుబ్బారావ్. అయినా అతని మనస్సులో బెరుకుతనం మాత్రం యింకా తగ్గలేదు. తన సైకిలెక్కి బయల్దేరాడు యింటికి.

''తనిలా లంచం తీసుకోవటానికి కారణం తన పేదరికమేగా. ఛీ! ఎంతకు దిగజారిపోతున్నాను'' అతను మనస్సులోనే విలపించాడు.

ఎంతో కాలంనుంచి ఆయిల్ లేని సైకిలు, ఓసారి కిర్రుమని మూలిగింది.

అరిగిపోయిన చైనుతో ఆ సైకిలు కుంటి ఎద్దులా ముందుకు కదలలేక కదులుతోంది.

సుబ్బారావు ఆలోచనలు పరి పరి విధాలా పోతున్నాయ్.

తను ఆ డబ్బు తీసుకోవటం ఎవరైనా చూశారేమో! ఆఫీసరుకు తెలిసిపోతుందేమో! అలా తెలిస్తే, తన ఉద్యోగం పోతే... కేవలం ఈ ఉద్యోగం తుంది? ఆలోచిస్తున్న సుబ్బారావు సైకిలు ముందుకు కదలకపోవటంతో ఈ లోకంలోకి వచ్చాడు. బాగా చీకటిపడివుంది. ఓ కానిస్టేబుల్ సైకిల్ హేండిల్ మీద ఓ చెయ్యి వేసి, కదలకుండా, ముందు చక్రానికి ఓ కాలు అడ్డం పెట్టివున్నాడు.

''లైటు లేకుండా సైకిలు తొక్కుతున్నావే! సెంటర్లో శిలావిగ్రహంలా నిలబడ్డానే కనీసం నన్ను చూసైనా దిగక్కర్లా! పోలీసులంటే మరీ లోకువైపోతుంది. ఇదిగో! సైకిలా కిళ్లీషాపు దగ్గర పెట్టి బుధవారం కోర్టుకు రా'' అన్నాడు కానిస్టేబుల్ గుడ్లు మిటకరించి చూస్తూ.

''పొరపాటయిపోయింది. ఏదో ఆలోచిస్తూ, చీకటి పడిందన్న సంగతే గమనించలేదు. ఈసారి కొదిలేయండి. ఇంకెప్పుడూ యిలా అజాగ్రత్తగా వుండను.'' అర్థించాడు సుబ్బారావు.

''నీ కబుర్లు కట్టిపెట్టవయ్యా! నీ యిష్టమొచ్చినట్లు ఆలోచించుకోవడానికి రోడ్డు మీ ఇల్లూ కాదూ, సైకిలు మీ పందిరిమంచమూ కాదు. అనవసరంగా గొడవ చేయక, సైకిలు అక్కడ పెట్టి వెళ్ళు'' అన్నాడు కానిస్టేబుల్.

అంతకంటే చేసేదేమిలేక 'సరే మీ యిష్టం' అని సైకిల్ స్టాండు వెయ్యబోతుంటే, కానిస్టేబుల్ అటూ ఇటూ చూసి,

''ఆ కోర్టు గొడవలు నీవేం పడతావుగాని, ఓ ఐదు రూపాయలు యిచ్చి సైకిలు తీసుకువెళ్ళు.''

''ఐదు రూపాయలే!''

''ఊరికే కాదు లేవయ్యా. ఐదు లాటరీ టిక్కెట్లు తీసుకో.''

''ఐదు రూపాయలు నాదగ్గర్లేవండి.''

''ముందు ప్రతి ఒక్కడూ ఈమాటే చెబుతాడు. నీ దగ్గర డబ్బులున్నాయో లేవో నాకు ఆమాత్రం తెలీదా!''

''మీరు నమ్మితే నమ్మండి, లేకపోతే లేదు. నా దగ్గర రెండు రూపాయలు మాత్రం వున్నాయి. చెయ్యలేను.''

''రెండు రూపాయలా! సర్లే తగలడు'' అని విసుక్కుంటూ, రెండు లాటరీ టిక్కెట్లు సుబ్బారావు కిచ్చి, టిక్కెట్టు నెంబరు, సుబ్బారావు అడ్రస్ ఓ పుస్తకంలో ఎక్కించుకున్నాడు.

''కానిస్టేబుల్‌గారూ, నే తెలీక అడుగుతా, మీరు లాటరీ టిక్కెట్ల ఏజెంటుకూడానా?''

''దీనికన్నా అదే నయంలే, ఈ టిక్కెట్లు వందలకొద్దీ గవర్నమెంటువాళ్ళు మా కంటగట్టి, వీటిని మీ కంటగట్టమన్నారు. అన్ని టిక్కెట్లు అమ్మకపోతే పెద్దవాళ్ళదగ్గర మాకు తిట్లు. ఇలా వున్నాయి మా బ్రతుకులు. ఇలా ఈ లాటరీ టిక్కెట్లు అమ్ముతూపోతే, కొన్ని రోజులకు నాకే అనుమానం వచ్చేట్టువుంది. నేను బీటు కానిస్టేబుల్‌నా, లాటరీ టిక్కెట్ల ఏజంటునా, అని.''

సైకిలు తీసుకొని ముందుకు నడిచాడు సుబ్బారావు. లాటరీ టిక్కెట్టు వైపోసారి చూసి, ''తను అన్యాయంగా సంపాదించింది అన్యాయంగానే పోయింది'' అనుకున్నాడు.


లాటరీ టిక్కెట్లు ఇంట్లో డ్రాయరు సొరుగులో దూరాయి.

ఆ రోజు రాత్రి సుబ్బారావు ఇంటి 'పొయ్యి'లో పిల్లి నిద్రపోయింది.

పది రోజులు గడిచాయి. ఈ పది రోజుల్లో సుబ్బారావు ఇంట్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఇంట్లో ఇత్తడిసామాను, వగైరాలు మార్వాడి కొట్లోకి మారాయి. పిల్లల ప్రాణాలు కళ్ళల్లోకి చేరాయి.

ఈ పరిస్థితిని భరించలేని సుబ్బారావు పుయ్యూరులో తన తండ్రి మిగిల్చిన అర ఎకరం పొలం అమ్మటానికి బయలుదేరాడు.

* * *



కల్తీ

ఆం. ట. స. బస్స్టాండులో టిక్కెట్ల కోసం 'క్యూ'లో నిలబడ్డ సుబ్బారావు, "కళ్ళు లేవు బాబు! ఓ పైసా ధర్మం చేయండి, అన్నం తిని రెండ్రోజులయింది" అని అడుక్కొనే యిద్దరు పిల్లలను చూసి అదిరిపోయాడు. వాళ్ళు... వాళ్ళు సుబ్బారావు కన్నబిడ్డలే! బుజ్జి, సీను. కళ్ళు మూసుకొని అంధత్వం నటిస్తున్న వాళ్ళు, సుబ్బారావును గమనించనేలేదు.

సుబ్బారావు రక్తం స్తంభించింది. హృదయం బాధతో మూలిగింది. ముందుకు చాచిన ఆ పసి చేతిలో ఓ రూపాయ పెట్టి, తల వంచుకొని టిక్కెట్టు తీసుకొని బస్సెక్కాడు. బస్సు కదిలింది. ఆలోచనలు మెదడును 'కుమ్మరి పురుగు'ల్లా తొలిచి వేస్తున్నాయి.

"తన కన్న పిల్లలు అడుక్కుంటూ వుంటే, తను చూసికూడా, చూడనట్టే ఎందుకు వచ్చేశాడు? నాలుగు తన్ని ఇంటికి పంపించక."

ఏమూలో దాగివున్న అభిమానం బుసలు కొట్టింది.

"వాళ్ళ ఆ విధంగానైనా కడుపు నింపుకుంటున్నారు. తను వాళ్ళను ఇంటికి తీసుకువెళ్ళి, అన్నం పెట్టలేడు. వాళ్ళ ఆకలిచావులు చావవలసిందేగా" మనస్సు పరిస్థితిని గుర్తుచేసింది.

"అవును ఆ చావే వస్తే, ఇక ఆకలేముంది? ఆ చావును నేను కొనలేనా! ఎందుకు కొనలేను? కొనగలను. తన సంసారానికి మరణమే శరణ్యం! 'మరణమే శరణ్యం!' ఓ నిర్ణయానికి వచ్చి తృప్తిగా నిట్టూర్చాడు. సుబ్బారావు ఒకసారి జేబు చూసుకున్నాడు. రెండు పది రూపాయల నోట్లు, కొంత చిల్లర వుంది. తన భార్య మంగళ సూత్రాలు కళ్లముందు మెదిలాయి. అవి మార్వాడికొట్లో ఏ రూపంలో వున్నాయో! భారంగా నిట్టూర్చాడు.

"ఈ బాధలకు పరిష్కారం మరణం ఒక్కటే!" మరోసారి అనుకున్నాడు

ఎంతో కష్టంమీద ఎనిమిది వందల రూపాయలకుపొలం అమ్మేశాడు. ఆ డబ్బుతో ఇంట్లో అందరికి కొత్త బట్టలు కొన్నాడు. మంచి ఏ.సి. హోటల్లో భోజనం పెట్టించాడు. వాళ్ళ వద్దనేవరకు స్వీట్స్ తినిపించాడు. ఆరోజు సాయంత్రం అందరిని సినిమాకు హైక్లాసుకు తీసుకువెళ్లాడు ఆరోజు పిల్లల ఆనందానికి, పెళ్లాం ఆశ్చర్యానికి అంతు లేదు. అప్పటికీ సుబ్బారావు భార్య చాలాసార్లు అడిగింది, 'ఈ నడమంత్రపుసిరి ఏమిట'ని.

"అదంతా నీకెందుకే, మనం బతికున్నంత వరకు దేనికి లోటు లేదు. చాలా!" అంటూ సర్దేశాడు సుబ్బారావు.

సినిమా అయిపోగానే అందరిని టాక్సీలో ఇంటికి పంపించి, ఆరు డజన్ల నిద్ర మాత్రలు ప్రిస్క్రిప్షన్ లేకుండానే కొన్నాడు, ఎక్కువ డబ్బిచ్చి.

ఇంట్లో అందరికి ఆ మాత్రలిచ్చాడు వేసుకోమని. సుబ్బారావు శ్రీమతి "ఏమిటీ మాత్రలు?" అని అనుమానం వెలిబుచ్చక ముందే అన్నాడు సుబ్బారావు "ఎన్నో రోజుల తరువాత స్వీట్స్ అవీ ఎక్కువగా తిన్నాంగా, ఏ కడుపునెప్పి వస్తుందో అని ముందు జాగ్రత్తకోసం ఈ మాత్రలు వేసుకోమన్నారు, డాక్టరుగారు" అని.

అందరు మాత్రలు వేసుకొని అరగంటలో నిద్రపోయారు. నిద్రపోతున్నవాళ్లను సుబ్బారావు ఆప్యాయంగా చూశాడు. అతని కళ్లలో నీళ్ళు తిరిగాయి, 'ఇదే చివరి చూపు' అనిపించి.

చివరి సారిగా అందరిని మరోసారి చూసి, మిగిలిన పధ్నాలుగు మాత్రలు వేసుకొని, పడక కుర్చీలో పడుకొని కళ్ళు మూసుకున్నాడు.

"ఇక తనకు పేదరికం లేదు. ఆకలి లేదు. ఆలోచన లేదు. బంధాలు లేవు. అనుబంధాలు లేవు ఏ 'బాదరబందీ' లేదు." తృప్తిగా నిట్టూర్చాడు. కొంతసేపటికి నిద్రలోకి జారిపోయాడు.

టక్!... టక్... మని తలుపు శబ్దం కావటంతో మెలకువ వచ్చి కళ్ళు తెరిచి చూశాడు. తనింకా బతికేవున్నాడు. అతని ఆశ్చర్యానికి అంతు లేదు. మరోసారి తలుపు శబ్దం అవటంతో లేచి వెళ్లి తలుపు తీశాడు. ఎదురుగుండా కానిస్టేబుల్ నిలబడివున్నాడు. అతను తనకు లాటరీ టిక్కెట్టు అంటగట్టినతనే!

"సార్! సార్! మీకు... మీకు... మీకు... లాటరీలో అయిదు... అయిదు లక్షలు వచ్చింది సార్" తడబడుతూ అన్నాడు.

"నిజమా! నాకా?"

"మీకేసార్. కావాలంటే పేపరు చూడండి సార్" అని పేపర్లో క్రింద గీత గీసిన నెంబరు చూపించాడు.

ఆ నెంబరు చూసిన సుబ్బారావు ఒక్కసారిగా గావుకేక పెట్టాడు, 'ఐదు లక్షలు వచ్చాయోచ్' అని.

ఆ అరుపుకు యింట్లో అందరూ లేచారు. "ఓసేయ్ లక్ష్మీ! ఈ రోజుతో మనం లక్షాధికారులమే! లాటరీలో ఐదు లక్షలొచ్చాయ్! మా ఆఫీసులో అందరికి చెప్పివస్తానే" అంటూ వీధిలోకి పరిగెత్తాడు, కానిస్టేబుల్ పిలుస్తున్నా, వినకుండా. రోడ్డుపక్కన చచ్చిపడివున్న కుక్కను చూడగానే ఒక్కసారిగా ఆగిపోయాడు. నిద్రమాత్రలు మింగినా, తను చావలేదే! ఎంతసేపు ఆలోచించినా అతనికి సమాధానం దొరకలేదు ఇలా ఆలోచిస్తూ మెయిన్ రోడ్డు అంతా తిరిగాడు. తను రాత్రి మాత్రలుకొన్న మందులషాపు దగ్గర జనం మూగివుంటే, సుబ్బారావు అక్కడికివెళ్ళి అడిగాడు "విషయంఏమిటని?"

"ఆఁ! ఏముందీ, కల్తీ మందు అమ్ముతున్నాడట! ఈ కొట్లో వున్నవన్నీ కల్తీ మందులేనట. ఈ రోజుల్లో కల్తీ మరీ మామూలయిపోయింది. పట్టుకున్నారు" ఎవరో అన్నారు.

"అయితే, తన కుటుంబాన్ని బ్రతికించింది ఈ కల్తీ మందే అన్నమాట!" సందేహం తీరిన సుబ్బారావు సారీ! లక్షాధికారి సుబ్బారావ్. నవ్వాలనిపించి నవ్వేశాడు.

మగదిక్కు

(23 వ పేజీ తరువాయి)

ఒక్కరే కావచ్చునుకదా! అనుకున్నారట! వయస్సూ, ఒడ్డూ పొడుగూ, కలుపుకోలుతనం, అంతా చూస్తే సాక్షాత్తు భార్యాభర్తలనిపించిందిట! కాని నీ మెడలో మంగళసూత్రం లేకపోయేటప్పటికి కాదని అనుకున్నారట!"

సరోజినికి వెంటనే దేవాలయంలో శివార్చకుడి ఆశీర్వాదం, పార్కులో బావతో ప్రసంగం జ్ఞాపకం వచ్చినై. ఎన్నో భావాలు కదలాడినై.

"అక్కా! మా బావ చినఅగ్రహారం వెళ్లి భోజనం చేశాడుకదా! బ్రహ్మచారి అని జందేన్ని బట్టి గుర్తించివుంటారుకదా! బావగారు ఈమధ్య కాలంలో గృహస్థు అయాడని ఎల్లా అనుకున్నారు?"

"చెల్లీ! మనకు తెలిసిన వస్తువే! చూస్తే ఒకప్పుడది మరొక విధంగా కన్పిస్తుంది. ఇది కళ్లలో వుండే దోషం. కన్ను చెదరినదని, మళ్ళీ కళ్ళు తుడుచుకు చూస్తాం. మనస్సుకుకూడా అల్లాంటి మాంద్యమే ఒకప్పుడు రావచ్చుకదా!"

"సరే! పోనీలే!"

"సరో! వారు యిలా అన్నారు: 'మన సంసారాన్ని పొత్తు చేయడానికి వారుభయులూ ఒక నాటకీయమైన సన్నివేశాన్ని కల్పించి మనల్ని కలిపారు. అలాంటి ఉపకారం జరుగడానికి మూల కారణం సరోజనమ్మ. మనమామెకు మంచి సలహా యివ్వడం మన విధి.

సరోజినిగారి వయస్సు పెరిగింది. స్కూలు సర్వీసూ పెరుగుతోంది. కాని వివాహంమాత్రం కాలేదు. వివాహం చేసుకోవడానికి ఏ గంధర్వుడో దిగి వస్తాడని ఆశలు పెంచుకోవద్దని నా సలహా. పదిహేను వేలయినా పోస్తేకాని పెళ్లి కాదు.

ఉద్యోగం వదలి ఇంకొకచోటికి పోనక్కర లేకుండా, కట్నం ఇవ్వక్కరలేకుండా, సంప్రదాయం విషయంలో బోల్తా పడనక్కరలేకుండా, దొరకే వరుడు కావాలంటే సూర్యంగారు ఒక్కరే కన్పిస్తున్నారు.ఆమెఅదృష్టంకొద్దీ అతనికింకా పెళ్లికాలేదు.

ఇద్దరికీ 'నా' అన్న వాళ్లెవరూ లేరు కనుక, నాకు నువ్వు, నీకు నేను అని అనుకుంటే సరిపోతుంది. మనం సంతోషిస్తాం. ఇది చిత్తశుద్ధితో చెప్పిన సలహా' అని నీకు చెప్పమన్నారు.

మీ బావతోమాత్రం యీ విషయం వారు ఎత్తలేదు. ఆయన తననే సారథ్యం వహించమంటే, అప్పుడు నీవు నిరాకరిస్తే, సూర్యం బాధపడి, నీకు ఏ ఉపకారమూ ఇకముందు చేయడేమో! ఉన్న సత్సంబంధాలు యీ మన సూచనవల్ల ఎందుకు చెడిసిపోవాలి? అనే కారణంచేత ప్రస్తావించలేదట!"

సరోజిని మ్రాన్పడి చూస్తోంది. ఆమెకి అంతా క్రొత్తగావుంది.

"చెల్లీ! నేను చెప్పినది మావారి అభిప్రాయం. వారి సలహా! నేను వారి ఛాయను. మేము చెప్పిన దాంట్లో, నీకు ఏమయినా తేడా వున్నదని అనిపిస్తే, మా సూచన పూర్తిగా మరచిపో! మేము అసలు నీతో ఏమీ చెప్పలేదనే అనుకో! మేము చెప్పినట్లు నువ్వు చెయ్యలేదని మేమేమీ బాధపడము. నీ సాధక బాధకాలు చూసుకోవలసినదానవు నీవే!"

[ఇంకా వుంది]

ఎందరో మహావక్తలు — అందరికీ.....



పి. ఆదిలక్ష్మి వీరన్న

సాధారణంగా అందరూ సభలకు వెళ్తూ వుంటారు. ఉపన్యాసాలనేవి వింటూ వుంటారు. మరికొందరు ఉపన్యాసాలను ఇవ్వటానికి వెళ్తూ వుంటారు.

అలాంటప్పుడు కొందరు మాట్లాడుతూనే అదో భయానికి గురియై తడబాటు పడుతూ వుంటారు. అటువంటివారికీ. తక్కిన వారికీ కూడా నే చెప్పేదేమంటే మీరు ఏమాత్రము భయపడ నవసరము లేదూ, చెప్పాలనుకున్నది తప్పు ఒప్పులైనా నిర్భయంగా తక్కువ వ్యవధిలో చెప్పి ధైర్యంగా దిగిరండి, అని.

ఒకాయన తన ఉపన్యాసంలో "మీరు కానివ్వండీ, నేను కానివ్వండీ, మరెవరైనా కానివ్వండీ, బస్సులో కానివ్వండీ, విమానంలో కానివ్వండీ, రైలులో కానివ్వండీ. రిక్షాలో కానివ్వండీ, వెళ్ళేటప్పుడు కానివ్వండీ, వచ్చేటప్పుడు కానివ్వండీ, మంచి సభ్యత పాటించాలి" అన్నాడు ఒక్క వాక్యం పూర్తి చేసేసరికి ఇదే పని. కానీలో అడుగుతున్నాడు కదా తన ఉపన్యాసంలో అని పోనీపాపం అని ఒక పది పైసలు చేతిలో పెట్టినా ఆయన "కానివ్వండీ"ని వదలనే వదలడు.

మరొక ధోరణి "మీరు పిలిచారు. ఆనందంగా వచ్చాను. మీరూ వచ్చారు. అందరూ కూర్చున్నారు. మంచి మైకు పెట్టారు, చాలా కొత్తరకంగా వుంది కూడా! వేదిక పైన వారిక్కి అందమైన దండలు వేశారు. ఆడవారు వచ్చారు. రంగు రంగు చీరలతో సభంతా రంగుల మయం చేశారు. పైన కట్టిన రంగు కాగితాలు...'అంటూ అందరికీ తెలిసిన, కళ్ళముందువున్న వస్తువుల వర్ణనే మరో సందర్భంలో మనం పాపం! అనాల్సింది మాట్లాడే ఆయనను కాదు వినే శ్రోతలను. ఆయన 10 నిముషాల్లో మాట్లాడవలసినప్పుడు ఎనిమిది గంటలకు మైకు పట్టుకొని తొమ్మిది గంటలకు వదిలితే పాపం! పట్టుకున్న మైకు వదిలితే మరి అదెక్కడికైనా నడచి పోతుందనిభయమేమో!

మైక్ అంటే జ్ఞాపకం వచ్చింది, కొంతమంది మాట్లాడేప్పుడు మైక్ స్టాండ్‌ను పట్టుకుంటేనే కానీ నోట్లొంచి మాట ఊడిపడదు!

మరో రకం వారు ఒక మాట చెప్పతూ ఒక చెయ్యి వూపటం, రెండో మాటకు రెండో చెయ్యి ఎత్తడం, మూడో మాటకు కుడి ప్రక్కకు వంగడం నాల్గో మాటకు ఎడం ప్రక్కకు వంగడం, ఐదో దానికి తల ఎగరేయడం, ఆరో మాటకు దిక్కులు చూడడం, ఇలా వారి నోటితో పాటూ సర్వావయవాలూ సహకరించనిదే, ఒక్క వాక్యం పూర్తవదు. మరో రకం వారికి వారి ఉపన్యాసం జరుగుతున్నంతసేపూ రుబ్బురాయిలా తలను అదే పనిగా తిప్పుతూ మాట్లాడనిదే ప్రసంగం పూర్తికాదు.

మరోరకం వక్త మాటమాటకూ టిల్లుసుద్ది పన్యసిస్తూ వుంటాడు. "నేను చెప్పదామనుకున్న విషయాలలో కొన్ని ఇప్పుడే నా ముందే పెద్దలు చెప్పేశారు. తక్కిన వాటిని పూజ్యులైన మిగిలిన వారు చెప్తారు. కనుక వారి కా అవకాశమిస్తూ నే నెక్కువసమయం తీసుకోవడం భావ్యం కాదని తలుస్తూ ఇంతటితో విరమిస్తున్నాను" అనేవాంగా వున్నారు.

కొంతమంది బహుభాషాకోవిదులు వేదిక నెక్కినప్పుడు వారు ఇంగిషులో మొదలు పెట్టి, మధ్యలో తెలుగులోకి దిగిపోయి, అకస్మాత్తుగా అరవంలో ఓ రెండు ముక్కలు చెప్పి, వారు ప్రక్క రాష్ట్రంలో ఇలా అంటూ వుంటారు ఇదే విషయానికి అని మరాఠీలోనూ కన్నడంలోనూ కూడా ఇదే అంటూ హిందీలో ముగిస్తారు, మధ్యలో వరినాలుగు భాషల ముక్కలనూ మిశ్రమం చేసి కలగాపులగంగా.

ఇంకో తరగతి వారు ఒకే మాటని రెండు మూడు పర్యాయాలు రిపీట్ చేయందే ముందుకు నడవలేరు కుంటినట్టులా: "ఇంతమంది పెద్దల సమక్షంలో, మీరందరి సమక్షంలో ఈ పచ్చని మైదానంలో కూర్చున్న మీలో. ఇంత పెద్ద పచ్చ మైదా

ఎందరో మహావక్తలు అందరికీ...

సభలో కూర్చున్న మీతో ఇలా నేను మాట్లాడటం నాకెంతో నాకెంతో సంతోషం కలిగిస్తుందో మీతో చెప్పనూ, చెప్పబోను! మీ మాట విననూ, వినబోను!"

ఇంకోరకం మహావక్తలున్నారు. వీరేమో తమకు అన్ని విషయాలు సమగ్రంగా తెలుసనో లేక తమకు మరో అవకాశం అలాంటిది రాదనే సదుద్దేశమో కానీ, ప్రసంగం మొదలు పెట్టిన మూడు నిమిషాలలోనే అసలు టాపిక్ వదిలేసి అలా అలా గొలుసులా ధారాళంగా ఉపన్యసిస్తూ వుంటారు "మహాశయులారా, నాకు వేసిన ఈ పూలదండ ఎంతో బావున్నది. అలాంటి పూలు ఎక్కువగా పండించాలంటే కృత్రిమ ఎరువులు వేయాలి. ఎరువుల కిప్పుడు కొరతేం లేదనటానికి ఉదాహరణ మన భారతదేశంలో ఇప్పుడు కొత్తగా రాబోయే ఫేక్టరీల సంఖ్య చూడండి ఎన్నివున్నాయో.... ఇలా ఎన్ని గంటలైనా మాట్లాడ గలరా మహానుభావులు వినితట్టుకునే ఓపికమనకుండాలి గాని.

మరోరకం వారున్నారు. వారేమో ఇంటి దగ్గిర కష్టపడి రాసుకొచ్చిందల్లా గడ గడా చదువుతూ మధ్య మధ్యలో కారే చెమటల్ని కర్చీఫ్‌తో అద్దుకొంటూ కాస్సేపు ఆ కర్చీఫ్ నాలుగు జేబుల్లో ఏ జేబులో పెట్టుకున్నారో వెతుక్కున్న జ్ఞాపకంరాక దానిని వెతుక్కునే ప్రయత్నంలో బంగారుపడి ఎలాగో అయిందనిపించేసి గాని దిగరు స్టేజీ.

మరో రకంవారు స్టేజ్ ఎక్కగానే తమ ఎత్తుకు మైకుని అడ్జెస్టు చేయించుకొని, రెండు మూడు చిటికెలు వేయడం కానిచ్చి ఒకసారి గట్టిగా గొంతు సవరించి లేదా సకిలించి తర్వాత దృష్టి సారించి ప్రేక్షకులలో తన వారిని వెతుక్కొని, వారివైపొక చిరునవ్వు చిందించి ఆ తర్వాత టై న కై రాలు కొంచెం లూజ్ చేసుకొని, మెల్లగా పేంటు జేబుల్ని తడుముకొని (మధ్యలో అవసరానికి కావలిపోస్తే అడుగొంటుందని రాసుకొచ్చిన కాగితం ముక్కల భద్రతను చూసుకోవడం అది.) అప్పుడు అధ్యక్షుల వారివైపు మొదలు పెట్టమంటూరా అన్నట్టుగా చూచి ఆ తర్వాత మొదలు గుర్తుకు రాక నానా తంటాలు పడేవారూ వున్నారండయ్.

ఒక తరహావారు తమకు వచ్చిన గంభీర పదములన్నింటినీ ఉపన్యాసంలో ఇరికించేసి ప్రేక్షక సమూహాన్ని బెదరగొడుతూ వుంటే, మరో తరహా ఊకదంపుడు వారేమో బాగా ఉద్రేకంలో వూగిపోతూ గట్టిగా అరచి మైకు పగిలి కొట్టేస్తారు వెనకవారికి అవకాశం లేకుండా. మరో రకం వారు స్కూలులో పసిపిల్లలు పాఠం చదివినట్లుగా "అతడు వెళ్ళెను ఆమె వచ్చెను." అంటూ బట్టీ పాఠం వల్లె వేస్తుంటారు మరి కొందరు మధ్యలో అర్థంలేని విరుపులతో "రాముని లోక పిత రండయితే, మంచి చుట్ట-రికం వదలకూడదు." ఇలే, కొందరు భాషా పదాలు అర్థం తెలియకుండానే భావగాంభీర్యం కోసం వాడగా వ్యతిరేకార్థాలు కూడా రావచ్చు.

మరి కొందరు ఏక ధాటిగా ఉపన్యసిస్తారు కానీ వారు వత్తులు దీర్ఘాలు సరదాగానో సహజంగానో పలకరు. అలాంటప్పుడు జ్వరం సవరమైతే, భారత కాస్తా బరత బొరాదు, ధరము కాస్తా కరమున్నూ పిల్లి కాస్తా పిల్లి కూర్చుంటాయి. అందు చేత కాస్త శ్రద్ధ చూపితే శ్రద్ధకూ శ్రాద్ధానికీగల తేడా చక్కగా తెలుస్తుందని మనవి.

ఇంక ఇలా చెప్పుకుపోతుంటేనా ఈ ఉపన్యాసానికి అంతేం లేదా? అయ్? అని కోప్పడబోకండి. నేను చెప్పే ఆఖరి ఆ ఒక్క మాట ఏమిటంటే మీరు కొంచెం భయస్థులైతే మీరు చెప్పే విషయాన్ని సూటిగా మృదుపదాలతో అక్కడక్కడ ఆపి కొంచెం దిగ్గరగా చెప్పండి (కాగితం పై వ్రాసుకొని అది చదివినా పర్వాలేదు).

మీరే గనుక నాల్గాటి కలవారైతే, మీరు చెప్పాలనుకున్న విషయాన్ని అందమైన వివరణలు అక్కడక్కడ చేర్చి, మంచి భాషలో (తేలికగా అర్థమయేలావుంటే మంచిది.) చక్కగా వినబడే, సరదాగా కాలపరిమితి గుర్తుంచుకుని చెప్పెయ్యండి. ●

స్క్రిప్ట్ ఆర్ట్స్ వారి ఉగాది కానుక

వందేమాతరం కార్డులు


ఇందిరా గాంధి.


సంజయ్ గాంధి


బాపూజీ


పండిట్ నెహ్రూ

వందేమాతరం సెట్ రు. 10


(మొత్తం 22 కార్డులు)

(ఇందిరా గాంధి, సంజయ్ గాంధి చిత్రాలతో గ్రీటింగ్ కార్డులు (ఒక్కొకటి)-2: బాపూజీ నెహ్రూ, ఇందిరా గాంధి, సంజయ్ గాంధి, చిత్రాలతో 20 పిక్చర్ పోస్టు కార్డులు)

వందేమాతరం కార్డులు తెలుగు, ఇంగ్లీషు భాషలలో మాత్రమేకాక కన్నడం, తమిళం, మలయాళం, హిందీ భాషలలోకూడా కలవు.

భక్తిరంజని కార్డులు

ఉగాది సందేశాలతో!







భక్తిరంజని కార్డుల సెట్‌లు


శ్రీ వేంకటేశ్వరస్వామి సెట్: 5 సైజులలో 8 రకాల కార్డులు రు. 20.00

శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రెజెంటేషన్ సెట్: 6 కార్డులు రు. 25.00

శ్రీ శ్రీవేంకటేశ్వరస్వామి – పద్మావతిదేవి ప్రెజెంటేషన్ సెట్: 6 కార్డులు రు. 25.00

శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ కనకదుర్గాదేవి శ్రీ కామాక్షిదేవి చిత్రాలతో మొత్తం 6 సైజులలో గల 16 కార్డుల సెట్టు రు. 43.25

ఉగాది గ్రీటింగ్ కార్డులు



ఉగాది కార్డుల సెట్‌లు

ఉగాది లక్ష్మి సెట్: 6 కార్డులు రు. 7.50

చైత్రలక్ష్మి సెట్: 6 కార్డులు రు. 7.50

వసంతలక్ష్మి సెట్: 6 కార్డులు రు. 7.50

శిల్పకళ సెట్: తెలుగు, ఇంగ్లీషు సందేశాలతో 10 కార్డులు రు. 15.00

ఎసార్టెడ్ సెట్ రు. 18

ఉగాదిలక్ష్మి, చైత్రలక్ష్మి, వసంతలక్ష్మి, సెట్‌లు మూడూ కలిసి—18 కార్డులు)

ష.రా. అనేక భాషలలో ఇవి ప్రచురించబడినందున ఏ భాషలో ఏ సెట్టు కావలేనో తప్పక వ్రాసి తీరాలి. మనియార్డర్ పంపకుండా వ్రాసే ఉత్తరాలకు సమాధానం వ్రాయలేము. పైన ఉదహరించిన ధరలలో రిజిస్టరు పోస్టేజి ఖర్చులుకూడా చేర్చబడినవి

సెట్‌లకోసం ఈ కింది చిరునామాకు మాత్రమే వ్రాయండి.

Cards Crafts Classics
13/1 General Patters Road
Post Box No. 2421 MADRAS-600 002 INDIA
Grams: "CARDCRAFTS" Phones: 83792& 812203

For overseas enquiries:
SCRIPT ARTS
8 State Bank Street
Post Box No. 2248
MADRAS 600 002 INDIA
Cables: "SCRIPTARTS"
Phones: 85103 812203

కె. ఎం. మద్రాసు

నాకు 4 నెలలుగా ఎడమ రొమ్ము భుజం నుండి మోచేతిలోపు ఉపరిభాగం నొప్పుగాను, నెప్పిగాను, రెండో చేతితో పోల్చిచూస్తే చాలా అసహ్యంగాను ఉన్నది. ఇక్కడి న్యూరో ఫిజీషియన్ ఒకరు, కొన్ని పరీక్షలు చేసి 2 నెలలు పాటు మందు వాడమన్నారు. నరాల వీక్‌నెస్ అని అన్నారు. ఇప్పటికి 1 నెల పూర్తి అయినా ఏమాత్రం గుణం కనిపించకపోగా, నెప్పి ఎక్కువగా వస్తున్నది.

చేతులలోని కండరాలకు వెళ్ళే నరాలు మెడ లోని ఎముకల పూసల [వెన్నెముక] మధ్యనుంచి బయల్దేరి క్రిందుగా చంకల పై భాగాన్నుంచి చేతులలో ప్రవేశించక పూర్వమే కొన్ని నరాల కూడలి జరిగి, భాగవిభజన [ఏకండరానికి] ఏభాగానికి— అవి అనే ఏర్పాటు జరుగుతుంది. ఆఘాతంగాని, విపరీతంగా చాలా కాలంత నిస్సే 'డిస్ట్రాయిడ్' కండరానికి పోషణం గాని రాసిడికిగాని, మరేదైనా, మార్పువల్లగాని దెబ్బతింటే ఆకండరం పనిచేయ లేక సన్న బడుతుంది. క్రమంగా కొద్దిగా వ్యాయామం చేయడం వల్ల, కొద్దిగా మార్పు— కాలగతిలో వస్తుంది. ఒకనెలలోనే మార్పు రావా లంటే కష్టమే!

బి కె. హైదరాబాదు

మాకు తెలిసిన్న అమ్మాయి వయస్సు 17సం. 3 నెలల క్రితం జ్వరము వచ్చింది. ఒక ప్రైవేట్ హాస్పటల్‌లో పరీక్షలన్నీ చేసి టైఫాయిడ్ అని చెప్పారు. ఒక రోజు స్పృహ తప్పి పడిపోవటమువల్ల, మూత్రము పరీక్ష చేసి డయాబెటిస్ వున్నదని చెప్పారు. జ్వరము వలన డయాబెటిస్ వచ్చిందని చెప్పారట. మూత్రము పరీక్ష చేస్తే ఇటుకరాయి రంగు వస్తుందట. రక్తములో షుగరు 360 మి. గ్రా. వుందట. వాళ్ళ కుటుంబములో ఎవ్వరికీ ఈ రోగం లేదు. ఇది టైఫాయిడ్ తర్వాత వచ్చే కాంప్లికేషనా?

టైఫాయిడ్ రోగం వల్ల బాధపడే వారి శరీరావయవాలన్నీ బాధింపబడే (వాపు వచ్చే) అవకాశం వున్నది కాని డయాబెటిస్ రావటానికి— పాన్ క్రియాస్ అనే జీర్ణాశయ భాగంలోని 'ఐలా' సెల్స్ (ఐలెట్స్ ఆవ్ లాంగర్‌హాన్స్) ఈ వాపు వల్ల ఇన్సులిన్ అనే మధుమేహాంతక పదార్థాలుత్పత్తి చేయలేక పోవటం జరగాలి ఇలా జరిగే అవకాశం (పాన్‌క్రియాటైటిస్) టైఫాయిడ్ రోగంలో ఉన్నా వాస్తవంలో అరుదు. కాని ఆ అరుదే ఈ సంద ర్భంలో నిజంగా జరిగి వుంటుందనేది సాధ్యమే!

ఎస్. బి. ఓమరవలి.

ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ అనే వాటిని వైద్య పర్యవేక్షణ లేకుండా వాడితే ప్రమాదమా? ఇవి వాడే విధానం ఎన్నాళ్ళు వాడవలసినది వివరముగా తెల్ప ప్రార్థన.

చంద్రమండలానికి వెళ్ళాలనే అభిలాషతో వెం టనేవెళ్ళి సాటర్న్-5 రాకెట్‌పై కివెళ్ళే ఉపగ్రహం అపోలోలోనికి క్రింది వారితో సంప్రదింపులు, వారి సూచనలు లేకుండా వెళ్ళితే ఏమవుతుందో— అదే

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

విధంగా దేనికనో ఇచ్చిన, అపాయకరమైనవి, శరీరానికి హానికరమైనవి అయిన మందులలో విష ప్రయోగా లెందుకు?

పై సూత్రాన్ననుసరించే, వాటిని వాడేవిధానం మొదలయిన వివరాలు వ్రాయ బూనటం— చాలా ప్రమాదకరమైనవీ, శాస్త్ర అసమ్మతమైనవీ, విషయానుగ్రహణం (రోగం: మొ: వివరాలు)తెలియక చికిత్స చేయబూనటం తెలివి తక్కువ అయినదీ గనుక మీ ప్రశ్నని ప్రత్యక్షంగా వైద్యులను, మీ రోగ లక్షణాలు చెప్పి వారు వీటిని వాడమంటే అప్పుడు అడగండి.

బి. బి. ఆర్ – తణుకు

నాకు తొడల మధ్యన తామరవస్తున్నది. దానికి నివారణోపాయము తెలియజేయ ప్రార్థన.

తామర లేక రింగ్‌వర్మ్ లేక ధోబీస్‌ఇచ్ అనే వాటిని "టీనియాసిస్" అంటారు. ఇది ఒక విధమైన సూక్ష్మ క్రిమి వల్ల ఏర్పడుతుంది.

ఇది పూర్తిగా పోవాలంటే మందులకన్నా ఆ ప్రాంతానికి తగిలే గుడ్డలు — ఇతరుల దుస్తులతోను, తన ఇతర దుస్తులతోను కలవకుండా చూసుకోవటం. ఆ ప్రాంతంలో వాడబడే దుస్తులను నిత్యం వేడి నీళ్లలో మరిగించి ఉతికి వాడటం ఈ రోగాన్ని తనకు తిరిగి రాకుండాను, ఇతరులకి సంక్రమించకుండాను చూసుకొనే మార్గాలు.

ఇక పోతే మందుల విషయంలో, పై పూతకి కెనలాగ్— ఎస్— స్కిన్ ఆయింట్‌మెంట్, లేక విట్‌ఫీల్డ్స్ వమోఫాం ఆయింట్‌మెంట్ రోజుకి 2 సార్లు వాడటం లోనికి గ్రైసోవిన్ మాత్రలు పూటకి 2 వంతున రోజుకి మూడు పూటలుగా — వరుసగా 10 రోజులు తీసుకోవాలి ఇలా చేస్తే తిరిగి ఈ రోగం రాదని నమ్మవచ్చును.

కె. ఎమ్. – కంకిపాడు

మా అన్నయ్య ఆర్క్ వెల్డింగ్ పెట్టినాడు. అది నన్ను నేర్చుకోమని మా తలిదండ్రులు అంటున్నారు. వెల్డింగ్ చేసేటప్పుడు చూస్తే కళ్ళకు ప్రమాదము కదా!

ఏ విధమైన పరిరక్షణోపకార ఆయుధం వాడనప్పుడు తప్పకుండా ప్రమాదమే. కంటికి వెలుగుని తగ్గించి, తెలటి తెలుపుని— కొంత రంగు మార్చి చూపించగల షీల్డ్ (మధ్యలో ఆకుపచ్చ రంగుటద్దం కల పరికరం) ముఖానికి, రెండుకళ్ళకూ ఆ వెలుగునుంచి కప్పేలా అమర్చి వాడితే ఈ ప్రమాదం తక్కువ.


వెల్డింగ్ లలో వాడబడే గ్యాస్ గాని లేక ఆర్క్ (విద్యుత్తు) పద్ధతిగాని ఉష్ణోగ్రతను పెంచి కంటిచూపుని పాడు చేయగలదు. ఒకవైపు ఎక్కువ వెలుగుని, ఎక్కువ కాలం చూడడం వల్ల కంటిరోవలి పొరలోని రాడ్స్ అండ్ కోన్స్ అనేవి త్వరగా రోడాప్సిన్ అనే రంగు పదార్థాన్ని తయారు చేయవలసి రావటం ఉష్ణోగ్రత దాదాపు పని చేసే కాలం పూర్తిగా కంటికి తగలటం, అనే రెండింటి వల్ల దృష్టి లోపాలు రావచ్చును ●

వేసవిసెలవులకు మావూరు రావాలంటేనే నాకు అంతగా యిష్టంవుండేదికాదు. అమ్మానాన్న కోసమయినా రాకతప్పేదికాదు, వేసవి సెలవుల్లో తప్ప వచ్చేవాడినికాదు. అందుకుకారణం లేకపోలేదు బస్సుకి ఎనిమిది మైళ్ళ దూరంలో మాగ్రామం వుండటం. నాలాగా చదువుకున్నవాళ్ళు లేకపోవటం; కనీసం లైబ్రరీ అయినా లేనందున కాలక్షేపం వుండేది కాదు. ఉదయంలేచిందిమొదలు రాత్రి పడుకోబోయే వరకూ వ్యవసాయంలో వాళ్ళు నిమగ్నులై తిరిగి రేపటిపొలం పనులవిషయం గురించి ఆలోచించి నిర్ణయించుకుని మరీ నిద్రపోయేవారు. వాళ్ళకి మరో ఆలోచనలకు గాని; బస్సుపోకడలుగాని తెలియని గ్రామిక జీవులు మా తమే! అలాగని మరీ నిరక్షరాస్యులూ కాదు లేకవాళ్ళు అంతకంటేకాదు తమహాయాంలో వీధిబడిలో అయిదవతరగతి వరకూ చదువుకుని వాళ్ళజమాఖర్చులు రాసుకునేవాళ్ళువున్నారు వ్యవసాయంతప్పితే మరోవాటిమీద ఆసక్తి లేదు. మరోమాటలో చెప్పాలంటే వాళ్ళకి ఏరాజకీయాలతోనూ పరిచయంలేదు వాటినిగురించి దెబ్బలాడుకుని కక్షలు పెంచుకుని తలలు బద్దలుకొట్టుకోవటం అంతకంటేలేదు. పంచాయతీ ప్రెసిడెంటు ఎన్నికనుంచి ఆగ్రామంలో ఏచిన్న కలహంవచ్చినా వాళ్ళల్లో వాళ్ళే పరిష్కరించుకుని ప్రశాంతిపొందుతారు.

అందుకు కారణం మావూరి మధ్యలోవున్న మేడ తాతగారిమంచితనం వల్లనే ప్రతిపనీ ప్రశాంతముగా జరిగిపోవటం అలవాటయిపోయింది గ్రామస్థులకు

మాగ్రామంలో వున్న అరవైకుటుంబాల యిళ్ళకి మకుటంవున్నరాజులాగా వూరిమధ్య పెద్దమేడ; మేడచుట్టూ చక్కటితోట: తోటని పరిరక్షించటానికి నౌఖర్లు. మాగ్రామంలో వున్నది ఒక్కటే మేడకావటం వల్లఆయనకూడా కొంచెం వయస్సు మళ్ళినవాడుకనుక అందరంతాతగారు అనిపిలిచేవాళ్ళం మేడ తాతగారికి ఒక్కడేకొడుకు! మేనమామ చిన్నప్పుడే తీసుకెళ్ళి చదువు చెప్పించటంలో అలాఅలా చదువుల్లో ఒక్కో మెట్టుదాటుతూ కాలేజీ అంతస్థునుంచి యూనివర్శిటీ అంతస్థుకి ప్రాకిపోయాడని చెప్పుకోగావిన్నాను. ఎప్పుడవ్వా స్వగ్రామం వచ్చాడేమో గుర్తు లేదునాకు.

నేనువీధిబడిలో చదువుకున్నప్పి సంవత్స



మేడ

యర్లగడ్డ సరోజినీదేవి

లాయి మేజముందునుంచే బడికివెళ్ళేవాడిని. ఎందుకనో మేడముందుకురాగానే ఠక్కున నాకాళ్ళకి బంధంపడినట్లుగా ఆగిపోయిమేడ: మేడముట్టూ వున్నతోటను గేటుయివతలే వుండి అలా చూస్తూ వుండేవాడిని. అలా చూస్తుంటే అలాంటి మేడ మానాన్నకి ఎందుకులేదో? వున్నట్లయితే నాక్కూడ పిల్లలను పిలుచుకువచ్చి ఆడుకునే వాడిని: కనీసంయింత లేకపోయినా కనీసం ఈ మేడ లాంటి మేడయినా వుండివుంటే ఎంత బాగుండేదని?" అనిపించేది.

నేను కూడా బాగా చదువుకుని పెద్ద ఉద్యోగంచేసి డబ్బు బాగా సంపాదించుకుని యిలాంటి మేడ కట్టించుకుని చుట్టూ తోట వేసుకుని (పొద్దస్తమానూ తోటలోనే కుర్చీ వేసుకుని కూర్చుని వుండేవాడిని. యివన్నీ కావాలంటే నేను బాగా చదువుకుని ఉద్యోగం చెయ్యాలి!.. యిలాంటి ఆలోచనలతో గేటు ముందు గంటల తరబడి నిలబడి వుండే వాడిని.

"ఎవరది.. ?"

అని మేడ తాతగారు అక్కడికి వచ్చి నన్ను చూసి వేసే కేకకి ఉలిక్కిపడి భయపడి పోయి పరిగెత్తుకుని బడికి వెళ్ళేవాడిని. ఆలస్యంగా వచ్చానని మా మాస్టారు బెత్తంలో వీపు వాయించేవారు. అన్నిదెబ్బలు వేసినా ఏడ్చేవాడిని కాదు. ఆ మేడనూ తోటనూ రోజు కన్నా ఎక్కువసేపు చూడ గలిగానన్న తృప్తి కలిగేది.

అలాంటి మేడ మా కెందుకని లేదన్న సమస్య నా మనసుని చిత్రవధ చేస్తున్నది. ఆఖరికి వుండబట్టలేక మా అమ్మను అడిగేశాను.

"మేడ తాతగారికి వున్నంత మేడ మనకి లేదేమిటని ?..."

దానికి మా అమ్మ పెద్దగా నవ్వుకుంది. 'ఏమి'టంటూ నాన్న వచ్చారు.

"మీ కొడుక్కి పెద్ద సందేహమే వచ్చిందండీ ? వెంకటామయ్యగారికి వున్న మేడ మనకి ఎందుకు లేదంటున్నాడు ?" అంది అమ్మ

"అదా సంగతి ?" అంటూ నాన్న నన్ను దగ్గిరకు తీసుకుని వడిలో కూర్చోబెట్టు కున్నారు.

"వెంకటామయ్యగారు రెండు వేల ఎకరాల భూస్వామికి దత్తత కొచ్చారు ఆయన పెంపకానికి వచ్చేనాటికి పెంకుటిల్లు అంటే మండువాలోగిలి వుండేది. ఆస్తికి తగిన లోగిలి కావాలని; ఆ సంవత్సరం పంట మీద వచ్చే ఆయినేజా చాలక మరొకళ్ళని అడగటం నామోషీ అని మరో నాలుగువందల ఎకరాలు భూమి అమ్మేసి కట్టించారు. ఆ రోజుల్లో నాలుగు గజాల లోతునుంచి గజన్నర వెడల్పు పునాది మీద బందరు నుంచి నిపుణులయిన యింజనీయర్లు చేత వాస్తు శిల్పుల లెక్క ప్రకారం పాలరాతి గచ్చుతో నూటముప్ఫయి సంవత్సరాల క్రితం కట్టించినా యిప్పటికీ పెచ్చు పెదరకుండా; ఒక్క దూలం పుచ్చి కుండా గోడ సున్నాలు రాలిపోకుండా కట్టిన నాడు ఎలావున్నదో యిప్పటికీ అలాగే వున్నది. మా తాతనాటి నుంచీ ఆ మేడ చరిత్ర అలా అందరికీ తెలుస్తూనే వుంది. అన్ని సంవత్సరాలు అయినా ఆ మేడ యిప్పటికీ జీవకళ ఉట్టిపడుతోంది అలాంటి మేడలు వాళ్ళు కట్టుకోవాలిగాని మనలాంటి వాళ్ళ కెలా వస్తాయి ?" అన్నారు నాన్న.

"నేను బాగాచదివి ఉద్యోగంచేసి యిలాంటి మేడే కడతా నాన్నా!" అన్నాను ఆవేశంగా:

"యిప్పటి ఉద్యోగాల జీతాలు కడుపు నిండా తినేందుకే చాలటం లేదు యింకా మేడలు మిద్దెలు కట్టటానికి ఎక్కడనుంచి వస్తాయిరా?"

"నువ్వు చూద్దువుగానిగా నాన్నా!."

"పిచ్చిసన్నాసి! "

అంటూ నవ్వుకుని నాన్నబైటికి వెళ్ళి పోయారు. ఆమేడ నాలుగువందలఎకరాల

భూమి అమ్మి కట్టించారన్న మాట నాకింకా ఆశ్చర్యం కలిగించింది. లోపల అంతబాగున్న దన్నమాట. లోపలికి వెళ్ళి చూడాలన్నకోరిక ఎక్కువయి రోజూ అమ్మ దగ్గర పేచీ

మేడ

పెట్టటం మొదలు పెట్టాను. ఎంతతొందరగా వెళ్ళిచూస్తానా? అన్న ఆతురత ఎక్కువయి

పోయింది. వాపోరుపడలేక నాన్నగారికి చెప్పి ఒప్పించి నన్ను మేడలోకి తీసుకెళ్ళే ఏర్పాటు చేసింది అమ్మ.

నన్నూ నాన్నని చూస్తూనే మేడ వెంక

టామయ్య తాతగారు నవ్వుతూ లోపలికి తీసుకెళ్ళి కుర్చీలలో కూర్చోబెట్టారు. అవి కుర్చీలల్లే లేవు. బాగా వెడల్పుగా కూర్చుంటే మెత్తగా క్రిందకి వెళ్ళిపోయినట్లున్నవి మేము వచ్చిన కారణం తెలుసుకుని పెద్దగా నవ్వారు నౌకరుని పిలిచి నాకు మేడ చూపించ మని చెప్పినాన్నా మేడతాత కబుర్లలోకిదిగారు నేను ఒక్కొక్క గది చూస్తున్నాను గోడలకి ఎన్నో బొమ్మలు. నడుస్తుంటే కాళ్ళ క్రింద మెత్తంగా వుంటే ఏమిటోనని వంగుని పట్టుకుని చూసు ంటే:

''తివాసీ అంటారు'' అన్నాడు నౌఖరు.

అలాంటి రంగురంగుల తివాసీలు ప్రతి గదికీ వున్నాయి. కూర్చుంటే క్రిందకి మెత్తగా జారిపోయే కుర్చీలాంటి కుర్చీలు ప్రతిగదికీ వున్నాయి. లైటు సరేసరి! కుప్పు అద్దాలలో నగిషీతో చూడ చక్కగా వున్నాయి. అవిగాక కదులుతుంటే కళ్ళకి మిరుమిట్లు గొల్పుతున్నాయి గోడమీద చెయ్యేసిరాసి చూశాను నున్నగా చల్లగా జారిపోతున్నట్లున్నవి నాలుగు గంటలు చూసినా తనివి తీర లేదామేడ చూసివచ్చిన తరువాత ప్రతిరోజు రాత్రికలల్లో మేడ కనిపించటం: నేనందులో తిరుగుతూ మధ్యమధ్యలో ఆ కుర్చీలలో కూర్చునట్లు కలలు వచ్చేవి. ఎలాగయినా నేను బాగా సంపాదించి మేడ కట్టించుకోవాలన్న కోరిక రోజురోజుకీ ఎక్కువయిపోయింది. ఎనిమిది మైళ్ళు నడిచి వెళ్ళి చదువుకుని తిరిగి ఎనిమిది మైళ్ళు నడిచివచ్చే వాడిని యింటికి. అలసట అనిపించేదికాదు. ఒక్క సంవత్సరమయినా తప్పకుండా స్కూలు ఫైనల్ ముగించాను

నాపట్టుదల కాలేజీచదువువరకూ నెట్టింది ఎలాగయినా నేనుచదివి ఉద్యోగం చేసి బాగా సంపాదించాలి. యిదే నా పట్టుదల.

'నాశక్తికి మించిన ఎత్తు! అంతఎత్తు నేను ఎత్తలేను! వ్యవసాయాలు పేరుకే గాని ఖర్చులకే చాలటంలేదని!,'

నాన్నగొడవచేశారు. అయినా నాపట్టుదల విడువలేదు. నాన్న అంగీకరించటం; నేను ఇంటర్‌లో జాయినయి ఎంతో శ్రద్ధగా చదవ సాగాను. అలా అలా బి ఏ ఫైనల్‌లోకి వచ్చాను వేసవి సెలవలకి వచ్చేవాడిని. వచ్చిముందుగా మేడని చూసుకోనిదే యింటిలోకి అడుగు పెట్టేవాడినికాదు. యింకొక్క సంవత్సరం; నుకుంటూ యింటి లోకి అడుగు పెట్టాను ఒక్కో సంవత్సరం! గడిచిపోతుంటే ఎంతో ఉత్సాహంగా వుండేది. సాయంత్రాలు మాత్రం విధిగా వెళ్ళి మేడను చూసేవాడిని గుర్తుపట్టి తాతగారు పిలిస్తే లోపలికి వెళ్ళే వాడిని ఆ అవకాశాన్ని పురస్కరించుకుని మరోసారి మేడను తనివితీరా చూసేఅవకాశం లభించేది.

ఆ సంవత్సరం వేసవిసెలవలకి యింటికి వచ్చాను. ఎప్పటిలాగా సాయంత్రం కూడా చూసేందుకు వెళ్ళాను. పదిమంది పెద్ద మనుషులు మేడచుట్టూ వున్నస్థలాన్ని కొలతలు వేయించి కాగితంమీద రాసుకుంటున్నారు ఏమిటో అర్థం కాకయింటికి వచ్చినాన్నని అడిగాను.

రష్యాలో "ఇండియా"

సోవియట్ యూనియన్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఇండియా' అనే పేర రష్యన్ భాషలో ప్రచురించే పత్రిక సోవియట్ విశ్వవిద్యాలయంలో అంతరిక్ష పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త అయిన నికితా శకోయరోవ్ చెప్పారు. ఈ పత్రిక నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ బహుమతిని గెలుచుకొని ఆయన రెండువారాల భారత పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బొంబాయిలో వున్నారు. "ఈ పత్రిక వెలువడిన వెంటనే కొనకపోతే తర్వాత మాకు దొరకదు" అని చెప్పారు.

''ఆమేడను అమ్మకానికి పెట్టారు.!'' అమ్మకానికనేసరికి ఆశ్చర్యపోయాను.

''ఎందుకని?.'' అర్థంకాకఅడిగాను.

''ఏం చేస్తారురా? ఆర్థిక యిబ్బందులు: యిరుసంవత్సరాలనుంచీ మేడను చూసుకుని కొలతలు వేసుకుంటూనే వున్నారు గాని కొనటానికి ఎవరూ ముందుకు రావటంలేదు రెండులక్షలు విలువ చేసేదాన్ని లక్షన్నరకి యిస్తామన్నా కొనే వాళ్ళులేరు!.''

'యిప్పుడంత అవసరం ఏమొచ్చిందసలు ?'

''వెంకటామయ్యగారి కొడుకు మేనమామదగ్గరేవుండి చదువుకున్నాడుకదా?.

చదువు పూర్తి యినతరువాత చాలా వ్యాపారాలు చేసి నష్టపోయాడు. ఏ ఒక్క వ్యాపారంకలిసిరావటంలేదు. మరొకటి వెయ్యాలంటే డబ్బుకావాలి డబ్బుకావాలంటే ఈ మేడ అమ్మటంకంటే గత్యంతరం లేదుగ ?''

''పోనీ మనం కొనుక్కుందామా??.

అప్రయత్నంగా అనేశాను.

''లక్షలతో పని! అంతడబ్బు మన కెక్కడిదిరా? వున్న పదిఎకరాలు అమ్మినా యాభైవేలురావు!.''

నా ఆలోచనలన్నీ ఆ మేడచుట్టూ తిరుగుతున్నవి. అంత చక్కటి మేడ ఎవరు కొనుక్కుంటారో వాళ్ళు అదృష్టవంతులు! మరో రెండేళ్ళవరకూ మేడను అమ్మకుండా వుంటే నేను ఐ. ఏ. యస్ ఆఫీసర్నయి ఆ మేడను కొనుక్కోగలిగి వుండేవాడిని. కాని!... డబ్బు అవసరం వున్న వాళ్ళు రెండేళ్ళ వరకూ ఆగుతారా ? ... మేడను అమ్మేస్తున్నారంటేనే నా మనసు చివుక్కుమంది.

ఫైనల్ పరీక్షలు రాసి వేసవిలో తిరిగి మా గ్రామం వచ్చాను. లేటవటంవల్ల రాత్రి అమావాస్య చీకటి! దారి కూడా సరిగా కనిపించలేదు. మేడవంక ఆ చీకటిలోనే చూశానుగాని అస్పష్టంగా కనిపించింది. వేసవి సెలవులన్నీ రోజులూ ఎలా గూ వుంటాను రోజూ చూడవచ్చు ననుకున్నాను.

ప్రయాణం వల్లగాని; పరీక్షల శ్రద్ధగా చదవటంవల్ల గాని; చల్లగాలికి గాని ఆరుబైట మంచంమీద పడుకోగానే యిట్టే నిద్ర పట్టేసింది.

''ఠంగు: ఠంగ్; ఠంగ్ మంటున్న శబ్దం గాఢనిద్రలో నుంచి మెలుకువ తెప్పించింది. అది పలుగు శబ్దం ఎంత బలంగా పలుగుని విసిరినా క్రిందనుంచి అంతకంటే బలమయిన రాయి ఎదురుశబ్దం యిస్తున్నది. ఎక్కడ ? ఏమిటి ? అనిపించిందిగాని అడగాలన్న ఆసక్తి లేకపోయింది. తెలతెలవారతోంది. రైతులు పొలంపనుల్లోకి వెళ్తున్నారు. బద్ధకంగా అటు యిటు దొర్లుతున్న నాకు ఒక పలుగు శబ్దం కాదు; నాలుగు పలుగు శబ్దాల ఠంగ్ ఠంగ్ మంటున్నాయి. ఆ మోతను నా చెవులు విని భరించ లేక విసుగ్గా లేచి మంచంమీద కూర్చున్నాను

ఎక్కడనుంచి ? ఎందుకు ? ఏమిటన్నది పస్నగానే మిగిలిపోకుండా అమ్మ నా ఆత్రాన్ని పసిగట్టింది

''వెంకటామయ్యగారి కొడుకు రామకోటి ఈ మధ్యనే బస్తీనుంచి వచ్చి మేడలో కాపురం పెట్టాడు భార్యాపిల్లలలో; వాస్తు

మేడ

ప్రకారం ఈ రకంగా మేడ వుంటే తానెన్ని పనులు చేసినా కలిసిరాదని పెద్ద జ్యోతిష్కుడు చెప్పాడట. ఆ జ్యోతిష్కుడు చెప్పిన ప్రకారం మేడలోని కొన్ని గదులు తీసేసి మరో వైపుకి కట్టిస్తే వాస్తు బాగుండి చేపట్టిన ప్రతిపనీ జయం అవుతుందని తండ్రి ఎంత చెప్పినా వినకుండా జ్యోతిష్యం అంటే వున్న పిచ్చి నమ్మకంకొద్దీ పడగొట్టించి వేస్తున్నాడు. ఆరునెలల నుంచీ పడగొట్టించే ప్రయత్నం వేస్తున్నా ఒక్క గది పని పూర్తి కాలేదు. ఆ నాడు ఎంత వాస్తు ప్రకారం కట్టించారో? పలుగు దెబ్బలకు ఎదురు తిరుగుతున్నాయి గోడలు!" అంది అమ్మ.

"తన వ్యాపారంలో నష్టపోవటానికి ఆ మేడకి సంబంధం ఏమిటమ్మా?" అనడిగాను ఆశ్చర్యంగా.

"మనిషికో పిచ్చి! అంత చదువుకున్న వాడు కూడా సాటి మనిషి చెయ్యి చూసి చెప్పే మాటలు నమ్మటంలో ఎంతదౌర్భాగ్యం వున్నదో ఆలోచించుకో? తన జీవితాంతంలోగా అలాంటి గోడ ఒక్క గజం కూడా కట్టించలేడు .."

పాలేరు ఆవును లోపలకు రావటంతో అమ్మ చావిట్లోకి వెళ్ళిపోయింది. నా నరనాడులూ క్రుంగిపోయాయి. ఎవరో నా స్వంత సొమ్మును, ఆస్తిని ధ్వంసం చేస్తున్నంతగా బాధపడ సాగాను. ఆ మేడను చూసిన తరువాత నాకో రకమయిన తృప్తి గౌరవం కలిగాయి. యింకొక్క క్షణం వుండలేక తొందరగా మేడ దగ్గిరకు పరిగెత్తాను.

యాభై మంది కూలీలు పలుగు పారలతో పని చేస్తున్నారు. మేడలో కొంతమేర పడగొట్టే ప్రయత్నంలో సగంవరకే గోడలు పడగొట్టబడి వున్నాయి. కూలీలు తట్టలతో రాళ్లను ఎత్తి తోటలో ఒకప్రక్క పోస్తున్నారు. తోటలో సగభాగం తొక్కిడికి కూలీలు తిరుగుతుంటే నలిగి వాడిపోయాయి. తోటని పెంచే మాలిని కూడా కనిపించలేదు.

ఎన్ని సంవత్సరాల క్రితమో కట్టించిన ఆ మేడ స్వరూపమే మార్చివేస్తున్న అతనిమీద పట్టరాని కోపం వచ్చింది. ఎంతో అందమైన విలువయిన మేడగా నాలో మంచి భావాలకు తావు యిచ్చి నన్నింతవాడిని చేసిన ఆ మేడ యిప్పుడు స్మశానంగా తయారవుతుంటే దుఃఖం ఆగలేదు, ఠంగ్. ఠంగ్, మంటున్న ఆ పలుగు దెబ్బలు ఆ మేడ గోడలకు కాదు, నాకేనన్నంత బాధ కలుగుతోంది వింటుంటే!

అలా రెండు వారాలు వినేసరికి నిజంగానే పిచ్చెత్తి పోయింది. యింక వుండలేక పట్నం ప్రయాణం అయ్యాను. ఎప్పుడూ ఉత్సాహంగా తిరిగి పట్నం వెళ్ళేవాడిని. అలాంటిది ఈ-సారి వెళ్తుంటే అంతులేని బాధ, చెప్పలేని అసంతృప్తి నిండాయి. నేను బాగా చదువుకుని సంపాదించి వెంకటామయ్య తాతగారి మేడ లాంటి మేడ కట్టించుకోవాలన్న కోరిక తీర్చుకొనుటకే కష్టపడి చదివాను. మేడ పడగొట్టించి

ఊయలలూగే జ్వాలలు

యీ రోడ్లు ఎక్కడికి ?
కుంగిన హృదయాలలోండి
పొంగే ఉదయాలోకి —
పిడికిళ్ళ గుండెలలో మండే యీ ఆవేశపు
ఆవిరులు
ఏమిటివి... ఏమిటివి...
మూగ కుత్తుకల లోయల్లోనుండి కత్తులై,
అగ్ని పరితులై
విరజిమ్మి .. పొర పొరలోనుండి పొంగి పొంగి
రాత్రినుండి, చీకటి చరిత్రనుండి
అస్తమయంలేని అరుణ ప్రభాతంకోసం
ఆవేశపు ఆవిరులివి ... యీ దేశపు ఊపిరులివి
పరుగెత్తే యీ మనుషులు
ఉరకెత్తే నదులు
గొంతెత్తే పసిపాపలు
తళ తళ మెరిసే బాకులు
నిశ్శబ్దపు ముందునుండి
ప్రళయనాద సముద్రంలోకి
యీ పరుగులు, యీ ఉరుకులు
యీ ఊయలలూగే జ్వాలలు
యివి మనిషి ఎత్తిన కాగడాలు,
యివి మనసు ఎగరేసిన జండాలు.

— రామా . మూర్తి

వెనువెంటనే నాలో ఉత్సాహం చచ్చిపోయింది. అక్కడ్నుంచి రోడ్డు వరకూ నడిచివెళ్ళి బస్సెక్కాను. యిదివరకు బస్సు ఎక్కితే బస్సులో ఆడవారు ఎంతమంది? మగవారు ఎంతమంది? అని ఆసక్తిగా చూసి మనసులోనే లెక్కించుకునే వాడిని అలాంటిది సగం చచ్చినవాడిలా బస్సు ఎక్కి సీటుకి చేర్లబడి బాధగా కళ్ళు మూసుకున్నాను.

"ఈ దెబ్బతో వెంకట్రామయ్యగారి పొగరు అణిగిపోతుంది!" అన్న మాటలు నా వెనుక సీటువైపు నుంచి వినిపించగానే ఉలిక్కిపడి కళ్ళు విప్పాను. నాకు తెలిసినంత వరకూ మేడ తాతగార్కి పొగరనేది లేదు చాలా మంచివాడని, అందరి ఊళ్లో నాయక లాగా వుంటాడని నాకు ఊహ తెలిసినప్పటి నుంచీ వింటున్నాను. అలాంటిది పిల్లిలా అంటుంటే కోపం వచ్చింది.

"రెండులక్షలకు తక్కువకిమేడను అమ్మ డంటావా? తనమేడలాంటి అందమయిన మేడ యింకెవ్వరికీలేదని విర్రవీగుతాడా? రెండు లక్షలకుకాదు; యింకాస్త పడగొట్టించితే రెండు వేలకన్నా కొనేవాడు వుండడు!" విజయ గర్వంగా అంటున్నాడు మరొకతను.

కోపంతో వెనుతిరిగి చూశాను. ఒకతను పట్టుపంచె సిల్కులాల్చీ వేసుకుని నామాలు పెట్టుకుని వున్నాడు. మరొకతను సేట్‌లాగా వున్నాడు. చేతిలో బ్రీఫ్‌కేసు. కుర్తావేసుకున్నాడు.

"లేకపోతేఏమిటి? చింతచచ్చినా పులుపు చావదన్నట్లు రెండులక్షలకు తగ్గనంటాడా? జ్యోతిష్యంపిచ్చివున్న కొడుక్కి నాలుగు మాటలు ఎక్కించేసరికి మనపనికాస్తా పూర్తయిపోయింది. యింకెవ్వరూ కొనేందుకు ముందుకురారు. పడగొట్టినదాన్ని తిరిగి కట్టించగలిగే స్తోమతు వుండదు. అప్పుడా మేడను మనమేయిరవైవేలకో; పాతికవేలకో కొనుక్కుని పడగొట్టిన గోడలను చిటికలో యథాప్రకారంగా కట్టించివేస్తాను!"

"నువ్వుప్లాను వేసుకోవటం: అదినెరవేరక పోవటం అంటూ నీకు లేనేలేదు. కాబట్టి వాస్తు ప్రకారం కట్టించుకునే స్తోమతు ఆరామకోటికిలేదు కాబట్టిఆమేడనీకేఖాయం' అని పెద్దగానవ్వాడు. నాలో రక్తం సలసల కాగిపోతున్నది. మేడ వాస్తు ప్రకారం పనికి రాదని జోతిష్యం పిచ్చివున్న రామకోటికి నూరిపోసి ఆ మేడను పనికిరాకుండా పడగొట్టించేది యిందుకన్నమాట?..ఛీ!.. మనుష్యుల్లోయింతదుర్మార్గులు: రాక్షసులు వుంటారని యిప్పుడేతెలిసింది. నీకు చెప్పిన జ్యోతిష్యం వట్టి అబద్ధమని వెళ్ళి నా రామకోటికి చెప్పాలనిపించింది. కన్నతండ్రి మాటనే వినని రామకోటి నామాట వింటా డన్న నమ్మకం ఏమిటి?..

ఎందుకనో మనసు పిరికిగాకిపోయింది. వయస్సుమీద: చేయబోయే ఉద్యోగం మీద విరక్తి కలిగింది. యింకాలంగ్ లంగ్ మంటున్న పలుగు దెబ్బలు నాచెవుల్లో ప్రతిధ్వనించ సాగాయి. హాస్టల్లో దిగకుండా నేరుగా ఆశ్రమంలోకి వెళ్ళాను. మనసుకు ప్రశాంతత కోసం........

సంఘపురాణం

కమన శర్మ

6. సుబ్బారావు సంఘవర్ధన ఫలకమును దించుట



మరో ఏడాది గడిచింది. కొత్తగా నిధులేవీ తెలుగు సమితికి జమపడలేదు. మరో నటుడు వచ్చాడు. మరో సన్మానం జరిగింది. వరాళం విషయంలో మొదటి నటుడే నయం అనిపించాడు. రిజిస్టర్డ్ సమితుల రిజిస్ట్రారు మరో నోటీసు ఇచ్చాడు. రంగారావు నెవరూ నాటకం వెయ్యమని అడగలేదు. అతను పోటీలకి నాటకం వెయ్యడంలేదు. ఈ సారి పోటీకి రెండే నాటకాలు వచ్చాయి. సుబ్బారావు నటుడు రాగానే నాటకం మధ్యలో తెర లాగించాడని వాళ్లలో ఒక బృందానికి కోపం వచ్చింది. రెండో బృందానికి సుబ్బారావు మర్యాద లేకుండా మాట్లాడాడని కోపం వచ్చింది. వచ్చిన నటుడు మాత్రం "సుబ్బారావు లాంటి మనుషులుండబట్టే సమితులనేవి భూమి మీద మన్నుతున్నాయి" అన్నాడు. ఆ నటుడు సుబ్బారావు పడే హడావడినే చూసాడు. అతనికి సుబ్బారావు సాధించింది స్వల్పం అని తెలియదు. సమితి సభ్యులకి తెలుసు తప్ప బయటి వాళ్లందరు సుబ్బారావు కార్యదక్షతను మెచ్చుకొనేవాళ్లే. వాళ్లకి ప్రత్యేక ఆహ్వానాలు పంపడంలో సుబ్బారావు శ్రద్ధ తీసుకొన్నాడు. సభ్యులకి ఆహ్వానాలు పంపినవాడు రంగారావు. చీమల లాంటి సాధారణ సభ్యులు సుబ్బారావు దృష్టిలోకి రారు.

ఇల్లా ఉండగా రామనాథం ఓ యేడాది పాటు డెప్యుటేషన్ మీద విదేశాలు వెళ్లవలసి వచ్చింది. సుబ్బారావు తెలుగుసమితి ప్రెసిడెంట్ అయ్యాడు. సరిగ్గా ఆసమయంలో ఆంధ్ర ప్రభుత్వం "మీకు భవన నిర్మాణం కోసం స్థలం ఇచ్చాం కాని మీరింకా పునాదులైన వేయలేదు. మేము ఆస్థలాన్ని ఏల వాపసు తీసుకోరాదో బలమైన కారణాలు చూపించవలసింది" అంటూ ఉత్తరం వ్రాసింది దాంతో సుబ్బారావుకి వేడిపుట్టింది.

సుబ్బారావు కరపత్రాలు పంచాడు "భవననిర్మాణ నిధికి శాయశక్తులా సహాయం చెయ్యండి. అధ్యక్షుడు సుబ్బారావు" "మన సంస్కృతిని రక్షించుకొనే బాధ్యత మనదే అధ్యక్షుడు సుబ్బారావు"

ఇల్లా ప్రకటనలు, కరపత్రాలు తన పేరుతో సహా అచ్చేయించాడు. తనపేరు బిల్డింగ్ కిది బాగా తోడ్పడుతుందని ఊహించాడు.

ఇంటికి తెలుగు సమితి అధ్యక్షుడు సుబ్బారావు అని బోర్డు పెట్టాడు.

సుబ్బారావు ఏ మాత్రం డబ్బు సంపాదించలేక పోయాడు. కంగారు పడి కమిటీ మీటింగ్ పిల్చాడు. "మనకి ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో ఇంకా ఎనిమిది వేలుంది. అందులో కొంత ఖర్చుపెట్టి శంకుస్థాపన చేద్దాం" అన్నాడు.

"ఉన్న కొద్ది డబ్బు అనవసరాలకి ఖర్చు పెట్టడం నా కిష్టం లేదు" అన్నాడు రంగారావు.

"ఈరోజుల పరిస్థితులు అల్లాంటివి. మనం శంకుస్థాపన ముఖ్యమంత్రిచేత చేయించాలని నా ఆలోచన. అల్లా చేస్తే ఆ రాతి ఫలకాన్ని కదిల్చే ధైర్యం ఎవరికీ ఉండదు. ఆ విధంగా మనకి కొంచెం ఊపిరి తీసుకొనే వ్యవధి దొరుకుతుంది" సుబ్బారావు నచ్చచెప్పాడు.

"ఇన్నాళ్లబట్టీ మనకి ఊపిరి తీసుకునే వ్యవధి లేకపోయిందా? రేపు ఆ విధంగా వ్యవధి సంపాదించినా మనం నిధి ఏవిధంగా పోగుచేస్తాం?" రంగారావు గట్టిగా అడిగాడు.

"ఏముంది ఆంధ్ర ప్రభుత్వాన్నో, ఏ దేవస్థానాన్నో అడుగుతాం" సుబ్బారావు తేలికగా జవాబు చెప్పాడు.

"మనస్వశక్తితో నిధి పోగుచెయ్యాలని నా అభిప్రాయం. మీలాంటి పెద్దలంతా తలో వెయ్యివేసుకొన్నా ఈపాటికి మనకి చాలినంత డబ్బుండేది" రంగారావు నిర్మొహమాటంగా చెప్పాడు.

"రంగారావు గారూ! మీరు ఉద్రేకపడి పోతున్నారు. ఈగండం గడవనీండి. మీరన్న మార్గం కూడా ప్రయత్నిద్దాం"

"శంకుస్థాపన పేరుతో ఉన్నకొద్ది డబ్బులో రెండు మూడు వేలుఖర్చు పెట్టడానికి నేను ఒప్పుకోను."

"మిగిలిన సభ్యుల అభిప్రాయం ఏమిటి"

శిలీభూత ఖడ్గమృగం

ఇండ్రికాథెరియమ్ అని పిలవబడే అతి ప్రాచీన కాలపు ఖడ్గమృగం ఎముకలు కజక్‌స్థాన్‌లోని బల్కాష్ సరస్సుకి వాయువ్యంగా ఎడారిలో దొరికేయి. ఈ జంతువు మూడు కోట్ల సంవత్సరాలకు పూర్వం జీవించింది.

ఈ ఖడ్గమృగం ఎతు అయిదు మీటర్లకు పైన వుంది. కాళ్లకు మూడు వేళ్లు వుంటాయి.

దీనిని కజక్‌స్థాన్ రాజధాని ఆల్మా-అటాలోని ప్రకృతి చరిత్ర మ్యూజియమ్‌లో ప్రదర్శిస్తున్నారు.

అంటూ సుబ్బారావు పద్మావతీదేవి కేసి చూశాడు.

"ప్రస్తుతానికి మీరు సూచించినది బాగానే ఉంది" అంది ఆమె

రెడ్డి ఆమాటే అన్నాడు. వెంగన్నారావు రంగారావును సమర్థించాడు. కమిటీ సుబ్బారావు సూచనను ఆమోదించింది. ఆ మర్నాడు రంగారావు, వెంగన్నారావు కమిటీలో తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

సుబ్బారావు బాధపడలేదు ముఖ్యమంత్రిని కలుసుకొని ప్రవాసాంధ్రులలో తను ముఖ్యుడనని అధ్యక్షుడనని చెప్పుకొని తాము త్వరలో భవన నిర్మాణం చేయబోతున్నారని దానికి వారు తమ దివ్య హస్తంతో శంఖుస్థాపన చెయ్యాలని కోరాడు. ముఖ్యమంత్రి సరే నన్నాడు.

ఆహ్వానాలు అచ్చు వేసాడు సుబ్బారావు, "తెలుగు సమితికి అధ్యక్షుడైన సుబ్బారావు మిమ్మల్ని ముఖ్యమంత్రిగారు చేయు శంఖుస్థాపనకి ఆహ్వానిస్తున్నాడు" అంటూ ఘనంగా శంఖుస్థాపన ఏర్పాట్లు చేసాడు ఫౌండేషన్ స్టోన్ చెక్కించే భారం తనే వహించాడు. ముఖ్యమంత్రి వచ్చి ఫౌండేషన్ స్టోనుకు కట్టిన ముసుగు తొలగించాడు ఓ శుభముహూర్తాన.

"ముఖ్యమంత్రి అయిన శ్రీ... గారి చేత శిలాఫలకాన్ని దించారు.

అధ్యక్షుడు సుబ్బారావు"

అని ఉన్నాయి దానిమీద శిలాక్షరాలు పద్మావతీదేవి మూర్ఛపోయింది తన పేరు లేనందుకు. (ఈసారి యింకోకథ)

సామాన్యుని సణుగుడు

ఆయారామ్‌లూ గయారామ్‌లూ!

ఆయారామ్

గయారామ్!

పార్టీ బదులూ రామ్

పేచు ఫిరాయింపురామ్

పార్టీలో చేరూ మూర్తి!!

వీళ్లండీ! డెమోక్రసీని ప్రస్తీరంగా ... పెట్టేది... నిన్నటిదాకా యిండిపెండెంటు పార్లమెంటు సభ్యుడు — ఇవాళ కాంగ్రెసులో చేరిపోతాడు - ఇవాళ్టిదాకా కాంగ్రెసు ఎం.పి. రేపు చీలిపోతాడు...


బైట ప్రాథమిక సభ్యుడుగా వుంటూ - తెల్లారిందగ్గర్నించి రాత్రిదాకా పార్టీలు ఫిరాయించుకొనివ్వండి. మనకేం అభ్యంతరం లేదు. కాని ఒక పార్టీ టిక్కెట్‌మీద పార్టీ సపోర్టుతో "ఎలక్టై" మరో పార్టీలో చేరి గవర్నమెంటులు కూలదోసామంటారే .. వీళ్లతో మనకి పేచీ.

ఉప్పుతిన్నమని మనం మనశత్రువుకి కూడా ద్రోహం చేయమే... అలాంటిది ప్రజాస్వామ్య వ్యవస్థ అసేరథానికి చక్రాల్లాంటి యీ ప్రజాప్రతినిధులు "కప్పల తక్కెడ" మేళం అయిపోతే చూస్తూ ఎట్లా వూరుకోడం? బాధగా వుండదూ...

నిలబడ్డప్పుడు యీ పెద్ద మనుషులు పార్టీ పేరుమీద నిలబడ్డారుకదా అని - జనాలు ఆ పార్టీ గుర్తు మొహాన ముద్ర వేస్తారే తప్ప యితని మొహంమీద 'తిలకం' తెల్లారేసరికి రంగు మారుతుందని తెలిస్తే అట్లా ఎందుకు వోటువేస్తారు ?

గవర్నమెంటులు చేతులెత్తే వారి బలంమీద నిలబడటం — పడిపోడం జరిగే మనలాంటి పవిత్ర ప్రజాస్వామ్య దేశాలలో యీ ఆయారామ్ గయారామ్‌లవల్ల జరిగే హాని యింతా అంతా కాదు ... మనలాంటి సామాన్యులకు ఎన్నాళ్లగానో వో కోరిక వుండేది... ఒక పార్టీ ఎం. పి. (అతను యిండిపెండెంటు అయితే అది వేరే సంగతి) కడుపు మండి — సొంత కారణాలవల్ల - పార్టీకి రాజీనామా చేశాడనుకోండి — వెంటనే సదరు శాసన సభ, లేదా పార్లమెంట్ సభ్యత్వంకూడా రద్దు అయిపోతే తప్ప — తిక్క కుదరదు ...

"మార్గదర్శకం కాగలదని"



మూర్తిరాజుగారు

అయితే వోసారి పార్టీ టిక్కెట్‌మీద నెగ్గితే అంతే సంగతులు — పడివుండాల్సిందేనా ? కాస్త లాభసాటిగా వుంటే నాలుగు డబ్బులు చేసుకుందికి ఫిరాయింపు వద్దా ? అంటారనుకోండి — మహారాజులాగ పార్టీ ఫిరాయించి, మళ్లీ బై ఎలక్షన్‌కి రండి — గెలవండి — అలాగ "బై ఎలక్షన్" క్లాజు వొకటి పెడితేసరి —

మార్గదర్శి

ఇన్నాళ్లకి మూర్తిరాజుగారు యిటువంటి గొప్ప ఆనవాయితీకి మార్గదర్శి అయినారు. చింతలపాటి సీతారామ చంద్ర వరప్రసాద మూర్తిరాజుగారు, వారి రాజకీయాలు అవన్నీ యిక్కడ మనకి అప్రస్తుతం — ఆయన మొదట రెండు చోట్లనుంచి పోటీచేసి ఉన్నారు, చేయుచున్నారు: అదంతాకూడా అనవసరం. ఆయన మాజీ మంత్రి. "సిట్టింగ్ కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. కాంగ్రెసునుంచి విడిపోయారు... అందుకనే ఆ పార్టీ టిక్కెట్ మీద దాని పలుకుబడిమీద వచ్చిన యీ శాసన సభ్యత్వం కూడా వద్దు నాకు అని రాజీనామా చేశాడు! [24-2-77] ఎంతైనా ప్రశంసనీయమైన పనిచేశారు.

దేశంలో యికమీదట "బయలూరామ్" అంతా కూడా పార్టీకి రామ్ రామ్ అన్నప్పుడు శాసనసభ్యత్వానికి లోక్‌సభా సభ్యత్వానికికూడా 'రామ్ రామ్' అంటే ఎంత మంచి కాలానికి పునాదులు పడతాయి పార్టీల ప్రస్థితికి ఎంత నీటుగా వుంటుంది!? కాని అంతా మూర్తిరాజులే వుంటారా? స్వామి!

[పి రా జీ]

సత్యరాణి 3] బి. ఆదినారాయణ. నాటికలు: 1] కృష్ణరాయబారం, కరీంనగర్. 2] దురాశ హైదరాబాద్. 3] ఉద్యోగ దొంగ, అనంతపురం. భరతనాట్యం : 1] కె. పద్మజ కడప, 2] అలకనందన, చిత్తూరు. 3] జె. అనూరాధ, గుంటూరు. కూచిపూడి : 1] ఉమా వైజయంతిమాల, వరంగల్లు. 2] శారద, కర్నూలు. 3] సునీత, కర్నూలు. లలిత సంగీతం : ఎస్. కె. మోహన్, తూర్పు గోదావరి. 2] డి. బి. ఎస్. వి. మూర్తి, ప్రకాశం, (3) వి. కె. సంధ్యాలక్ష్మి, నెల్లూరు.

హైదరాబాద్ నోట్ బుక్

(6వ పేజీ తరువాయి)

ద్వితీయ తృతీయ బహుమతులు ఇచ్చారు మొత్తం సంఖ్య 60 మంది.

ఈ ఉత్సవాల కంతా మూల బంధమైన బాల అకాడెమీ సిబ్బంది శ్రీయుతులు సి హెచ్. రాజశేఖరరావు, టి. ప్రసాదరావు, ఎన్. తిరుమలయ్య, వి. ఎల్. ఎన్. శంకరరావు, వి. ప్రసాద్, కె. వి. రమణ కుమారి ఇ. రత్నవేణి అభినందన పాత్రులు.

ఉపశ్రుతి :

బాల మహాసభ భోజనశాలలో అడుగు పెట్టానో లేదో 'ఏంసార్, భోజనానికి వుందు, స్నానానికి వెనక అన్న సామెతగా భోజనానికి పిల్లలకన్నా ముందుగా వచ్చినట్లున్నారే?" అన్నారు నన్ను చూచి ఒకరు. "అదేమిటోయ్! ఆయన పిల్లవాడే. 64 అంటే నాలుగేళ్ల వయస్సు అన్నమాట" అన్నాడు కార్యకర్త శ్రీ రావాడ గోపాలరావు.

వివిధ పార్టీల తరఫున లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్యల వివరాలు

రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను లోక్‌సభకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థుల సంఖ్య వివరాలు

వ.నెం.	రాష్ట్రాలు	స్థానాలు 1	కాం. 2	జనతా 3	సి.పి. 4	మార్క్సిస్ట్ 5	రాష్ట్రపార్టీలు 6	గుర్తింపు లేనిపార్టీలు 7	ఇం. 8	మొత్తం 9
1.	ఆంధ్రప్రదేశ్	42	42	37	10	6	—	3	67	165
2.	అస్సాం	14	14	11	2	1	—	3	9	40
3.	బీహారు	54	54	52	22	2	2	22	186	340
4.	గుజరాత్	26	26	26	—	—	—	—	60	112
5.	హర్యానా	10	9	10	2	1	1(వి.హెచ్.పి.)	3	24	50
6.	హిమాచల్ ప్రదేశ్	4	4	4	1	1	—	—	4	14
7.	జమ్ము కాశ్మీర్	6	3	3	—	—	3(జె.కె.ఎన్)		20	29
8.	కర్నాటక	28	28	28	3	—	—	2	37	93
9.	కేరళ	20	11	3	4	9	2(ఎంయు.ఎల్) 2(కె.ఇ.సి) 3(కె.ఇ.సి.పిళ్లై గ్రూప్) 1(ఆర్.ఎస్.పి.) 2(ఎం.యు.ఎల్.ఒ)	1	25	63
10.	మధ్యప్రదేశ్	4(	38	39	3	—	—	1	71	152
11.	మహారాష్ట్ర	48	48	30	4	3	6(పి.డబ్ల్యు.పి)	7	113	211
12	మణిపూర్	2	2	2	2	—	2(ఎం.ఆర్.పి)	—	3	11
13.	మేఘాలయ	2	2	—	—	—	—	—	5	7
14.	నాగభూమి	1	1	—	—	—	1యు.డి.ఎఫ్	—	—	2
15.	ఒరిస్సా	21	20	20	5	1	—	3	12	61
16.	పంజాబ్	13	13	3	3	1	9(ఎస్.ఎ.డి)	5	45	79
17.	రాజస్థాన్	25	25	25	3	2	—	1	46	102
18.	సిక్కిం	1	1 (పోటీలేదు)	—	—	—	—	—	—	1
19.	తమిళనాడు	39	15	18 (ఐ.ఎన్.సి.ఒ)	3	2	19డి.ఎం.కె. 20ఎ.డి.ఎం.కె.	2	116	195
20.	త్రిపుర	2	2	—	1	2	—	2	1	8
21.	ఉత్తర ప్రదేశ్	85	85	85	13	2	1	7	250	443
22.	పశ్చిమ బెంగాలు	42	34	15	8	20	—	14	80	171
	కేంద్రపాలిత ప్రాంతాలు :									
23	అండమాన్—నికోబార్	1	1	—	—	—	—	—	1	2
24.	అరుణాచల ప్రదేశ్	2	2 (1 పోటీ లేకుండా)	—	—	—	—	—	2	4
25.	చండీఘర్	1	1	1	1	—	—	—	7	10
26.	దాద్ర, నాగర్ హవేలి	1	1	1	—	—	—	—	1	3
27	ఢిల్లీ	7	7	7	1	—	—	2	24	41
28.	గోవా డామన్ డయ్యూ	2	2	2	—	—	2ఎం.జి.పి.	—	9	15
29.	లక్షద్వీపం	1	1	—	—	—	—	—	1	2
30.	మిజోరమ్	1	1	—	—	—	—	2	1	4
31	పుదుచ్చేరి	1	—	1 (ఐ.ఎన్.సి.ఒ)	—	—	1ఎ.డి.ఎం.కె.	—	2	4
		542	493	404బిఎల్డి 19(ఐ.ఎన్.సి.ఒ)	91	53	77	80	1222	2439

ప్రత్తి దొంగతనంపై గృహ దహనం

కర్నూలు జిల్లాలో పాలంలో ప్రత్తిని దొంగతనం చేశాడనే అనుమానంపై దాలు వలసన్న అను వ్యక్తి గృహమును దగ్ధము చేయగా అతడి కుమార్తె అగ్నికాహుతియై విషాదమరణం పొందిన ఉదంతం జరిగింది. పోలీసులు 11 మందిని అరెస్టు చేసి దహనం, హత్యా నేరముల క్రింద కేసు పెట్టారు.

ఉదంతం వివరాలిలా ఉన్నాయి :

జనవరి 26వ రాత్రి 8.30 గంటల వేళ అప్పగడ్డ తాలూకాలోని యుల్లూరు గ్రామంలో కొత్త హరిజన కాలనీలోని తన ఇంట్లో దాలు వలసన్న, ఆయనభార్య, కుమార్తెలు ఇద్దరు [8ఏండ్లు, 4 ఏండ్లు] నిదురిస్తుండగా ద్వారం వెంకటరెడ్డి, గంగుల సుబ్బారెడ్డి, బిక్కం లక్ష్మిరెడ్డి, చెన్నంపల్లి నారాయణరెడ్డి అనేవారు వచ్చి వలసన్నను బయటకు పిలిచారు. వారి చేతులలో చెర్నాకోలలున్నాయి. వలసన్నను తమ వెంట గ్రామ చావడికి రమ్మని పిలుచుకుపోయారు. ఏదో ప్రమాదాన్ని శంకించి వలసన్న భార్య కూడా వెంట వెళ్ళింది. వారిద్దరు వెళ్ళడాన్ని ఆ కాలనీలోనే నివసిస్తున్న కొట్టల బాలుడు అతడి భార్య సుందరమ్మ చూచినట్టు తెలుస్తున్నది. దారిలో చర్చి వద్దకు వెళ్ళేసరికి గంగుల బాలిరెడ్డి, బీరులు నాగిరెడ్డి అనేవారు కూడా కలిశారట.

ద్వారంవెంకటరెడ్డి, చెన్నంపల్లి నారాయణరెడ్డి కాలనీవద్దనే ఆగిపోయి మిగిలినవారిని వలసన్న దంపతులను చావడికి వెళ్ళమని చెప్పినట్టు చెప్పబడింది. తన గుడిసె అక్కడ ఉందని వారిద్దరు అనడం వలసన్న విన్నట్టు చెప్పిన ప్రకారం ఉంది.

చావడివద్ద ఇద్దరు కొత్తవారు ద్వారం వెంకటరెడ్డి, బీరోలు నాగిరెడ్డి, గంగుల బాలిరెడ్డి పొలంలోని ప్రత్తిని క్రిందటి రాత్రి వలసన్న దొంగిలించినట్లు ఆరోపించి ముగ్గురు కలిసి కొట్టడం ఆరంభించారు.

అదే సమయంలో చావడి బయటఉన్న కొందరు కాలనీలోని వాములు కొన్ని తగులబడిపోతున్నాయని అరవడం వలసన్నకు వినిపించిందట.

దేవరాజా భార్య ప్రేమలీలమ్మ పిల్లలతో సహా వలసన్న ఇల్లు కాలిబడిపోతున్నదని వలసన్నకు చెప్పినదట.

ఇది వినగానే వలసన్న బయటపడి గుడిసెవైపు పరుగెత్తాడు. అతడి భార్య వ్రహాతప్పి చావడివద్ద పడిపోయింది. ఇంటికి చేరగానే అది భస్మమై కనిపించింది. రెండవ కుమార్తె కొట్టల సుందరమ్మవద్ద కనిపించింది. వలసన్న వాళ్ళు అటు వెళ్ళగానే అతని ఇంటి ప్రక్క ఎవరో ఇద్దరు ముగ్గురు కనిపించారని, ఆ తర్వాత కొంత సేపటికి ఇల్లు దహనమై పోవడం కనిపించిందని సుందరమ్మ చెప్పింది.

పెద్దకుమార్తె శవం చూచి వలసన్న రిపోర్టు చేయడానికి గ్రామమునసబు ఇంటికి పరుగెత్తాడు. ఆయన ఇంట్లో లేక పోయేసరికి దేవరాజులోకలిసి రేవనూరు పోలీసు స్టేషన్‌కు పరుగెత్తాడట. అయితే పోలీసులకు ఫిర్యాదుచేస్తే అతడి ప్రాణానికే మోసం వస్తుందని, అతడి గుడిశ, కుమార్తె పోయినందున 15000 రూపాయల నగదుగాని, భూమిగాని ఇస్తామని పైవారు కొందరు చెప్పిన మీదట వలసన్న ఆ పని మానుకొని రెండు వాజ్మూలాల మీద సంతకం చేశాడు. శవాన్ని వెంటనే పూడ్చి పెట్టమన్నారట. 27వ వేదిన కాలి పోయిన శవం అక్కడ ఉన్నట్లు చెప్పించారట.

విషయం విని రేవనూరు సబ్ ఇన్‌స్పెక్టరు వచ్చి ఫిబ్రవరి 4న దర్యాప్తు చేశారు. ప్రత్తి దొంగతనం చేశాడనే అనుమానంతో ముందే యోచించి జరిగిన దహనమని, హత్యయనే అభిప్రాయానికి వచ్చి ఆ ప్రకారం వీరిపై కేసునమోదు చేయడం జరిగింది. 11 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది.

ఈ ఘోరంలో వలసన్న దంపతులు కొట్టల సుందరమ్మ, ఆమె భర్త హరిజనులు ఆ గ్రామంలో ఉండడం తమకు ప్రమాదమని భావించారు. జిల్లా కలెక్టరు వారిని వెంటనే నంద్యాలతాలూకాలోని పెద్దకొట్టల గ్రామానికి తరలించడానికి ఏర్పాటు చేశారు. వలసన్నకు రు. 800లు, బిడ్డను కాపాడినందుకు సుందరమ్మకు రు. 200లు సంక్షేమ నిధి నుండి ఇప్పించారు. వారి గృహ నిర్మాణానికి కూడా సహాయం చేయబడింది. నెల రోజులకు సరిపడ్డ బియ్యం, బట్టలు, ఇతర ఆవసరాలు కొనుక్కోడానికి కూడా ధన సహాయం చేయబడింది. శాశ్వతికంగా పండించుకొనడానికి ఎకరన్నరమాగాణి కూడా ఇప్పించబడింది.

(ఆం. ప. వి.)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధన సంస్థ
17, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు - 600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)
Let us together take delight in the TWILIGHT,
the Nature's spectacular impression and expression
of the varied aspects of EDUCATION.
16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు
ఒకే సంవత్సరములో
ఆంగ్లములో
సంభాషించుటకును,
పరిచయముచేసికొనుటకును
తపాలా ద్వారా
విశ్రాంతి సమయములో
ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ
పరిశోధన పద్ధతిలోకాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.
పసిడి కిరణములను ప్రపంచములో
ప్రసరింపజేసి, సముద్రపు పశ్చిమ మట్టముపై పునకు
విశ్రాంతిగొనుటకై త్వరపడు భానునకు, ఆకాశము ఇంద్రధనుస్సుగా మారి,
వేదిక వేసి, పాన్పును పరచును. ఇంద్రధనుస్సుయొక్క సప్తవర్ణములు, సంధ్యాసూర్యుని కెంపు వర్ణముతో కలసిమెలసి ఉవ్వెత్తుగా పొంగిపొరలు కడలి అలలనురుగులో కలియును. ఆ రంగుల నురుగుపై తీరమునుచూచు జాలరుల తెప్పలు తేలును. రమ్యమైన రంగులరూపము, కనులకు విందు — ఆరగింప వీలుకాలేదు.
భానునకు విశ్రాంతినిచ్చి, అతనినుండిపొందినకాంతిని ప్రపంచమునకు ప్రతిఫలింప, విహరించు మేఘములకు చంద్రవంక ముందుగా చొచ్చుకొనివచ్చును. కాంతిలోని కొరతను వింపుటకు తారలు దానిని చుట్టుముట్టును. మందహాసమైన సంధ్యాకాంతి కనులకు విందు — ఏకాంతముగానారగింప వీలుకాలేదు.
వెన్నెల వసారానుండి ప్రియునిరాకకై ఎదురుచూచి ఆరాటపడు ప్రియురాలు. మేతవిడచి ఇంటికిమరలు గోసమూహము. ఆహారము వెదక వెళ్ళిన తల్లిపక్షికై గూటియందు తల్లడిల్లు గువ్వపిట్టలు. తన జంటను వెదకి అలమటించు ఆడపావురము. తటాకములో రేకులువిప్పి కలువలను ముద్దిడు ముల్లెలు. వికసించిన నవపుష్పములను ఆశించు తుమ్మెదలు. శోభాయమానమగు సంధ్యాసమయము ప్రకృతి ప్రసాదించు మధురామృతము — ఏకాంతముగానారగింప మనసొప్పలేదు! కావుననే మంచి విందును బంధుమిత్రులు చుట్టుముట్ట మిత్రత్వముతో అందరుకలిసి ఆరగింపవలెనని భగవంతుడు ప్రవక్తయైన మహమ్మదుమూలముగా లోకమునకు చాటెనో? విద్య ప్రసాదించు వివేకమనెడి విందును ఒక్కుమ్మడిగా కలిసి రుచిచూచెదము. అందరు రారండు!
G. SHANMUGASUNDARAM